

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



డ్రోన్ల సాయంతో మందుల సరఫరా

7




## కొత్త వెలుగు తేవాలి

**క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన సీఎం చంద్రబాబు**

అమరావతి (చైతన్య రథం): క్రిస్మస్ పర్వదినం రాష్ట్ర ప్రజలకు కొత్త వెలుగులు తేవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆకాంక్షించారు. క్రైస్తవ పర్వదినం క్రిస్మస్ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ.. 'ఎక్స్' వేదికపై పోస్టు పెట్టారు. "శాంతిదూత ఏసుక్రీస్తు జన్మదినం సందర్భంగా జరుపుకునే క్రిస్మస్ పర్వదినం మనందరి జీవితాల్లో కొత్త వెలుగు నింపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలుపుతున్నాను. క్రీస్తు చూపిన ప్రేమ, క్షమ, సహనం, సేవవంటి విలువలు ఈనాటి సమాజానికి మరింత అవసరం. క్రైస్తవ మత విశ్వాసాన్ని నిలబెట్టే పాస్టర్లకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటోంది. రాష్ట్రంలోని 8,418మంది క్రైస్తవ పాస్టర్లకు నెలకు రూ.5 వేల చొప్పున గత 12 నెలల గౌరవ వేతనాలను ఒకేసారి ఇస్తూ రూ.51 కోట్లు విడుదల చేశాం. క్రైస్తవుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందనే దానికి ఇదే నిదర్శనం" అని చంద్రబాబు పోస్టులో పేర్కొన్నారు.

# 'పీపీపీ'పై ముందుకే..

- పేదలకు నాణ్యమైన వైద్యంలో రాజీపడేది లేదు
- పీపీపీపై తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టండి
- కేంద్ర మార్గదర్శకాల మేరకు విజీఎఫ్‌కు నిర్ణయం
- ఆదోని మెడికల్ కాలేజ్ నిర్మాణానికి ముందుకొచ్చిన సంస్థతో ఒప్పందం
- వైద్య ఆరోగ్య శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు

పేదలకు నాణ్యమైన వైద్యంలో రాజీలేదు. అలాగే, పీపీపీ విధానంపై వెనక్కి తగ్గేదీ లేదు. పీపీపీపై తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టండి. కేంద్రం మార్గదర్శకాల మేరకు వీజీఎఫ్ కింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 30శాతం చొప్పున ఆర్థిక మద్దతు ఉంటుంది. టెండర్ల ప్రక్రియను వేగవంతం చేయండి. ఆదోని మెడికల్ కాలేజ్ నిర్మాణానికి ముందుకొచ్చిన సంస్థతో ఒప్పందం చేసుకోండి.

2





స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్సులో భాగంగా పౌరులకు మెరుగైన సేవలు వేగంగా అందించేందుకు ప్రతీ ప్రభుత్వ శాఖ ఇండికేటర్లను సిద్ధం చేసుకోవాలి. స్వర్ణాంధ్ర-2047 లక్ష్యాల సాధనకు రూపొందించిన పది సూత్రాలను పది మిషన్లుగా నిర్దేశించుకుని పనిచేయాలి. మిషన్ ఫ్రేమ్‌వర్క్ రూపకల్పన, ఆయా ప్రభుత్వ శాఖలు మెరుగైన పనితీరు కోసం ముఖ్యమైన ఇండికేటర్లను గుర్తించి.. వాటికి అనుగుణంగా పనిచేయాలి. జీరో పావర్టీ మిషన్‌లో భాగంగా పీ-4 విధానాన్ని ముందుకు తీసుకెళ్తూనే.. వాటి అమలును విజన్ మానిటరింగ్ యూనిట్ల ద్వారా పర్యవేక్షించాలి.

**-స్వర్ణాంధ్ర-2047 లక్ష్యాలు, పది సూత్రాల అమలుపై సీఎం చంద్రబాబు దిశానిర్దేశం**

# పది సూత్రాలే.. స్వర్ణాంధ్ర సాధనకు కీలకం

- సుస్థిరాభివృద్ధి లక్ష్యాలకు ప్రాధాన్యతాంశాలివే
- 20లక్షల ఉద్యోగాల కల్పనకే మొదటి ప్రాధాన్యత
- స్వర్ణాంధ్ర-2047.. పది సూత్రాల అమలుపై సీఎం సమీక్ష

3



## గర్వించదగ్గ క్షణాలు

ఎల్‌వీఎం3-ఎం6 రాకెట్ ప్రయోగలో విజయం సాధించిన శాస్త్రవేత్తలకు అభినందనలు. ప్రపంచ వాణిజ్య ప్రయోగాల్లో ఇస్రోనుంచి భారత్ మరోసారి సత్తా చాటింది. యూఎస్ కమ్యూనికేషన్ ఉపగ్రహం బ్లూబర్డ్ బ్లాక్-2ను నిర్దేశిత కక్ష్యలోకి ఖచ్చితత్వంతో మోసుకెళ్లింది. భారత నేలనుండి ఇప్పటివరకు అత్యంత బరువైన ఉపగ్రహాన్ని ప్రయోగించడం గర్వించదగ్గ మైలురాయి. ఇది మన దేశ వాణిజ్య అంతరిక్ష సామర్థ్యాలను, విశ్వసనీయ ప్రపంచ ప్రయోగ భాగస్వామిగా దాని స్థానాన్ని మరింత బలోపేతం చేస్తోంది. ఈ అద్భుత మిషన్ విజయానికి కృషిచేసిన శాస్త్రవేత్తలు.. ఇంజనీర్లు.. ప్రతి ఒక్కరికీ అభినందనలు.

**-సీఎం చంద్రబాబు నాయుడు**

## త్వరలో రుషికొండ ప్యాలెస్‌పై తుది నిర్ణయం

- ప్రజలకు ఉపయోగపడేలా వినియోగిస్తాం
- హాస్పిటాలిటీ ఇండస్ట్రీకి ఇచ్చే విషయమై చర్చించాం
- మంత్రులు పయ్యావుల కేశవ్, కందుల దుర్గేష్
- 28న మరోసారి భేటీ.. కేబినెట్ దృష్టికి ప్రతిపాదనలు



- వివరాలు 7 లో..

## త్వరలోనే సినిమా టికెట్ రేట్లపై నిర్ణయం

- ప్రేక్షకులపై భారం పడకుండా సమతుల్యత
- సినీ పరిశ్రమకు మేలు జరిగేలా జీవో
- త్వరలోనే డిస్ట్రిబ్యూటర్లు, నిర్మాతలతో సమావేశం
- పర్యాటక, సినిమాటోగ్రఫీ మంత్రి దుర్గేష్



- వివరాలు 7 లో..

## జగన్ పాలనలోనే తిరుమలలో మహాపాపాలు!

- పవిత్ర లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వాడారు..
- దేశ విదేశాల భక్తులు, హిందువులను ఇబ్బంది పెట్టారు
- భక్తులకు సౌకర్యాల కల్పనలో గత ప్రభుత్వానిది ఘోర నిర్లక్ష్యం: జనార్ధన్ రెడ్డి



- వివరాలు 5 లో..

## కుశలమా తల్లీ..!



ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం ఇప్పటంలో పర్యటించారు. ఎన్నికల్లో గెలిచాక మళ్లీ ఇప్పటం రావాలని ఇండ్ల నాగేశ్వరమ్మ అనే వృద్ధురాలు అప్పట్లో ఆయనను కోరింది. ఆమెకిచ్చిన మాట మేరకు బుధవారం ఇప్పటం వచ్చిన పవన్.. నాగేశ్వరమ్మను ఆప్యాయంగా పలకరించి.. ఆమె యోగక్షేమాలు తెలుసుకున్నారు.

(కథనం లోపలి పేజీలో)

## జనవరి 10నుంచి ఫ్లెమింగో ఫెస్టివ్

- ముఖ్యఅతిథిగా సీఎం చంద్రబాబు
- విన్నూతంగా నిర్వహించేలా ఏర్పాట్లు

8



# పేదలకు నాణ్యమైన వైద్యం

- ప్రజారోగ్యం విషయంలో రాజీపడేది లేదు
- పీపీపీ విధానంపై ప్రభుత్వం ముందుకే...
- తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టండి
- కేంద్ర మార్గదర్శకాల మేరకు విజీఎఫ్‌కు నిర్ణయం
- వీజీఎఫ్ కింద కేంద్ర, రాష్ట్రాలు 30శాతం ఆర్థిక మద్దతు
- టెండర్ల ప్రక్రియను వేగవంతం చేయండి
- ఆదోని మెడికల్ కాలేజ్ నిర్మాణానికి ముందుకొచ్చిన సంస్థతో ఒప్పందం
- వైద్య ఆరోగ్య శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు



అమరావతి (చైతన్య రథం): పేదలకు నాణ్యమైన మెడికల్ విద్యను, వైద్యాన్ని అందించే విషయంలో ప్రభుత్వం రాజీ పడేది, వెనక్కి తగ్గేది లేదని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. సచివాలయంలో బుధవారం వైద్యారోగ్య శాఖను సీఎం సమీక్షించారు. ఈ సందర్భంగా పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీల నిర్మాణం ప్రస్తావనకు వచ్చింది. దేశవ్యాప్తంగా పీపీపీ విధానం అమల్లో ఉందని.. పేద వర్గాలకు నాణ్యమైన, కార్పొరేట్ వైద్యం అందించే విషయంలో పీపీపీ విధానంలో ముందుకువెళ్లాలని సీఎం అధికారులకు సూచించారు.

## పీపీపీలకు వయబులిటీ గ్యాప్ ఫండింగ్

సమీక్ష సందర్భంగా పీపీపీ విధానంలో ఆసుపత్రులు, మెడికల్ కాలేజీల నిర్మాణం, మౌలిక వసతులపై కేంద్ర ప్రభుత్వ సూచనలను, మార్గదర్శకాలను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. పీపీపీ ప్రాజెక్టుల అమలును ప్రోత్సహించేందుకు భారత ప్రభుత్వం, ఆర్థిక వ్యవహారాల విభాగం, ఆర్థిక మంత్రిత్వ శాఖ ద్వారా పలు విధానపరమైన ఆర్థిక సహాయ పథకాలను ప్రవేశపెట్టిందని అధికారులు చెప్పారు. ఈ క్రమంలో అమలులో ఉన్న వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ కింద... సామాజిక-ఆరోగ్య రంగానికి ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ పీపీపీ ప్రాజెక్టులకు మద్దతు ఇవ్వాలనే ఉద్దేశ్యంతో వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ కింద అందించే ఆర్థిక చేయూతను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెరిసగం భరించాలని కేంద్రం సూచించిందని అధికారులు వెల్లడించారు. ఇందులో భాగంగా వైద్యరంగంలో వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ కింద ఇచ్చే 60 శాతం ఆర్థిక మద్దతులో చెరి 30 శాతం చొప్పున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత తీసుకోవాలని సూచించినట్టు అధికారులు తెలిపారు. వీజీఎఫ్ ద్వారా అరుణాచల్‌ప్రదేశ్, ఝార్ఖండ్, ఉత్తరప్రదేశ్‌వంటి రాష్ట్రాల్లో ఆసుపత్రులు, వైద్య కళాశాలు నిర్మించేందుకు కేంద్ర ఆర్థిక వ్యవహారాల విభాగం ఇప్పటికే అనుమతులు ఇచ్చిందని చెప్పారు. ఆరోగ్య మౌలిక వసతుల అభివృద్ధికి కేంద్రం పీపీపీ విధానాన్ని ప్రోత్సాహిస్తోందని అధికారులు వివరించారు. దీనిద్వారా వైద్య కళాశాలలు, ఆసుపత్రులవంటి కీలక ఆరోగ్య మౌలిక వసతుల అభివృద్ధి వేగవంతం కావడమే కాకుండా, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని కేంద్రం అభిప్రాయ పడినట్టు అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు.

## ఆదోని మెడికల్ కాలేజీ నిర్మాణానికి టెండర్ల దాఖలు

ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ప్రభుత్వం పీపీపీ విధానంలో నిర్మించ తలపెట్టిన మెడికల్ కాలేజీలను ముందుకు తీసుకువెళ్లేందుకు అవసరమైన కార్యాచరణతో పనిచేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. ఏపీలో పీపీపీ విధానంలో చేపట్టిన మెడికల్ కాలేజీల నిర్మాణానికి కేంద్ర మార్గదర్శకాలకు అనుగుణంగా వీజీఎఫ్ సహ ఇతర ప్రోత్సాహకాలు ఇవ్వాలని సీఎం ఆదేశించారు. ప్రభుత్వం తొలివిడతగా ఆదోని, మదనపల్లి, పులివెందుల, మార్కాపురం మెడికల్ కాలేజీలకు సంబంధించిన టెండర్ల ప్రక్రియను అధికారులు సీఎంకు వివరించారు. నాలుగు మెడికల్ కాలేజీలకు పీపీపీ విధానంలో నిర్మించి, నిర్వహించేలా సెప్టెంబరు 18న ప్రభుత్వం టెండర్లు పిలిచిందని... అక్టోబర్ 6న నిర్వహించిన ప్రీ-బిడ్ సమావేశానికి 6 జాతీయ, అంతర్జాతీయ సంస్థలు పాల్గొన్నాయని అధికారులు తెలిపారు.


## క్షేత్రస్థాయిలో బిడ్డర్ల పర్యటన

అయితే కొందరు బిడ్డర్లు ప్రాజెక్ట్ స్థలాన్ని సందర్శించి అక్కడి పరిస్థితులను అంచనా వేసుకునేందుకు కొంత సమయం కావాలని కోరారన్న విషయాన్ని అధికారులు సీఎం చంద్రబాబు దృష్టికి తెచ్చారు. కొందరు రెండవ ప్రీ-బిడ్ సమావేశాన్ని నిర్వహించాలని కూడా అభ్యర్థించారని... బిడ్డర్ల అభ్యర్థన మేరకు అధికారులు ఆయా సంస్థల ప్రతినిధులకు సైట్ విజిట్ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. అనంతరం అక్టోబర్ 23న నిర్వహించిన రెండవ ప్రీ-బిడ్ సమావేశంలో కూడా బిడ్డర్లు పాల్గొన్నారని... రెండు దశల ప్రీ-బిడ్ సమావేశాల అనంతరం నాలుగు సంస్థలు మరింత సమాచారం కోరాయని అధికారులు వివరించారు. ప్రతి ప్రాజెక్టుకు గరిష్టంగా 50 ఎకరాల కేటాయింపు, డిజైన్ల వివరాలువంటి అంశాలపై చేసిన ప్రతిపాదనలకు ప్రభుత్వం సుముఖత వ్యక్తం చేసిందని... ఎన్ఎంసీ నిబంధనలు అనుసరించి, భూమిని సమర్థవంతంగా వినియోగించుకునేలా డిజైన్లను రూపొందించుకునే స్వేచ్ఛ ఇవ్వాలని, కన్సార్టియం సభ్యుల సంఖ్యను 2నుండి 3కి పెంచాలని కూడా బిడ్డర్లు కోరితే అంగీకరించినట్టు అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు.

ఇదే సందర్భంలో ఆదోని మెడికల్ కాలేజ్ నిర్మాణానికి ఓ సంస్థ ముందుకు వచ్చిందని తెలిపారు. ముందుకు వచ్చిన సంస్థతో ఒప్పందం చేసుకుని కాలేజ్ నిర్మాణం చేపట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సీఎం అధికారులను సూచించారు. అలాగే మిగిలిన కాలేజీలకు సంబంధించిన టెండర్ల ప్రక్రియను వేగవంతం చేయడంతోపాటు... బిడ్డర్లతో సంప్రదింపులు జరపాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

## సంజీవని ప్రాజెక్టుపై సమీక్ష

కుప్పంలో పైలెట్‌గా చేపట్టిన సంజీవని ప్రాజెక్టు అమలుపైనా సీఎం అధికారులతో చర్చించారు. త్వరలో చిత్తూరు జిల్లావ్యాప్తంగా సంజీవని ప్రాజెక్టును అమలు చేసేలా అధికారులు ఎలాంటి కసరత్తు చేస్తున్నారని సీఎం ఆరా తీశారు. కుప్పంలో ఎదురైన అవరోధాలను అధిగమిస్తూ... వాటికి పరిష్కారం చూపేలా చిత్తూరు జిల్లాలో సంజీవని ప్రాజెక్టును అమలు చేయాలని ఆదేశించారు. ప్రతి ఒక్కరి డిజిటల్ హెల్త్ రికార్డులు ఇచ్చేలా రూపొందించిన ప్రాజెక్టును ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకుంటూ వెళ్లాలని ముఖ్యమంత్రి సూచించారు.



*రాష్ట్రానికి చెందిన ఈక్వేస్టేరియన్ ఈవెటింగ్ క్రీడాకారుడు శశాంక్ కనుమూరి బుధవారం సీఎం చంద్రబాబు నాయుడుని మర్యాదపూర్వకంగా కలిశారు. థాయ్ పోలో క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన ఈవెంటింగ్ ఏషియన్ ఛాంపియన్ షిప్-2025లో భారత్ తరుపున పాల్గొన్న శశాంక్ టీం సిల్వర్ మెడల్ గెలుచుకోవడంపై ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు అభినందించారు. గుర్రాలతో హర్డిల్స్ దాటే ఈక్వేస్టేరియన్ ఈవెంటింగ్ క్రీడలో తనకు పదేళ్ల అనుభవముందని క్రీడాకారుడు శశాంక్ ముఖ్యమంత్రికి వివరించారు. భారత్ తరుపున పాల్గొన్న తమ టీంకు సిల్వర్ మెడల్ వచ్చిందని శశాంక్ పేర్కొన్నారు. భీమవరానికి చెందిన శశాంక్ కనుమూరి మరింతగా రాణించాలని సీఎం చంద్రబాబు ఆకాంక్షించారు.*



# పాస్టర్లకు క్రిస్మస్ కానుక

## 8,418మంది పాస్టర్లకు రూ.50.5 కోట్లు విడుదల

అమరావతి (చైతన్య రథం): పాస్టర్లకు కూటమి ప్రభుత్వం క్రిస్మస్ కానుకను అందించింది. పాస్టర్లకు నెలవారీ అందించే గౌరవ వేతనాలను జమ చేసింది. 24వ తేదీ సాయంత్రంలోపు గౌరవ వేతనాలు చెల్లిస్తామని సెమీ క్రిస్మస్ రోజున ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలోని 8,418మంది పాస్టర్లకు గౌరవ వేతనం నిధులు బుధవారం విడుదల చేశారు. 2024 డిసెంబర్ నుంచి ఈ ఏడాది నవంబర్ వరకు మొత్తం రూ.50.5 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం పాస్టర్ల ఖాతాలో వేసింది. దీంతో ఒక్కో పాస్టర్‌కు నెలకు రూ.5,000 చొప్పున ఒకొక్కరికి 12 నెలల మొత్తం రూ.60,000 అందించింది.

# ఇది బాహుబలి అడుగు!

*'బాహుబలి' రాకెట్‌గా పిలువబడే ఎల్‌వీఎం3 -ఎం6ను బుధవారం శ్రీహరికోట నుంచి విజయవంతంగా ప్రయోగించినందుకు భారత అంతరిక్ష పరిశోధనా సంస్థకు అభినందనలు. ఈ అద్భుత విజయం కోసం అహర్నిశలు శ్రమించిన శాస్త్రవేత్తలు, సిబ్బందికి హృదయపూర్వక శుభాకాంక్షలు. భారతదేశ వాణిజ్య ప్రయోగ సామర్థ్యాలను ప్రపంచానికి ప్రదర్శించడంలో ఇది ఘనమైన అడుగు. రాబోయే రోజుల్లో ఇస్రో మరిన్ని విజయాలు సాధించాలని కోరుకుంటున్నా.*

- ఐటీ మంత్రి నారా లోకేష్



# పది సూత్రాలే.. స్వర్ణాంధ్ర సాధనకు కీలకం

- సుస్థిరాభివృద్ధి లక్ష్యాలకు ప్రాధాన్యతాంశాలివే
- 20లక్షల ఉద్యోగాల కల్పనకే మొదటి ప్రాధాన్యత
- స్వర్ణాంధ్ర-2047, 10 సూత్రాల అమలుపై సీఎం సమీక్ష



అమరావతి (చైతన్య రథం): స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్సులో భాగంగా పౌరులకు మెరుగైన సేవలు వేగంగా అందించేందుకు ప్రతీ ప్రభుత్వ శాఖ ఇండికేటర్లను సిద్ధం చేసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. స్వర్ణాంధ్ర -2047 లక్ష్యాల సాధనకు రూపొందించిన పది సూత్రాలను పది మిషన్లుగా నిర్దేశించుకుని పనిచేయాలని సీఎం సూచించారు. స్వర్ణాంధ్ర-2047 లక్ష్యాలు, పది సూత్రాల అమలుపై సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆయా శాఖల నోడల్ అధికారులతో బుధవారం సమీక్ష నిర్వహించారు. మిషన్ ఫ్రేమ్‌వర్క్ రూపకల్పన, ఆయా ప్రభుత్వ శాఖలు మెరుగైన పనితీరు కోసం ముఖ్యమైన ఇండికేటర్లను గుర్తించి వాటికి అనుగుణంగా పనిచేయాలని సీఎం సూచించారు. జీరో పావర్టీ మిషన్‌లో భాగంగా పీ-4 విధానాన్ని ముందుకు తీసుకెళ్లటంతోపాటు వాటి అమలును విజన్ మానిటరింగ్ యూనిట్ల ద్వారా పర్యవేక్షించాలని సీఎం స్పష్టం చేశారు. ప్రతీ కుటుంబమూ సాధికారిత సాధించాలని అలాగే వ్యక్తులకు ఆర్థిక భద్రత కల్పించటమే ఈ మిషన్ ముఖ్య లక్ష్యమని సీఎం పేర్కొన్నారు. ప్రభుత్వం చేపట్టే వివిధ సంక్షేమ పథకాల అమలుతో రాష్ట్రంలో ఉన్న దాదాపు 30 లక్షల బీపీఎల్ కుటుంబాలకు ఎంత ప్రయోజనం కలిగిందో అంచనా వేయాలని సూచించారు. పాపులేషన్ మేనేజ్మెంట్‌కు సంబంధించి ఓ విధానాన్ని రూపొందించాలని అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు. నైపుణ్యాలు ఉద్యోగాల కల్పన అనేది అత్యంత ప్రాధాన్యత అంశంగా తీసుకోవాలని సూచించారు. మొట్టమొదటి ప్రాధాన్యతగా 20 లక్షల ఉద్యోగాలను కల్పించటమే లక్ష్యంగా పని చేయాలన్నారు. నైపుణ్యం పోర్టల్ ద్వారా ఈ వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో ఉంచాలని సూచించారు. పది సూత్రాలకు సంబంధించిన అంశాలు ప్రజల్లోకి విస్తృతంగా వెళ్లాలన్నారు. కీలక మిషన్‌గా నీటి భద్రత అంశంపైనా ప్రధానంగా దృష్టి పెట్టాలన్నారు. నీటి వనరుల సమర్థ వినియోగంతోపాటు నీటి ఆడిట్ నిర్వహించాలని సూచించారు. నీటి వినియోగంలో ఎక్కడా వివాదాలు లేకుండా చూడాలని.. రెండు తెలుగు రాష్ట్రాలూ సస్యశ్యామలంగా ఉండాలన్నదే తన ఆకాంక్ష అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో కరవు అనే మాట లేకుండా వరద నీటి నిర్వహణ జరగాలని సూచించారు. టెక్నాలజీ వినియోగంతో... సాగు వ్యయం తగ్గేలా చూడాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. డిమాండ్ ఆధారిత పంటల ఉత్పత్తి, కోల్డ్ చైన్, ఫుడ్ ప్రాసెసింగ్‌లాంటి అంశాలపై దృష్టి పెట్టి రైతులకు ప్రయోజనం కలిగేలా చూడాలన్నారు. రైతు ఆత్మహత్యల నివారణకు సంబంధించి కార్యాచరణ చేపట్టాలని సీఎం ఆదేశించారు.

### ఇండికేటర్ల ఆధారంగా లక్ష్యాలు

రాష్ట్రంలో రవాణా వ్యయాన్ని గణనీయంగా తగ్గించేలా లాజిస్టిక్స్ రంగాన్ని తీర్చిదిద్దాలని సీఎం స్పష్టం చేశారు. రోడ్లు, రైలు, అంతర్గత జలరవాణా, సీ కార్గో, ఎయిర్ కార్గోలాంటి అంశాలతోపాటు కోల్డ్ చైన్‌లాంటి మౌలిక సదుపాయాల కల్పనకు లాజిస్టిక్స్ మాస్టర్ ప్లాన్ రూపొందించాలన్నారు. విద్యుత్, ఇంధన వ్యయాల తగ్గించే అంశంపై కూడా ద ృష్టి పెట్టాలని ఉత్పత్తిదారు-వినియోగదారు అనే విధానంలో అలోచన చేయాలని సూచించారు. రాష్ట్రంలో తయారయ్యే ఉత్పత్తుల నాణ్యత అనేది కీలకమైన అంశమని ప్రాడెక్టు పరొక్షన్ తో పాటు మేడ్ ఇన్ ఆంధ్రా బ్రాండ్‌ను ప్రపంచవ్యాప్తం చేసేలా స్పష్టమైన విధానం ఉండాలని సీఎం దిశానిర్దేశం చేశారు.

ప్రస్తుతం అరకు కాఫీని పెద్దఎత్తున ప్రోత్సహిస్తూ బ్రాండ్ చేయగలిగామని సీఎం పేర్కొన్నారు. ట్రేసబిలిటి, సర్టిఫికేషన్ జరిగితే మన వ్యవసాయ ఉత్పత్తుల నాణ్యత నిర్ధారణ అవుతుందని అన్నారు. స్వచ్ఛాంధ్రలో భాగంగా సర్క్యులర్ ఎకానమీని ప్రోత్సహించటంతోపాటు గాలి, నీటి నాణ్యతల్లో అత్యున్నత ప్రమాణాలు పాటించాలన్నారు. నెట్ జీరో కాన్సెప్టు పరంగా గ్రామాలు, మండలాలు, నియోజకవర్గాలు జిల్లాలు మారాలని సీఎం దిశానిర్దేశం చేశారు. అలాగే స్వచ్ఛాంధ్ర కార్యక్రమానికి సంబంధించి కేంద్ర నిధుల్ని సమర్ధంగా వినియోగించు కోవాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రెసిడెన్షియల్ హాస్టళ్లలో ఆర్గానిక్ కూరగాయల ఉత్పత్తి చేయాలని ఆలోచన చేస్తున్నట్టు సీఎం వెల్లడించారు. పౌర సేవలు సులభంగా ప్రజలకు అందేలా ప్రభుత్వ శాఖలన్నీ సాంకేతికతను అందిపుచ్చుకోవాలని.. ఆర్టీజీఎస్ ద్వారా సమాచారాన్ని సమన్వయం చేసుకోవాలన్నారు. విద్యాశాఖ వినియోగంలోకి తీసుకువచ్చిన క్వికర్ యాప్‌లాంటి వినూత్న ఆవిష్కరణలు అమలు చేయాలన్నారు. సమావేశంలో సీఎస్ విజయానంద్, సహా నోడల్ ఆఫీసర్లుగా ఉన్న వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాటమేరకు

# ఇప్పటం వచ్చిన పవన్!



**-వృద్ధ అభిమానికి ఆత్మీయ ఆలింగనం**

**-మనుమడి చదువుకు ఆర్థిక సాయం**

తాడేపల్లి (చైతన్య రథం): ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం ఇప్పటంలో పర్యటించారు. వైకాపా హయాంలో రోడ్డు విస్తరణ పేరిట ఇప్పటంలో జనసేన కార్యకర్తల ఇళ్లు కూల్చివేశారు. జనసేన ఆవిర్భావ సభకు భూములిచ్చారనే కక్షతో ఇలా చేశారనే ఆరోపణలున్నాయి. అప్పట్లో పవన్ కల్యాణ్ ఈ గ్రామంలో పర్యటించి బాధితులకు ధైర్యం చెప్పారు. ఎన్నికల్లో గెలిచాక మళ్లీ రావాలని ఇండ్ల నాగేశ్వరమ్మ అనే వృద్ధురాలు ఆయనను కోరింది. ఈ నేపథ్యంలో ఆమెకిచ్చిన మాట మేరకు బుధవారం ఇప్పటం చేరుకున్న పవన్.. నాగేశ్వరమ్మ ఇంటికి వెళ్లారు. ఆయనకు వృద్ధురాలు ఆప్యాయంగా స్వాగతం పలికారు. ఆమెను పవన్ ఆత్మీయ ఆలింగనం చేసుకుని యోగక్షేమాలు తెలుసుకున్నారు. వృద్ధురాలికి రూ.50వేలు, ఆమె మనవడి చదువుకు రూ.లక్ష ఆర్థికసాయం అందించారు. నాగేశ్వరమ్మ కుటుంబసభ్యులతో ఆయన మాట్లాడారు. ఆమె మనవడి చదువు కోసం ప్రతి నెలా తన వేతనం నుంచి రూ.5వేలు ఇవ్వాలని పవన్ నిర్ణయించారు. అనంతరం నాగేశ్వరమ్మ మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం పవన్ తమ ఇంటికి రావడం సంతోషంగా ఉందన్నారు. ఇంటికి పెద్ద కుమారుడిలా యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారని ఆనందం వ్యక్తం చేశారు. ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారని చెప్పారు. కుటుంబానికి అండగా ఉంటామన్నారంటూ పవన్ రాకపై నాగేశ్వరమ్మ ఆనందం వ్యక్తం చేశారుర.

## 'సహకార' బలోపేతమే

# సామాజిక సాధికారతకు కీలకం

- సహకార సంఘాల అభివృద్ధితోనే రైతులు, మహిళల ఆర్థికాభివృద్ధి
- సహకార సంఘాల ఆదాయం పెంపే లక్ష్యంగా కూటమి పని చేస్తోంది
- మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి
- సహకార సంఘం పెట్రోల్ బంక్ ప్రారంభించిన మంత్రి డోలా



ప్రకాశం/ పామూరు (చైతన్య రథం): సహకార సంఘాల బలోపేతమే ఆర్థికాభివృద్ధికి, సామాజిక సాధికారతకు మూలాధారమని మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి స్పష్టం చేశారు. పామూరులో బుధవారం నాడు సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సహకార సంఘాల అభివృద్ధి ద్వారా రైతులు, మహిళలకు ఆర్థికంగా బలమిచ్చే అవకాశం విస్తృతంగా ఉందన్నారు. సహకార సంఘాల ఆదాయం పెరిగితే సభ్యుల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని మంత్రి పేర్కొన్నారు.

రైతులు, మహిళలు స్వయం ఉపాధి అవకాశాలతో ముందుకు సాగేందుకు సహకార రంగం కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ఇటువంటి ఆదాయ వనరులు సృష్టించడం ద్వారా సహకార సంఘాలు స్వావలంబన దిశగా అడుగులు వేయగలవని తెలిపారు. సహకార సంఘాల ఆదాయం పెంపే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం సమగ్ర ప్రణాళికతో పనిచేస్తోందని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి చెప్పారు.

కొత్త వ్యాపార అవకాశాలు, మౌలిక వసతుల అభివృద్ధి, పారదర్శక నిర్వహణ ద్వారా సహకార రంగాన్ని మరింత బలోపేతం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఉగ్ర నర్సింహారెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, సహకార సంఘ సభ్యులు, అధికారులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# మా అజెండా.. సంక్షేమం, అభివృద్ధి

- జగన్ అజెండా రప్పా రప్పా రక్తపాతం
- రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసేందుకు కట్టుబడి ఉన్నాం
- రెవెన్యూ వ్యవస్థ ప్రక్షాళనతో ప్రజలకు మేలు
- రాక్షసుల మాదిరి రక్తాభిషేకాలు సిగ్గు చేటు
- అరాచక శక్తుల విషయంలో ప్రజలు అప్రమత్తం
- మంత్రి కొల్లు రవీంద్ర పిలుపు



జగ్గయ్యపేట (చైతన్య రథం): కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని సంక్షేమం అభివృద్ధి బాటలో నడిపించాలని ప్రయత్నిస్తుంటే.. జగన్ రెడ్డి అండ్ కో మాత్రం రాష్ట్రంలో రప్పా రప్పా అంటూ రక్తపుటేర్లు పారించాలనుకుంటోందని మంత్రి కొల్లు రవీంద్ర ధ్వజమెత్తారు. జగ్గయ్యపేట మార్కెట్ కమిటీ కార్యాలయంలో కార్యకర్తలు, నాయకులతో సమావేశం నిర్వహించారు. ప్రజలనుండి వినతులు స్వీకరించారు. నియోజకవర్గంలో ఇనాం భూములు, విద్యుత్ స్తంభాలు, సాగునీటి ప్రాజెక్టుల విషయంలో నెలకొన్న సమస్యలపై ప్రజలనుండి వినతులు స్వీకరించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. "కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇచ్చిన ప్రతి హామీని పక్కగా అమలు చేశాం. సూపర్ సిక్స్ హామీలను సూపర్ హిట్ చేశాం. ఒక పెన్షన్ రూపంలోనే సుమారు 50 వేల కోట్లు ప్రజలకు అందించాం. అదే సమయంలో తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఉచిత గ్యాస్, ఉచిత బస్సు, మత్స్యకార సేవలో వంటి అనేక సంక్షేమం పథకాలను అమలు చేశాం" అని వివరించారు. "అమరావతి పోలవరం ఎయిర్ పోర్టులు, పోర్టుల అభివృద్ధి చేస్తున్నాం. 20 లక్షల ఉద్యోగాలు కల్పించడం లక్ష్యంగా రాష్ట్రంలో పెట్టుబడులను ఆకర్షిస్తున్నాము. విశాఖ కేంద్రంగా పెట్టుబడిదారు సదస్సులో సుమారు 13.5 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించాం. రాష్ట్ర ప్రభుత్వంపై, ముఖ్యమంత్రిపై నమ్మకంతో ప్రపంచ ప్రఖ్యాత గూగుల్‌లాంటి సంస్థలు ఏపీలో పెట్టుబడులకు ముందుకొస్తున్నాయి. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను సమ ప్రాధాన్యతతో అభివృద్ధి చేస్తున్నాం" అని పేర్కొన్నారు.

### రెవెన్యూ వ్యవస్థను జగన్ నాశనం చేశాడు

"గత ఐదేళ్లు వైసీపీ నేతలు ఇసుకను ఆదాయ వనరుగా మార్చుకుని దోచుకుంటే.. కూటమి ప్రభుత్వం ఉచిత ఇసుక పాలసీతో పేదలకు మేలు చేసింది. ఇల్లు కట్టుకోవాలనుకునే వారికి అండగా నిలిచాం. టెక్నాలజీ ద్వారా అక్రమ ఇసుక రవాణాను అడ్డుకుంటున్నాం. గత ఐదేళ్లు ఇసుక మద్యంలో దోపిడీ చేసి.. మళ్లీ మన ప్రభుత్వంపై కుట్రలు చేసి దొరికిపోయారు. మొలకలచెరువు, ఇబ్రహీంపట్నంలో కల్తీ మద్యం దందా నడిపి, మనపై బురద జల్లే ప్రయత్నం చేశారు. గత ఐదేళ్లు దేశంలో ఎక్కడా లేని మద్యం బ్రాండ్లు తీసుకొచ్చి జేబులు నింపుకున్నారు. కూటమి అధికారంలోకి వచ్చాక పారదర్శకంగా మద్యం పాలసీని అమలు చేశాం. అన్ని బ్రాండ్లు అందుబాటులోకి తీసుకొచ్చాం. గత ఐదేళ్లు నాణ్యమైన బ్రాండ్లు అందుబాటులో లేక పోవడంతో పొరుగు రాష్ట్రాలకు ఆదాయం తరలిపోయింది. కూటమి వచ్చాక నవోదయంతో నాడు సారా రహితం చేశాం. మైనింగ్ రంగంలో కూడా కీలక నిర్ణయాలు తీసుకుంటున్నాము. మైనింగ్ చేయడమే కాకుండా వ్యాల్యూ ఎడిషన్ పరిశ్రమలు ఏర్పాటు చేసేలా ప్రోత్సహిస్తున్నాం. ప్రతి ఇంటిలో ఒక పారిశ్రామికవేత్త ఉండాలని లక్ష్యంతో పనిచేస్తున్నాము. ఎక్కువమందికి ఉద్యోగ అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నా"మని వివరించారు.

"తాజాగా జగన్‌రెడ్డి పుట్టినరోజు పేరుతో గర్భిణిపై దాడి చేశారు. మూగజీవాల రక్తంతో రాక్షసుల మాదిరి రక్తభిషేకం చేశారు. చిన్న పిల్లలకు మద్యం తాగించి నానా యాగీ చేశారు. రప్పా రప్పా అంటూ బీభత్సం సృష్టించారు. అధికారంలోకి వస్తే రాక్షస పాలన తీసుకొస్తామని బెదిరిస్తున్నారు. గత ఐదేళ్లు దాడులు, దౌర్జన్యాలు, హత్యలతో రాష్ట్రాన్ని నాశనం చేసి ఇప్పుడు మళ్లీ అరాచకాలకు పాల్పడుతున్నారు" అని మంత్రి కొల్లు దుమ్మెత్తిపోశారు.

"అధికారంలో ఉన్న ఐదేళ్లూ మెడికల్ కాలేజీలను అభివృద్ధి చేయకుండా దొంగ ప్రారంభోత్సవాలు చేశారు. కూటమి ప్రభుత్వం ప్రజల కోసం త్వరిత గతిన నిర్మాణాలు పూర్తి చేస్తుంటే కుట్రలు చేయడం సిగ్గు చేటు. పేదలకు నాణ్యమైన వైద్య విద్య, ప్రజలకు ఉచిత వైద్యం అందించడం జగన్‌రెడ్డికి ఇష్టం లేదు. కేంద్ర ప్రభుత్వ కమిటీలు కూడా పీపీపీ విధానాన్ని కీర్తిస్తుంటే.. జగన్‌రెడ్డి మాత్రం విషం చిమ్ముతున్నాడు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని మేము తపిస్తుంటే.. జగన్‌రెడ్డి మాత్రం రక్తపాతం సృష్టించాలని చూస్తున్నాడని.. అలాంటి అరాచక పాలన విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి కొల్లు రవీంద్ర పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్, డీసీసీబీ చైర్మన్ నెట్టెం రఘురామ్, ఏఎంసీ చైర్మన్ సీతమ్మ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మారని వైసీపీ వక్రబుద్ధి!

- చంద్రన్నపై అభియోగాలే తప్ప.. ఆధారాలు లేవు
- చంద్రబాబుకు క్లీన్‌చిట్ ఇచ్చిన న్యాయస్థానాలు
- జగన్ కేసులో వందలకొద్దీ వాయిదాలెందుకు?
- సమాధానం లేక నీళ్లు నములుతున్న విషపు'సాక్షి'

ధర్మం గెలుస్తుంది. ధర్మమే గెలుస్తుంది.

న్యాయం నిలుస్తుంది. ఎప్పటికైనా న్యాయమే నిలుస్తుంది.

చంద్రబాబుపై గత ప్రభుత్వం పెట్టిన కేసుల విషయంలో ఈ చరిత్ర పునరావృతమవుతుంది. ఏపీ ఫైబర్‌నెట్, ఇన్నర్ రింగ్‌రోడ్, ఎక్సైజ్, అంగళ్లు, ఇసుకవంటి అక్రమ కేసులను న్యాయస్థానాలు ఒక్కొక్కటిగా కొట్టేస్తున్నాయి. ఆరోపణలు ఎంత గట్టిగా చేసినా, కోర్టులకు కావాల్సింది ఆధారాలే. పెట్టినవి దొంగ కేసులు కావడం.. లేని కేసులకు ఆధారాలు లేకపోవడం.. వైసీపీ కుట్రలకు నిలువెత్తు నిదర్శనం. ఈ వాస్తవాన్ని అంగీకరించే ధైర్యం లేక.. సాక్షి పత్రిక చంద్రబాబే అధికారాన్ని ఉపయోగించి కేసులను కొట్టేపించుకుంటున్నారంటూ విష ప్రచారం సాగిస్తోంది. ఇది –సాక్షి నికృష్టానికి మరో నిదర్శనం!

### రాజకీయ ఒత్తిడితో పుట్టిన కేసులు

చంద్రబాబుపై నమోదైన అక్రమ కేసులన్నింటిలో ఒకే నిజం బయటపడుతోంది. కేసులు పెట్టిన అధికారులే కోర్టుల ముందు, గత ప్రభుత్వ పాలకుల ఒత్తిడికి తలొగ్గి కేసులు పెట్టామని ఒప్పుకుంటూ, అదే కేసులను ఉపసంహరించుకుంటున్నారు. అంటే ఇవి నేర ఆధారాలతో పుట్టిన కేసులు కావు. రాజకీయ ఒత్తిడితో తయారైన కేసులని స్పష్టంగా తేలుతోంది. అలాంటి కేసులు కోర్టుల్లో కొట్టేస్తుంటే, వాళ్ల పాప పంకిలాన్నీ సీఎం చంద్రబాబుకు అంటించేందుకు.. న్యాయస్థానాల నిజాయితీపైనే అనుమానాలు వ్యక్తం చేయడం సాక్షికే చెల్లింది!

### స్కిల్ కేసు: ఆరోపణలున్నాయి.. ఆధారాలు లేవు

మచ్చలేని రాజకీయ నాయకుడైన చంద్రబాబుపై ఏదో ఒక కేసు పెట్టి అరెస్ట్ చేయాలన్న ఉద్దేశంతోనే గత ప్రభుత్వం ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్‌లో అవినీతి జరిగిందంటూ ఆరోపణలు చేసింది. నిబంధనలకు విరుద్ధంగా చంద్రబాబు నాయుడును అరెస్ట్ చేయించింది. కానీ చివరకు 2023 అక్టోబర్ 19న హైకోర్టు ఈ కేసులో ఆనాటి ప్రభుత్వంపై ఘాటు వ్యాఖ్యలు చేసింది. ఆరోపణలు ఉన్నాయే తప్ప, వాటిని నిరూపించే ఆధారాలు లేవని స్పష్టంగా తేల్చింది. స్కిల్ ప్రాజెక్ట్ నిధులు టీడీపీ ఖాతాలకు మళ్లించారన్న ఆరోపణలకు ఒక్క ఆధారం లేదని కోర్టు పేర్కొంది. ఈ తీర్పు తర్వాత కూడా సాక్షి పత్రిక అదే ఆరోపణలను కొనసాగించినా, చంద్రబాబు నిర్దోషిత్వాన్ని అడ్డుకోలేకపోయింది.

### అమరావతి ఇన్‌సైడర్ ట్రేడింగ్: బాధితులు లేని కేసు

అమరావతి భూములపై ఇన్‌సైడర్ ట్రేడింగ్ అంటూ వైసీపీ మాజీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి పెట్టిన కేసును నాడు హైకోర్టు పూర్తిగా కొట్టి వేసింది. ఇన్‌సైడర్ ట్రేడింగ్ అనేది స్టాక్ మార్కెట్‌కు సంబంధించిన నేరమని, భూలావాదేవీలకు అది వర్తించదని కోర్టు స్పష్టంగా పేర్కొంది. అంతేకాదు, భూములు అమ్మిన వారికి ఎలాంటి నష్టం వాటిల్లలేదని తేల్చింది. నష్టం లేకపోతే నేరముండదు. ఇది బాధితులు లేని కేసు అని కోర్టు స్పష్టం చేసి, చంద్రబాబు నిర్దోషిత్వానికి ఉన్నత న్యాయస్థానమే అద్దం పట్టింది.

### లేని రోడ్డులో అవినీతి ఎలా?

ఇన్నర్ రింగ్ రోడ్ కేసు ఆరోపణల రాజకీయానికి పరాకాష్ట. లేని, వేయని రోడ్డులో అవినీతి జరిగిందని కేసులు పెట్టారు. ప్రాజెక్టే అమలులోకి రాకపోతే అవినీతి ఎలా జరుగుతుంది? ఈ ప్రశ్నకు ఇప్పటివరకు జగన్ ముఠా సమాధానం చెప్పలేకపోయింది. కనీస ఆధారాలులేని ఈ కేసు కోర్టుల్లో కూలిపోయింది. చంద్రబాబుపై పడిన మరో అవినీతి మరకను కోర్టు తుడిచేసిన విషయాన్ని సహించలేక, కోర్టు నిర్ణయాలనే ప్రశ్నించే విధంగా సాక్షి విషం చిమ్ముతోంది.

### వైఎస్‌నుంచి జగన్ వరకూ ఇదే రోత..

వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో చంద్రబాబుపై 28 కేసులు పెట్టించారు. ఒక్క కేసులోనూ అభియోగాలను నిరూపించలేకపోవడంతో, అన్నింటినీ కోర్టులు కొట్టి వేశాయి. ఏదోక రకంగా చంద్రబాబుకు అవినీతి మరక అంటించాలని వైఎస్ చేయని ప్రయత్నం లేదు.

చివరకు చంద్రబాబుపై సీబీఐ విచారణ కోరుతూ విజయమ్మ పేరిట సుప్రీం కోర్టులో పిటిషన్ కూడా వేయించారు. ఆ పిటిషన్ సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధమని, న్యాయవ్యవస్థను కించపరిచే విధంగా ఉందని సుప్రీం కోర్టు వ్యాఖ్యానించడంతో, విజయమ్మ ఆ పిటిషన్‌ను ఉపసంహరించుకోవాల్సి వచ్చింది. అప్పుడూ ఆరోపణలే మిగిలాయి. ఆధారాలు మాత్రం చూపలేకపోయారు. వైఎస్ తర్వాత జగన్ తమ కుంభకోణాల నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకు చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టారు. తమ అవినీతి బురదను చంద్రబాబుకు పూసి, "నక్క నాగలోకం ఒకటే"నని ప్రజలను నమ్మించే కుట్రపూరిత ప్రచారం సాక్షి అనే విషపత్రిక ద్వారా కొనసాగిస్తున్నారు.

### ఈ ప్రశ్నలకు సాక్షి పత్రిక, జగన్ ముఠా సమాధానం చెప్పాలి

జగన్‌పై ఉన్న కేసులను కోర్టులు ఎందుకు కొట్టివేయలేదు? నిజంగా ఆధారాలు లేనివే అయితే అవి కూడా ఉపసంహరించేవే కదా? కోర్టు విచారణలకు హాజరై తన నిర్దోషిత్వాన్ని జగన్ రుజువు చేసుకోవచ్చు కదా? విచారణకు హాజరైతే శిక్ష పడుతుందనే భయమా? వందలకొద్దీ వాయిదాలు ఎందుకు? ఈ ప్రశ్నలకు సాక్షిగానీ, జగన్ ముఠాగానీ సమాధానం చెప్పగలదా?

# జగన్ పాలనలోనే తిరుమలలో మహాపాపాలు!

- పవిత్ర లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వాడారు..
- దేశ విదేశాల భక్తులు, హిందువులను ఇబ్బంది పెట్టారు
- భక్తులకు సౌకర్యాల కల్పనలో గత ప్రభుత్వానిది ఘోర నిర్లక్ష్యం
- వైసీపీ అక్రమాలపై ప్రజలకు స్పష్టమైన అవగాహన
- కూటమి ప్రభుత్వ పనితీరుపై ప్రజలనుంచి అపూర్వ స్పందన
- మీడియా మీట్‌లో మంత్రి బీసీ జనార్థన్ రెడ్డి స్పష్టం



మంగళగిరి (చైతన్య రథం): గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వం పాలనలో తిరుమల తిరుపతి దేవస్థానంలో అనేక అక్రమాలు, మహాపాపాలు చోటు చేసుకున్నాయని రాష్ట్ర మంత్రి బీసీ జనార్థన్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. బుధవారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ కాలంలో శ్రీ తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామివారి క్షేత్ర పవిత్రతకు భంగం కలిగేలా వ్యవహారాలు జరిగాయని, అవన్నీ ఇప్పుడు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయని తెలిపారు. భక్తులు అత్యంత పవిత్రంగా భావించే లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వాడిన ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిందని గుర్తుచేశారు. దేశ విదేశాల నుంచి వచ్చిన భక్తులు, హిందువులందరూ కలియుగ ప్రత్యక్ష దైవంగా కొలిచే వెంకటేశ్వర స్వామి దర్శనానికి అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, భక్తుల సౌకర్యాల విషయంలో గత ప్రభుత్వం ఘోరంగా నిర్లక్ష్యం వహించిందని విమర్శించారు.

గతంలో తిరుమలలో జరిగిన అక్రమాలపై ప్రజలు ఇప్పుడు స్పష్టంగా అవగాహనకు వస్తున్నారని, అప్పట్లో టీటీడీ పాలక మండలి చైర్మన్‌గా వ్యవహరించిన భూమా కరుణాకర్ రెడ్డి పాత్రకు సంబంధించిన అంశాలు కూడా వెలుగులోకి వస్తున్నాయని చెప్పారు. ప్రస్తుతం ఆ వ్యవహారాలు న్యాయస్థానాల పరిధిలో ఉన్నందున వాటిపై ఎక్కువగా మాట్లాడటం లేదని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అన్నప్రసాదాలు, కాటేజీలు, ఇతర సేవలలో జరిగిన అక్రమాలను వెలికి తీస్తున్నామని, ఇకపై ప్రసాదాలకు ఉపయోగించే నెయ్యి సహా అన్ని పదార్థాలను తప్పనిసరిగా పరీక్షించిన తరువాతే వినియోగిస్తున్నామని తెలిపారు. దాతలు అందించే వస్తువులైనా సరే నాణ్యత ప్రమాణాలు పాటించిన తరువాతే స్వీకరిస్తున్నామని చెప్పారు.

రాష్ట్ర చరిత్రలోనే తొలిసారిగా ఏకాదశి రోజున 'వైకుంఠం దర్శనం' ద్వారా 90 శాతం పైగా సామాన్య భక్తులకు దర్శన సౌకర్యం కల్పించే చారిత్రాత్మక నిర్ణయం కూటమి ప్రభుత్వం తీసుకుందని మంత్రి తెలిపారు. తిరుమల గురించి అసత్య ప్రచారాలు చేస్తూ, సంబంధం లేని ఆరోపణలను కొందరు గత ప్రభుత్వ నేతలు మీడియాకు అందిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

దేవుడిపై నమ్మకం లేని వ్యక్తికి టీటీడీ వంటి పవిత్ర సంస్థ బాధ్యతలు అప్పగించడమే గత ప్రభుత్వపు అతిపెద్ద తప్పుగా ప్రజలు భావిస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు. గత ఆరు నెలలుగా కూటమి ప్రభుత్వ పనితీరుకు ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తోందని, మంచి పరిపాలన అందిస్తున్నామని చెప్పారు.

డీఎస్సీ, పోలీస్ కానిస్టేబుల్ నియామకాలు, పరిశ్రమల పెట్టుబడులు, సీఐ సదస్సుల ద్వారా కోట్ల రూపాయల పెట్టుబడులు రావడం రాష్ట్ర అభివృద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ ఒక విశ్వసనీయ పెట్టుబడి గమ్యస్థానంగా మారుతోందని తెలిపారు. సింగిల్ విండో విధానం ద్వారా అనుమతులు ఇస్తూ పరిశ్రమలకు అనుకూల వాతావరణం కల్పిస్తున్నామన్నారు.

కొత్త పోర్టులు, షిప్ బిల్డింగ్ యార్డులు, ఐదు కొత్త విమానాశ్రయాల నిర్మాణ ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయని, నెల్లూరు ప్రాంతంలో త్వరలో టెండర్లు పిలవనున్నట్లు చెప్పారు. పెట్టుబడిదారులను భయపెట్టే విధంగా ప్రతిపక్ష నేతలు మాట్లాడటం దురదృష్టకరమని, ఇలాంటి బెదిరింపులకు ఇన్వెస్టర్లు భయపడరని స్పష్టం చేశారు.

ప్రజలు ఇప్పటికే వైఎస్సార్ పార్టీని తిరస్కరించారని, 150 సీట్ల నుంచి 11 సీట్లకు పరిమితమైనా ఇంకా బుద్ధి రాలేదని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో దౌర్జన్య రాజకీయాలకు చోటు లేదని, ప్రజలే అన్నిటిని గమనిస్తున్నారన్నారు.

గత ప్రభుత్వంలో నిర్వీర్యమైన ఆర్అండ్‌బీ శాఖను పునరుజ్జీవింపజేసి, ఒక్క ఏడాదిలోనే మూడు వేల కోట్ల రూపాయల విలువైన రహదారి పనులకు అనుమతులు తెచ్చామని తెలిపారు. గుంతలు లేని రహదారుల లక్ష్యంతో సంక్రాంతి నాటికి ప్రధాన పనులు పూర్తి చేస్తామని, జూన్ చివరికి అన్ని పెండింగ్ రహదారులను పూర్తి చేస్తామని మంత్రి బీసీ జనార్థన్ రెడ్డి వెల్లడించారు.

అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాకుండా జీతాలు తీసుకోవడం సరైంది కాదని, సమస్యలపై చర్చించాలంటే సభకు రావాలని ప్రతిపక్షానికి సూచించారు. కూటమి ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని, సంక్షేమం%-%అభివృద్ధి రెండింటిలోనూ ప్రజలు సంతృప్తిగా ఉన్నారని చెప్పారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ క్రిస్మస్ శు భాకాంక్షలు తెలిపారు.

## పార్టీ ఆదేశానుసారం ఆఫ్కాఫ్ చైర్మన్‌ను ఎన్నుకోవాలి

### ఆఫ్కాఫ్ జిల్లా అధ్యక్షులకు మంత్రి కొల్లు సూచన



విజయవాడ (చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫిషర్‌మెన్ కోపరేటివ్ సొసైటీస్ ఫెడరేషన్ చైర్మన్ ఎన్నికలో పార్టీ అధిష్టానం నిర్ణయాన్ని జిల్లా అధ్యక్షులు పాటించాలని మంత్రి కొల్లు రవీంద్ర సూచించారు. ఈమేరకు విజయవాడ ఆర్ అండ్ బి గెస్ట్‌హౌస్‌లో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆఫ్కాఫ్ జిల్లా అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో మత్స్యకార కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై సమావేశంలో చర్చించారు. సంక్షేమ పథకాల అమలు తీరుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవడం ద్వారా మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు పుష్కలమైన అవకాశాలు ఉన్నాయన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనాహయాంలో మత్స్యకారరంగాన్ని సర్వ నాశనం చేశారని మంత్రి కొల్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేయలేకపోయారని ఎద్దేవా చేశారు. ఈనెల 26న జరిగే ఆఫ్కాఫ్ చైర్మన్ ఎన్నికపై జిల్లా అధ్యక్షులతో విడివిడిగా లోతైన చర్చలు సాగించారు. పార్టీ నిర్ణయానికి అనుగుణంగా అధ్యక్ష ఎన్నికల్లో ఓటు వేయాలనీ సూచించారు. మత్స్యకార వృత్తిపై ఆధారపడిన వారికి ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. అవసరమైన మేరకు నిధుల కేటాయింపులకు ముఖ్యమంత్రికి ప్రతిపాదనలు పంపించాలని మంత్రి కొల్లు రవీంద్ర సూచించారు.

## క్వాంటం టెక్నాలజీ హబ్‌గా అమరావతి

- యువత కోసం 20 ఏళ్ల ముందుకు ఆలోచన చేస్తున్న దార్శనికుడు
- ఏపీని అగ్రగామిగా నిలిపే దిశగా కూటమి అడుగులు
- మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

విజయవాడ (చైతన్య రథం): క్వాంటం టెక్నాలజీ రంగంలో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అగ్రగామిగా నిలిపే దిశగా కూటమి ప్రభుత్వం కీలక ముందడుగు వేసిందని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి విజయవాడ క్యాంప్ కార్యాలయంలో నుండి ప్రకటనలో పేర్కొన్నారు. యువత కోసం 20 ఏళ్ల ముందుకు ఆలోచన చేస్తున్న దర్శానికుడు, అమరావతిని క్వాంటం టెక్నాలజీ హబ్‌గా అభివృద్ధి చేయాలన్న ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారి దూరదృష్టి, సాంకేతిక ఆలోచనలకు ఇది నిదర్శనమని ఆయన అన్నారు.

భవిష్యత్ తరాల అవసరాలను దృష్టిలో పెట్టుకొని, ఆధునిక విజ్ఞానంతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లాలన్న లక్ష్యంతో సీఎం చంద్రబాబు నాయుడు గారు క్వాంటం టెక్నాలజీ వంటి అత్యాధునిక రంగాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని తెలిపారు. ఈ నిర్ణయంతో యువతకు అత్యున్నత స్థాయి ఉపాధి అవకాశాలు, పరిశోధనకు విశాల అవకాశాలు లభిస్తాయని మంత్రి అన్నారు.

సాంకేతిక అభివృద్ధి, ఆవిష్కరణలు, పెట్టుబడుల ఆకర్షణలో అమరావతి కేంద్రంగా రాష్ట్రం ప్రపంచ పటంలో నిలిచేలా సీఎం చంద్రబాబు నాయుడు గారు చేస్తున్న కృషి ప్రశంసనీయమని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కొనియాడారు. కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న ఈ నిర్ణయాలు ఆంధ్రప్రదేశ్‌ను విజ్ఞాన, సాంకేతిక శక్తిగా తీర్చిదిద్దుతాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.



## కుటుంబానికి దూరంగా ఉంటూ ప్రజలకోసం పనిచేస్తున్నా..!

## రాష్ట్ర సమగ్రాభివృద్ధే లక్ష్యంగా...

# చంద్రబాబు అవిశ్రాంతంగా శ్రమిస్తున్నారు





వేగేశ్న నరేంద్రవర్మ
బాపట్ల ఎమ్మెల్యే

(చైతన్యరథం ప్రతినిధి - అమరావతి)

ఇరవై ఏళ్లుగా పసుపు జెండా ఎగరని బాపట్ల అసెంబ్లీ నియోజకవర్గం నుంచి గత ఎన్నికల్లో పోటీచేసి 27వేల పైచిలుకు మెజారిటీతో ఘనవిజయం సాధించారు వేగేశ్న నరేంద్రవర్మ. పిట్టలవానిపాలెంలో 1969లో పుట్టిన నరేంద్రవర్మ తండ్రి కృష్ణంరాజు వ్యాపారవేత్త. ఇంటర్మీడియట్ వరకు పిట్టలవానిపాలెంలో చదివిన వర్మ ఆ తర్వాత డిగ్రీ పూర్తిచేశారు. ఆక్వారంగంలో విజయవంతమైన వ్యాపారవేత్తగా ఉన్న నరేంద్రవర్మ... 2019 నుంచి చురుగ్గా పనిచేస్తూ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి బలమైన పునాదులు వేశారు. ఆంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధి విజనరీ లీడర్ చంద్రబాబుతోనే సాధ్యమని నమ్మి టిడిపిలో చేరాను. ఎన్నికలకు ముందు 9నెలలపాటు ఇల్లిల్లు తిరిగి సమస్యలు తెలుసుకున్నా, ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాక కుటుంబానికి సైతం దూరంగా ఉంటూ ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల పరిష్కారానికి అహర్నిశలు శ్రమిస్తున్నానని అంటున్న బాపట్ల ఎమ్మెల్యే వేగేశ్న నరేంద్రవర్మ అంతరంగం ఆయన మాటల్లోనే...!

### రాజకీయాల్లోకి ఎలా వచ్చారు?

తెలుగుదేశం పార్టీ నాలుగు దఫాలుగా బాపట్లలో ఓటమి పాలవుతుందనే బాధ నన్ను రాజకీయాల వైపు నడిపించింది. చంద్రబాబు గారి ఆశీస్సులతో తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా ఎన్నికలకు ముందు 9 నెలల పాటు ఇల్లిల్లు తిరిగాను. ప్రజల సమస్యలను అందరి కంటే ముందు గుర్తించి.. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నా. రాష్ట్రస్థాయిలో బాపట్ల నియోజకవర్గాన్ని అత్యుత్తమ స్థాయిలో నిలబెట్టేందుకు నారా లోకేష్ గారి నాయకత్వంలో శక్తివంచన లేకుండా పని చేస్తున్నాను. నా జెండా.. అజెండా ఒక్కటే నియోజకవర్గ అభివృద్ధి, కార్యకర్తల సంక్షేమం. బాపట్ల నియోజకవర్గంలోని ప్రతి తెలుగుదేశంపార్టీ కార్యకర్తకు అండగా ఉంటూ వారి బాగోగులు చూస్తున్నా.

### వైసిపి పాలనలో ఎలాంటి పరిస్థితి ఉండేది?

వైసిపి అయిదేళ్ల పాలనలో ప్రజలు ఎమర్జెన్సీకి మించిన పరిస్థితులు చూశారు. రాష్టంలో ప్రజల ఆస్తులతోపాటు ప్రాణాలకు కూడా రక్షణ లేకుండా పోయింది. రాజకీయ ప్రత్యర్థులే ఉండకూడదన్న కుట్రతో ప్రతిపక్షనేతలకు విచ్చలవిడిగా కేసులు బనాయించారు. నాటి ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ప్రశ్నించిన వారి గొంతునొక్కే ప్రయత్నం చేశారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో ప్రజల ఆస్తులను కొట్టేసే ప్రయత్నం చేశారు. పరిపాలనను గాలికొదిలేసి ల్యాండ్, శాండ్, వైన్, మైన్ కుంభకోణాల్లో వైసిపి నేతలు మునిగితేలారు. మహిళలు, బిసిలు, దళితులకు రక్షణలేకుండా పోయింది. ముఖ్యమంత్రి నుంచి ఎమ్మెల్యే వరకు అక్రమార్జనే ధ్యేయంగా పనిచేసి విచ్చలవిడి దోపిడీ పర్వానికి తెరలేపారు. కియా వంటి కంపెనీల ప్రతినిధులకు పాయింట్ బ్లాంక్ లో తుపాకీ పెట్టి బెదిరించారు. అనంతపురం జిల్లాలో కమిషన్ల కోసం జాకీ వంటి పరిశ్రమలను పారదోలారు. మూడుముక్కలాట ఆడి రాష్ట్రాన్ని 30ఏళ్లు వెనక్కినెట్టారు. వైసిపి అరాచకపాలనతో విసిగి వేసారిన ప్రజలు గత ఎన్నికల్లో 11సీట్లకు పరిమితం చేసి మూలన కూర్చోబెట్టారు. దారుణమైన ఓటమి చవిచూసినా వైసిపినేతల బుద్ధిమారలేదు. కూటమి ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేస్తూ కాలయాపన చేస్తున్నారు.



### బాపట్ల నియోజకవర్గ అభివృద్ధికి ఏంచేశారు?

వ్యవసాయం, అక్వా, విద్య, టూరిజంలో బాపట్లకు ప్రత్యేక స్థానం ఉంది. ఈ నాలుగింటిలోనూ బాపట్లను అగ్రగామిగా నిలబెట్టేందుకు నా వంతు ప్రయత్నం చేస్తున్నాను. టూరిజం అభివృద్ధికి బాపట్లలో



## లీడర్ వాయిస్

రాష్ట్రంలో మరెక్కడా లేని అవకాశాలు ఉన్నాయి. బాపట్లకు మెడికల్ కాలేజి తీసుకురావాలన్నది నా అకాంక్ష. ఇప్పటికే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారిని, వైద్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ గారిని పలుమార్లు కలిసి ఈ విషయమై విన్నవించాను. గత 18నెలల్లో నియోజకవర్గంలో రోడ్ల మరమ్మత్తులకు రూ.9.5 కోట్లు, మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి పనులకు రూ.7-8 కోట్లు, అర్ అండ్ బీ నుంచి దాదాపు రూ.20 కోట్లు తీసుకవచ్చాను. గత ఆరు నెలల్లో రోడ్ల మరమ్మత్తులు చాలా వరకు పూర్తయ్యాయి. నా మండలంలో నీటి సమస్యలను అధిగమించేందుకు 35 గ్రామాల్లోని ప్రతి ఇంటికి రూ.20లు విలువ చేసే వాటర్ క్యాన్ ను కేవలం రూ.5లకే అందజేస్తున్నాను. రవాణా ఛార్జీలు మాత్రమే వసూలు చేసి.. నీళ్లను ఉచితంగా అందిస్తున్నాను. అలాగే 216 ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు 1,10,000 పుస్తకాలను ఇస్తున్నాం. 120 చర్చిలు, 115 దేవాలయాలు, 15 మసీదుల్లో మౌలిక వసతుల కల్పన, మరమ్మత్తులకు రూ.లక్ష నుంచి రూ.10 లక్షల వరకు సాయం అందించాం. నియోజకవర్గ ప్రజల కోసం 50కి పైగా హెల్త్ క్యాంపులు, కంటి వైద్య శిబిరాలు ఏర్పాటుచేశా.

### టూరిజం అభివృద్ధికి తీసుకున్న చర్యలు ఏంటి?

బాపట్లకు ఉన్న ప్రకృతి సౌందర్యం, సాంస్కృతిక వైభవం, ఆధ్యాత్మిక వారసత్వం టూరిజం అభివృద్ధికి మూలస్తంభాలు. అందుకే పర్యాటకాన్ని కేవలం వినోద రంగంగా కాకుండా, ఒక గ్రోత్ ఇంజన్ గా అభివృద్ధి చేస్తున్నాం. ఈ దిశగా టూరిజానికి పారిశ్రామిక హోదా కల్పించాం. బాపట్లలో హెరిటేజ్, ఎకో, అడ్వెంచర్, వైల్డ్‌లైఫ్, బీచ్, టెంపుల్ టూరిజం సర్క్యూట్లను సమగ్రంగా అభివృద్ధి చేస్తున్నాం. సూర్యలంక బీచ్ అభివృద్ధికి స్వదేశ్ దర్శన్ 2.0 కింద రూ.127 కోట్ల నిధులు తీసుకొచ్చాం. దీంతోపాటు అరసవల్లి, అన్నవరం టెంపుల్ టౌన్ ప్రాజెక్ట్‌లకు ప్రసాద్ పథకం ద్వారా కేంద్ర సహకారం లభిస్తోంది. ఇదే కాకుండా, ప్రముఖ సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకుని కారవాన్స్, హౌస్‌బోట్స్, హెలీ టూరిజం, అమ్యూజ్‌మెంట్ పార్కులు, సీ ప్లేన్, క్రూయిజ్ టూరిజం, హోమ్ స్టేలు, ఎక్స్‌పీరియన్స్ సెంటర్లు వంటి మోడరన్ కాన్సెప్ట్స్ ప్రవేశపెడుతున్నాం. దీని వల్ల పర్యాటకులు పెరగడమే కాకుండా స్థానిక యువతకు ఉపాధి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు బలం చేకూరుతుంది.

హైదరాబాద్, విజయవాడలకు బాపట్ల బీచ్ దగ్గర్లోనే ఉంది. ప్రతి శని, ఆదివారాల్లో దాదాపుగా 20 వేల మంది బాపట్ల బీచ్‌కు వస్తున్నారు. అత్యధికంగా హైదరాబాద్ నుంచే పర్యాటకులు వస్తున్నారు.

రాబోయే రోజుల్లో 7స్టార్, ఆ పైస్థాయి హోటల్స్ మా ప్రాంతానికి వచ్చే అవకాశం ఉంది. దీనివల్ల రూ.60 కోట్ల నుంచి రూ.80 కోట్ల వరకు అదాయం పెరుగుతుంది. బాపట్ల టూరిజం అభివృద్ధి అంటే కేవలం మౌలిక సదుపాయాలు మాత్రమే కాదుఉపాధి, సంస్కృతి, ప్రకృతి పరిరక్షణతో కూడిన సమగ్ర అభివృద్ధే మా లక్ష్యం.

### చంద్రబాబు 4.0 పరిపాలన ఎలా ఉంది?

గత అయిదేళ్ల విధ్వంసం చూశాక బాబు గారి నాయకత్వం రాష్ట్రానికి అవసరమని నమ్మిన ప్రజలు కూటమికి ఘనవిజయం అందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాలుగోసారి ముఖ్యమంత్రి అయ్యాక రాష్ట్రం అభివృద్ధి దిశగా జెట్ స్పీడ్ తో ముందుకు సాగుతోంది. ఉమ్మడి రాష్ట్రం ఏ విధంగా అభివృద్ధి చెందిందో.. అదే విధంగా నవ్యాంధ్రప్రదేశ్ ను అభివృద్ధి చేయాలనే దృఢ సంకల్పంతో చంద్రబాబు పని చేస్తున్నారు. ప్రజారాజధాని అమరావతి నిర్మాణంతో 175 నియోజకవర్గాల్లో యువతకు ఉద్యోగాలు, ఉపాధి, సంపద సృష్టించడమే లక్ష్యంగా పని చేస్తున్నారు. ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ.. తెలుగుదేశం పార్టీ లక్ష్యం.. దాంట్లో మేమందరం పని చేస్తున్నాం. చంద్రబాబు ఆలోచనలను ముందుకు తీసుకెళ్లేందుకు యువనేత లోకేష్ అహరహం కృషిచేస్తున్నారు. యువగళం పాదయాత్రతో లోకేష్ ప్రజల కష్టాలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. యువగళం పాదయాత్ర తర్వాత లోకేష్ లో ఎంతో పరిణితి కన్పిస్తోంది. ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రిగా చరిత్రలో ఇదివరకెన్నడూ చూడని భారీ పెట్టుబడులను రాష్ట్రానికి రప్పిస్తున్నారు. చంద్రబాబు బ్రాండ్ ఇమేజ్, యువనేత లోకేష్ అద్భుతమైన పనితీరు కారణంగా రాష్ట్రానికి పెట్టుబడులు వెల్లువలా వస్తున్నాయి.





# త్వరలో రుషికొండ ప్యాలెస్‌పై తుది నిర్ణయం

**- ప్రజలకు ఉపయోగపడేలా వినియోగిస్తాం**

**- హాస్పిటాలిటీ ఇండస్ట్రీకి ఇచ్చే విషయమై చర్చించాం**

**- మంత్రులు పయ్యావుల కేశవ్, కందుల దుర్గేష్**

**- 28న మరోసారి భేటీ..కేబినెట్ దృష్టికి ప్రతిపాదనలు**



అమరావతి(చైతన్యరథం): రాష్ట్ర ప్రభుత్వంపై భారం పడకుం డా ప్రజా ప్రయోజనాలకు అనుగుణంగా, ప్రభుత్వానికి ఆదాయం సమకూరేలా విశాఖలోని రుషికొండ ప్యాలెస్‌ను వినియోగించాలని భావిస్తున్నట్లు మంత్రులు పయ్యావుల కేశవ్, కందుల దుర్గేష్ తెలిపారు. రుషికొండ ప్యాలెస్‌ను ఎలా వినియోగించాలన్న అంశం పై ప్రభుత్వం ఏర్పాటు చేసిన సబ్ కమిటీ 3 భేటీ బుధవారం సచివాలయం రెండో బ్లాక్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగింది. సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి వర్చువల్‌గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పర్యాటక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్, ఏపీటీఏ సీఈవో, ఏపీటీడీసీ ఎండీ ఆమ్రపాలి కాట, పర్యాటక శాఖ అధికారులు శ్రీనివాస్, ఈశ్వర య్యలు రుషికొండ ప్యాలెస్‌కు సంబంధించిన వివరాలు కమిటీకి వివరించారు. సుదీర్ఘ చర్చల అనంతరం ప్యాలెస్ వినియోగంపై వచ్చిన పలు ప్రతిపాదనలను చర్చించామని, తాజ్, లీలా ప్యాలెస్, అట్మాస్ కోర్, ఫెమా సంస్థలు ముందుకొచ్చినట్లు మంత్రులు తెలిపారు. ప్రస్తుతం ఉన్న రుషికొండ భవనాలు హోటళ్లకు పూర్తి అనుకూలంగా లేవని తెలిపారు. ప్యాలెస్‌లపై అదనంగా భవంతు లు నిర్మిస్తే బాగుంటుందనే అభిప్రాయాలు వచ్చినట్లు మంత్రులు పేర్కొన్నారు. ఈ ప్రతిపాదనలపై మరోసారి ఈనెల 28న ఆన్‌లైన్ జీవోఎం మీటింగ్‌లో చర్చిస్తామన్నారు. ఆ సమావేశంలో వచ్చే తుది ప్రతిపాదనలను రాష్ట్ర కేబినెట్ ఆమోదం కోసం పంపనున్నా మన్నారు. అంతిమంగా హాస్పిటాలిటీ వైపు మొగ్గు చూపుతూ వయబుల్ మోడ్‌లో ముందుకు వెళ్లాలని నిర్ణయించినట్లు సబ్ కమిటీ పేర్కొంది. బీచ్ ఫ్రంట్ వినియోగంలో అంతర్జాతీయ ప్రమా ణాలను పాటిస్తూ మాల్దీవులు, పుదుచ్చేరి తరహా విధానాలను అనుసరిస్తే బాగుంటుందని చర్చించామని తెలిపారు. గత ప్రభు త్వం నిర్ణయాల వల్ల పర్యాటక శాఖకు భారీ నష్టం వాటిల్లిందని మండిపడ్డారు.

**ప్రజలకు అందుబాటులో రెండు బ్లాక్‌లు**

మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ రుషికొండ ప్యాలెస్‌ను హాస్పిటాలిటీ ఇండస్ట్రీకి ఇస్తే బాగుంటుందని భావిస్తున్నట్లు తెలి పారు. కానీ కొంతమంది రుషికొండ కింద ఉన్న 9 ఎకరాలు హోటల్స్ కోసం అదనంగా అడిగారని తెలిపారు. సీఆర్ జెడ్ నిబంధనల ప్రకారం 7 ఎకరాల్లో ఎలాంటి నిర్మాణం చేయకూడ దని తెలిసిందన్నారు. మిగిలిన 2 ఎకరాలను ఎలా వినియోగిస్తే బాగుంటుందో చర్చించామన్నారు. రుషికొండ ప్యాలెస్‌లోని చివరి రెండు బ్లాక్‌లు ప్రజలకు ఆర్ట్ గ్యాలరీ, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ కోసం, ఇతర అవసరాల కోసం ఉంచుతామని తెలి పారు. గత ప్రభుత్వ నిర్ణయం వల్ల ప్రజాధనం వృధా అయిం దన్నారు. ఇవాళ జరిగిన భేటీలో పర్యాటక శాఖ భూములపై సమగ్ర సర్వే నిర్వహించాలని ఆదేశించామని నివేదిక వచ్చిన అనంతరం తదుపరి భేటీలో నిర్ణయం తీసుకుంటామన్నారు. రుషికొండ ప్యాలెస్ వైట్ ఎలిఫెంట్‌లా మారిందని విమర్శించారు.

**ప్రజలకు ఉపయోగపడేలా..ఆదాయం వచ్చేలా..**

మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ రుషికొండ ప్యాలెస్‌ను వినియోగంలోకి తీసుకురావాలనే ఉద్దేశంతో మూడవ మంత్రివర్గ ఉపసంఘ భేటీ జరిగిందన్నారు. ప్రస్తుతం రుషికొండ ప్యాలెస్‌పై తలబద్దలు కొట్టుకోవడానికి గత ప్రభుత్వ దుర్మార్గం కారణమైం దన్నారు. పర్యాటక శాఖకు ఏటా రూ.7 కోట్ల అత్యధిక ఆదా యాన్ని తెచ్చే రిసార్ట్స్ స్థానంలో భవనాలు కూల్చి ప్యాలెస్ కట్టారని తద్వారా ఆదాయం కోల్పోగా ప్రతి నెలా రూ.25 లక్షల నిర్వహణ భారం పర్యాటక శాఖపై పడిందన్నారు. అందుబాటులో ఉన్న ల్యాండ్‌లోనే ప్రభుత్వానికి ఆదాయం వచ్చేలా, ప్రజలకు సందర్శ నార్థం ఉపయోగపడేలా చర్యలు తీసుకుంటామని వివరించారు. సముద్రం ఆటుపోటుల వల్ల రుషికొండ కింద ఉన్న 9 ఎకరాల్లో 2 ఎకరాలు మాత్రమే అందుబాటులోకి వస్తుందని తెలిపారు. 9 ఎకరాలు ఉందని ముందుకొచ్చిన ఇన్వెస్టర్లకు ప్రత్యామ్నాయం చూపించాల్సి ఉందన్నారు. సీఆర్ జెడ్ నిబంధనలను పరిశీలించిన అనంతరం కొండపై 60వేల చదరపు అడుగుల్లో నిర్మాణానికి అను కూలంగా ఉందని తెలిసిందన్నారు. దాన్ని ఎలా వినియోగించాలనే అంశంపై పలు సంస్థలు ముందుకు వచ్చినప్పటికీ వయబుల్ ప్రాజెక్టుపైనే తాము దృష్టి సారించామన్నారు. ప్రధానంగా సంబం ధిత స్థలంలో రూమ్స్ నిర్మించి హాస్పిటాలిటీకి వినియోగిస్తే బాగుం టుందని తాము భావిస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే రుషికొండ ప్యాలెస్‌ను ఎలా వినియోగించుకోవాలన్న దానిపై తుది నిర?యం తీసుకుంటామని వెల్లడించారు.

## గిరిజన ప్రాంత ఆసుపత్రులకు డ్రోన్లతో మందులు

**- పాడేరు కేంద్రంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు**

**- ప్రైవేట్ సంస్థతో వైద్య ఆరోగ్య శాఖ ఒప్పందం**

**- వచ్చే నెలాఖరు నుంచి సేవలు ప్రారంభం**



అమరావతి (చైతన్యరథం): మారుమూల గిరిజన ప్రాంతాలకు అత్యవసర వైద్య సేవలను చేరువ చేసే లక్ష్యంతో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ "రెడ్ వింగ్" సంస్థతో కీలక ఒప్పందాన్ని కుదుర్చు కుంది. అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు కేంద్రంగా దూర ప్రాంతాల్లోని ఆసుపత్రులకు డ్రోన్ల ద్వారా మందులు, బ్లడ్ యూనిట్స్ పంపిణీ చేసేందుకు వీలుగా ఈ ఒప్పందం జరిగింది. ఇప్పటికే అరుణాచల్ ప్రదేశ్‌లో విజయవంతంగా సేవలు అంది స్తున్న సదరు సంస్థ, రాష్ట్రంలో 'ప్రూఫ్ ఆఫ్ కాన్సెప్ట్' కింద మొదటి 6-7 నెలల పాటు ఉచితంగా సేవలు అందించడానికి అంగీక రించింది. ఈ ఒప్పందం రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ వీరపాండ్యన్, సదరు సంస్థ ప్రతినిధి కుందన్ మాదిరెడ్డి మధ్య కుదిరినట్లు వైద్య ఆరోగ్య శాఖ ఓ ప్రకటనలో తెలిపింది.

**పాడేరు కేంద్రంగా కార్యకలాపాలు**

పాడేరును ప్రధాన కేంద్రం (హబ్)గా చేసుకుని, 60 నుంచి 80 కిలోమీటర్ల పరిధిలోని ప్రాథమిక, సామాజిక ఆరోగ్య కేంద్రాలకు డ్రోన్ సేవలు అందుతాయి. ఈ డ్రోన్లలో మందులు మరియు వ్యాక్సిన్లు పాడవకుండా ఉండేలా కోల్డ్ చైన్ సదుపాయం కూడా ఉంటుంది. ఒక్కో డ్రోన్ సుమారు 2 కిలోల బరువును మోసుకెళ్ళే సామర్థ్యంతో పనిచేస్తుంది. ఈ డ్రోన్లు కేవలం మందులు తీసుకెళ్లడమే కాకుండా, తిరిగి వచ్చేటప్పుడు రోగుల నుంచి సేకరించిన రక్త, మల, మూత్ర నమూనాలను పరీక్షల నిమిత్తం ల్యాబ్‌లకు తీసుకొస్తాయి. వచ్చే నెలాఖరు నుంచి ఈ సేవలు ప్రారంభమవుతాయని కమిషనర్ వీరపాండ్యన్ తెలిపారు.

**త్వరలో కేజీహెచ్ నుంచి పాడేరుకు...**

గిరిజన కొండ ప్రాంతాల్లో రోడ్డు మార్గాల ద్వారా మందులు పంపడం సమయంతో కూడుకున్న పని. అత్యవసర సమయాల్లో ప్రాణాలను కాపాడటమే లక్ష్యంగా డ్రోన్ల వినియోగంపై కూటమి ప్రభుత్తం దృష్టి పెట్టింది. భవిష్యత్తులో ఈ సేవలను విశాఖ కేజీహెచ్ నుంచి పాడేరుకు మందుల రవాణాకు కూడా విస్తరింప చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.

## వైకుంఠ ఏకాదశికి పటిష్ట బందోబస్తు

**- దర్శనంలో సామాన్యులకు పెద్దపీట**

**- తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్**



తిరుపతి(చైతన్యరథం): వైకుంఠ ఏకాదశి దర్శనం కల్పిం చడంలో సామాన్య భక్తులకు పెద్ద పీట వేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్ తెలిపారు. బుధవారం వైకుంఠ ఏకాదశిలో భాగంగా తీసుకున్న భద్రతా ఏర్పాట్లపై జిల్లా ఎస్పీతో విలేకరుల సమావేశం నిర్వహించారు. డిసెంబరు 30 నుంచి జనవరి 8 వరకు 10 రోజుల పాటు వైకుంఠ ఏకాదశి ఉత్సవాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా భక్తులందరికీ వైకుంఠ ద్వార దర్శనం సక్రమంగా కల్పించేందుకు టీటీడీతో పాటు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తిచేసిందని చెప్పారు. టీటీడీ ప్రవేశపెట్టిన ఈ లింక్ పోర్టల్ ద్వారా దేశవ్యాప్తంగా సుమారు 25 లక్షల మంది భక్తులు దర్శన టికెట్లు పొందినట్లు చెప్పారు. పది రోజుల దర్శనాల్లో సుమారు 90 శాతం సామాన్య భక్తులకు అవకాశం కల్పించామని, వీఐపీ మరియు వీవీఐపీ దర్శనాలకు 10 శాతం కన్నా తక్కువగా మాత్రమే అవకాశం ఇచ్చామని తెలిపారు.

## త్వరలోనే సినిమా టికెట్ రేట్లపై నిర్ణయం

**- ప్రేక్షకులపై భారం పడకుండా సమతుల్యత**

**- సినీ పరిశ్రమకు మేలు జరిగేలా జీవో**

**- డిస్ట్రిబ్యూటర్లు, నిర్మాతలతో త్వరలో సమావేశం**

**- పర్యాటక, సినిమాటోగ్రఫీ మంత్రి దుర్గేష్**



అమరావతి(చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లో సినిమా టికెట్ ధరల విషయంలో నెలకొన్న గందరగోళానికి తెరదించుతూ, అన్ని సినిమాలకు వర్తించేలా ఒకే సమగ్ర జీవోను తీసుకురావాలని భావిస్తున్నట్లు సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. బుధవారం సచివాలయంలో జరిగిన సినిమా టికెట్ ధరల హేతుబద్ధీకరణ కమిటీ సమీక్షా సమావేశం అనంతరం మంత్రి దుర్గేష్ మీడియాతో మాట్లాడారు. ప్రతి సినిమా బడ్జెట్‌ను బట్టి విడివిడిగా జీవోలు ఇచ్చే పద్ధతికి స్వస్తి పలికి, ఒకే విధానం కింద టికెట్ ధరలు ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. సినిమా పరిశ్రమ మనుగడ సాగించడంతో పాటు, సామాన్య ప్రేక్షకుడిపై భారం పడకుండా సమతుల్యత పాటిస్తామని, నిర్మాతలు, డిస్ట్రి బ్యూటర్లు, ఎగ్జిబిటర్ల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని సినీ పరిశ్రమకు మేలు జరిగేలా నిర్ణయం తీసుకుంటామన్నారు. పెద్ద బడ్జెట్ సినిమా, ఆర్టిస్టుల రెమ్యూనరేషన్‌పై చర్చించి ఒక నిర్ణయానికి వస్తామని తెలిపారు. అన్నింటికీ కేటగిరీ ప్రకారం సమానంగా టికెట్ల ధరలు పెంచే విధానం పరిశీలిస్తున్నామన్నారు. త్వరలోనే డిస్ట్రిబ్యూటర్లు, నిర్మాతలతో సమావేశం నిర్వహిస్తామని పేర్కొన్నారు. సినీ పరిశ్రమ సమస్యలు కూడా విని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. తెలుగు సినిమా పాన్ ఇండియా దాటి పాన్ వరల్డ్ అయిందని అన్నారు. పాన్ ఇండియా సినిమా వల్ల నిర్మాతలకు బడ్జెట్ విపరీతంగా పెరుగుతోందన్నారు. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకొని ఏపీలో సినిమా టికెట్ల రేట్ల హేతుబద్ధీకరణపై ఫైనాన్స్ డిపార్ట్ మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ, ఐ అండ్ పీఆర్ డైరెక్టర్, ఏపీ ఎస్ ఎఫ్ టీవీ మరియు టీడీసీ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్, లా డిపార్ట్‌మెంట్ సెక్రటరీ, తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ సెక్రటరీ అధ్యక్షతన ఏర్పాటైన కమిటీ సమీక్షా సమావేశం ఇవాళ జరిగిందన్నారు. మల్టీప్లెక్స్‌లు, సింగిల్ స్క్రీన్ల టికెట్ ధరల హేతు బద్ధీకరణపై, హై బడ్జెట్ సినిమా టికెట్ల పెంపునకు అనుసరిం చాల్సిన విధానాలపై కమిటీ చర్చించిందన్నారు. సమగ్రంగా చర్చించిన అనంతరం కమిటీ ప్రభుత్వానికి సిఫారసులు చేస్తుందని వెల్లడించారు. ఇప్పటివరకు పాత జీవో ప్రకారం హోం శాఖ ద్వారా సినిమా టికెట్ రేట్లు పెంచుతున్నామని, ప్రస్తుతంలో బడ్జెట్, హై బడ్జెట్ సినిమాలకు ఎంత ధర ఉండాలనే అంశంపై కమిటీ చర్చిస్తోందన్నారు. ఎంత శాతం ఏపీలో చిత్రీకరణ జరపా లన్న అంశంపై నిబంధనలు నిర్ణయిస్తామన్నారు. షూటింగ్‌లతో పాటు పర్యాటక ప్రదేశాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా నిర్ణయాలు ఉంటాయని తెలిపారు. ఒక విధానపరమైన నిర్ణయం తీసుకున్న తర్వాత త్వరలోనే కొత్త జీవో జారీ చేస్తామన్నారు. అందరి అభిప్రాయాలను తీసుకున్న తర్వాత నిర్మాతలకు ప్రభుత్వం అండగా ఉండేలా కమిటీ నిర్ణయం తీసుకుంటుందన్నారు. ఇండియాలో ఏపీని చలనచిత్ర నిర్మాణానికి ప్రధాన గమ్యస్థానంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. చలనచిత్ర, టెలివిజన్ పరిశ్రమ వృద్ధిని ప్రోత్సహిస్తామని వివరించారు. అంతకుముందు కమిటీ సభ్యులు దర్శకులు జాస్తి ధర్మతేజ, డిస్ట్రిబ్యూటర్ నక్కలపూడి సాయిబాబు, ఫిల్మ్ ప్రొడ్యూసర్ కూచిబట్ల వివేక్, ఎగ్జిబిటర్ లు సోంపల్లి శివ ప్రసాద్, అలంకార్ ప్రసాద్ తదితరులు మంత్రి దుర్గేష్‌తో పేషీలో భేటీ అయి తమ అభిప్రాయాలను వెల్లడించారు.

# పాస్టర్లకు రూ.51 కోట్ల బకాయిలు చెల్లించాం

**కుల, మతాలకు అతీతంగా అర్హులకు పథకాలు - సెమీక్రిస్మస్ వేడుకల్లో మంత్రి గొట్టిపాటి రవికుమార్**

అద్దంకి (చైతన్యరథం): ఏసుక్రీస్తు అనుసరించిన మార్గం అందరికీ అనుసరణీయమని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పష్టం చేశారు. అద్దంకి నియోజకవర్గం స్థాయిలో బుధవా రం జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో మంత్రి పాల్గొన్నారు. క్రిస్మస్ కేక్‌ను కట్ చేసి శు భాకాంక్షలు తెలిపారు. అద్దంకి నియోజకవర్గ పరిధిలోని పాస్టర్లకు నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ క్రైస్తవుల సంక్షేమానికి సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

కూటమి ప్రభుత్వం కొలువుదీరగానే పాస్టర్లకు చెల్లించాల్సిన రూ.51 కోట్ల గౌరవ వేతన బకాయిలను వెంటనే విడుదల చేసి లబ్ధిదారులకు అందించినట్లు ఆయన గుర్తు చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో మొదటిసారిగా క్రైస్తవులకు గౌరవ వేతనాన్ని అందించిన ఘనత టీడీపీకే దక్కుతుందన్నారు. కులమతాలకు అతీతంగా అర్హులైన ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలను అందిస్తు న్నామని పేర్కొన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఓటేసిన వాళ్లను ఒకలా, వేయని వాళ్లను మరోలా కూటమి ప్రభుత్వం చూడటం లేదన్నారు. కుల, మతాల మధ్య చిచ్చు పెట్టి లబ్ధి పొందే కార్యక్ర మాలకు సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం వ్యతిరేకమని వెల్లడించారు. ఎన్నికల తరువాత రాష్ట్రంలోని అంద రినీ ఒకే దృష్టితో చూస్తున్నామని తెలిపారు. ప్రశాంత వాతావర ణంలో సంక్షేమాన్ని అందించడమే తమ లక్ష్యమని చెప్పారు. క్రైస్తవులు, హిందువులు, ముస్లింలు అనే భేదం లేకుండా కూటమి ప్రభుత్వం సమానంగా చూస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున క్రైస్తవులు, కూటమి నేతలు పాల్గొన్నారు.



## వినియోగదారుల హక్కులపై అవగాహన ఉండాలి

**బిస్ కేర్ యాప్ ఫిర్యాదులు చేయొచ్చు - ఈ-జాగృతి పోర్టల్‌లో కేసు స్టేటస్ చూడొచ్చు - పౌరసరఫరాల సంస్థ ఎండీ ఢిల్లీ రావు**

విజయవాడ(చైతన్యరథం): వినియోగదారులు తమ హక్కులపై అవగాహన కలిగి ఉండటంతో పాటు డిజిటల్ లావాదేవీలపై అప్రమత్తంగా ఉండాలని పౌరసరఫరాల సంస్థ వైస్ చైర్మన్, మేనే జింగ్ డైరెక్టర్ ఎస్.ఢిల్లీ రావు తెలిపారు. జాతీయ వినియోగ దారుల దినోత్సవం-2025 సంద ర్భంగా తుమ్మలపల్లి కళా క్షేత్రంలో బుధవారం రాష్ట్ర స్థాయి వేడుకలను డిజిటల్ న్యాయపాలన ద్వారా సమర్థ సత్వర పరిష్కారం అనే థీమ్‌తో ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్యఅతిథిగా ఢిల్లీ రావు పాల్గొని మాట్లాడారు. ప్రముఖ తత్వవేత్త సోక్రటీస్ పేర్కొన్న విధంగా ప్రశ్నించే తత్వాన్ని ప్రతి వినియోగదారుడు కల్గి ఉండాలన్నారు. వినియోగదారుల కోర్టుల తీర్పులు వేగంగా, సమర్థవంతంగా వెలువడటంలో డిజిటల్ పద్ధతుల ప్రాముఖ్యతను వివరించారు. పెరుగుతున్న సాంకేతికతతో పాటు వినియోగదారు లకు ఇబ్బందులు కూడా ఏర్పడుతు న్నాయన్నారు. 1986 వినియోగ దారుల హక్కుల రక్షణ చట్టానికి, 2019 నాటి వినియోగదారుల హక్కుల రక్షణ చట్టానికి మధ్య ఉన్న వ్యత్యాసాలను వివరించారు.



ముఖ్యంగా ఈ-కామర్స్ ఆన్ లైన్, సైబర్ మోసాల నేపథ్యంలో వినియోగ దారులు మరింత అప్ర మత్తంగా ఉండాలన్నారు. గతంలో ఎక్కడైతే వస్తువు కొనుగోలు చేస్తామో ఆ కోర్టులోనే కేసు వేయాల్సి ఉండేదని ప్రస్తుత కొత్త చట్టం ప్రకారం వినియో గదారుడు ఎక్కడ నివసిస్తుంటే అక్కడి నుండే ఆన్‌లైన్‌లో కేసు ఫైల్ చేసుకునే సౌకర్యం ఏర్పడిందన్నారు. కోర్టు విచా రణలకు స్వయంగా హాజరు కావా ల్సిన అవసరం లేకుం డా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరు కావచ్చున న్నారు. బిస్ కేర్ యాప్ ద్వారా హాల్ మార్క్, క్వాలిటీ కంట్రోల్ వంటి అంశాలపై ఈ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఈ-జాగృతి యాప్ ద్వారా కేసు ప్రస్తుత స్థితి, ట్రాకింగ్, ఆన్‌లైన్‌లో ఫీజుల చెల్లింపు తదితం మైనవి ట్రాక్ చేయడానికి ఉపయోగ పడుతుందన్నారు. కొత్త చట్టం ప్రకారం, జిల్లా కోర్టులో పరిహారం ఎంతైనా అడగవ చ్చు కానీ ఆ వస్తువు లేదా సేవ కోసం చెల్లించిన విలువ (కన్సిడరేషన్) 50 లక్షల లోపు ఉండాలన్నారు. వ్యక్తిగత అవసరాల కోసం వస్తువులను కొనేవారు మాత్రమే వినియోగదారులు అవుతార న్నారు. వ్యాపార లావాదేవీల కోసం వస్తువులు కొనే వారు ఈ చట్టం పరిధిలోకి రారన్నారు. ఫిర్యాదు చేసిన 21 రోజుల్లోపు సీసీ (కన్స్యూమర్ కంప్లైంట్) నెంబర్ ఇవ్వకపోతే, అది ఆమోదించబడి నట్లుగా పరిగణించబ డుతుందని తెలిపారు. పౌర సరఫరాల సంస్థ సంచాలకులు ఆర్.గోవిందరావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా బంగారు దుకాణాల్లో ఒక మిల్లీగ్రామ్ స్కేల్ ఖచ్చిత త్వాన్ని అమలు చేయడం ఒక గొప్ప విజయమని, దీన్ని దేశవ్యా ప్తంగా అమలు చేస్తున్నారన్నారు. అనంతరం వినియోగదారుల హక్కులపై అవగాహన కల్పించే పోస్టర్‌ను ఆవిష్కరించారు.

## జనవరి 10నుంచి ఫ్లెమింగో ఫెస్టివల్

**- ముఖ్యఅతిథిగా సీఎం చంద్రబాబు**
**- విన్నూతంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలి**
**- తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ ఆదేశం**

తిరుపతి (చైతన్యరథం): ఫ్లెమింగో ఫెస్టివల్ 2026 వేడుకలు విన్నూతంగా అందరిని ఆకర్షించేలా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్ తెలిపారు. బుధవారం సాయంత్రం స్థానిక కల్లెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఫ్లెమింగో ఫెస్టివల్ నిర్వహణపై కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్, జూ క్యూరేటర్ సెల్వం, జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువంశీ, డీఆర్వో నరసింహులు, సూళ్లూరుపేట ఆర్డీవో కిరణ్మయి, పర్యాటక శాఖ రీజనల్ డైరెక్టర్ రమణప్రసాద్, డీఎస్పీలతో కలిసి సమీక్ష నిర్వహిం చారు. కలెక్టర్ మాట్లాడుతూ జనవరి 10, 11 తేదీలలో ఫ్లెమింగో ఫెస్టివల్ వేడుకలను విన్నూతంగా నిర్వహించాలని తెలిపారు. ఈ ఫెస్టివల్ నిర్వహణపై ప్రత్యేక ఫ్లెమింగ్ ఫెస్టివల్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. పులికాట్ నేలపట్టు, బివి పాళ్యం, అటకానితిప్ప, ఇరక్కం ఐలాండ్, ఉబ్బలమడుగు, పెరియ పాల్యం తదితర ప్రాంతాల్లో ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలి పారు. సూళ్లూరుపేట ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ముఖ్య వేదిక ఉంటుందని, వివిధ స్టాల్స్, సాంస్కృతిక




కార్యక్రమాల ఏర్పా టు ఉంటుందని తెలిపారు. ఫ్లెమింగో ఫెస్టివల్‌కు ముఖ్యమంత్రి హాజరుకానున్నారని అందుకు తగ్గ ఏర్పాట్లు చేపట్టాలని తెలిపా రు. బీవీ పాలెంలో బోటింగ్ ఏర్పాటుతో పాటు లైఫ్ జాకెట్ అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు. ఈ పర్యాటక ప్రాంతాలలో రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేసుకోవాలని, అటకాని తిప్ప పర్యాటక ప్రాంతం వద్ద వ్యూ పాయింట్స్ ఉండేలా చూసు కోవాలని తెలిపారు. పిల్లలు ఈవెంట్స్‌ను తిలకించేందుకు వీలుగా ప్రత్యేక స్లాట్స్‌ను ప్రణాళికాబద్ధంగా రెడీ చేసుకుని ఫెస్టివల్‌ను పిల్లలు తిలకించేలా చూసుకోవాలని తెలిపారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మెయిన్ వేదిక వద్ద క్లౌడ్ మేనేజ్మెంట్ నియంత్రణలో పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపారు. ఫ్లెమింగ్ ఫెస్టివల్ నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగ కుండా ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పర్యాటక, సాంస్కృతిక అధికారి ఎం.జనార్ధన్ రెడ్డి, ఏపీటీడీసీ ఈఈ సుబ్రమణ్యం, సంబంధిత జిల్లా అధికారు లు, పర్యాటక శాఖ సిబ్బంది, ఈవెంట్ ఆర్గనైజర్లు పాల్గొన్నారు.

# దేవుడి ఆస్తులనూ జగన్ వదల్లేదు

- **భక్తుల మనోభావాలను గాయపరిచారు**
- **గోవిందరాజ ఆలయంలోనూ అక్రమాలు**
- **తాపడం పేరుతో బంగారం తీశారు**
- **ఎంత వినియోగించారో స్పష్టత లేదు**
- **అవకతవకలపై నిష్పక్షపాత దర్యాప్తు జరగాలి**
- **టీడీపీ అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్**



మంగళగిరి(చైతన్యరథం): గత ప్రభుత్వ హయాంలో దోపిడీ లు, కబ్జాలే కాకుండా దేవుడి ఆస్తులను కూడా జగన్‌రెడ్డి వదల్లేదని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ మండిపడ్డారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన తిరుమల తిరుప తి దేవస్థానం, అనుబంధ దేవాలయాలపై 2019 నుంచి 2024 మధ్య జరిగిన పరిణామాలను పరిశీలిస్తే అనేక అనుమానాలు, వాస్తవాలు వెలుగులోకి వస్తున్నాయన్నారు. అప్పటి పాలక వ్యవస్థ లో కీలక బాధ్యతల్లో ఉన్న వ్యక్తుల పాత్రపై ప్రజల్లో తీవ్రమైన ఆగ్రహం వ్యక్తమవుతోంది. కోట్లాది మంది హిందూ భక్తుల మనో భావాలను గాయపరిచేలా ఘటనలు జరిగాయి. పరకామణి అం శం, కల్తీ నెయ్యి వ్యవహారం, పట్టు వస్త్రాల కొనుగోళ్లలో అవక తవకలపై వచ్చినవన్నీ ఇంకా ప్రజల జ్ఞాపకాల్లో ఉన్నాయి. అవి పూర్తిగా మర్చిపోకముందే ఇప్పుడు మరో తీవ్రమైన అంశం చర్చకు వచ్చింది. తిరుపతిలో అత్యంత పురాతనమైన గోవిందరాజ స్వామి దేవాలయం గురించి మాట్లాడుకుంటే ఇది కేవలం ఒక ఆలయం కాదు. చరిత్ర ప్రకారం సుమారు 900 సంవత్సరాల క్రితం రామానుజాచార్యులు స్థాపించిన దేవాలయం..అది ఏర్పడిన తర్వాతే తిరుపతి ఒక పట్టణంగా ఎదిగింది. వెంకటేశ్వర స్వామి వారికి సోదరుడిగా భక్తులు కొలిచే గోవిందరాజ స్వామి ఆలయం కోట్లాది మంది హిందువుల ఆరాధనకు కేంద్రం. అటువంటి చారిత్రాత్మక ఆలయంపై కూడా వివాదాస్పద నిర్ణయాలు తీసుకున్నారు. బంగారు తాపడం పేరుతో టీటీడీ ట్రెజరీ నుంచి భారీగా బంగారం డ్రా చేయడం, అందులో పూర్తిగా వినియోగిం చకపోవడం వంటి అంశాలపై స్పష్టత లేదని హిందూ సంఘాలు, భక్తులు ప్రశ్నిస్తున్నారు. నిజంగా ఎంత బంగారం వినియోగించా రు? మిగిలిన బంగారం పరిస్థితి ఏమిటి అన్న ప్రశ్నలకు ఇప్పటికీ సమాధానం రాలేదు. ఇదే సమయంలో గోవిందరాజ స్వామి ఆలయ గోపురంపై ఉన్న సుమారు 30 పురాతన విగ్రహాల అంశం మరింత సంచలనం రేపుతోంది. దేవేంద్రుడు, యముడు, కుబేరు డు, వరుణుడు, గరుడు, నరసింహ స్వామి, వరాహ స్వామి వంటి విగ్రహాలు గతంలో ఉన్నాయని ఫొటోలు ఉన్నాయి. కానీ పునర్ని ర్మాణం అనంతరం అవి కనిపించడం లేదని ఆరోపణలు వస్తు న్నాయి. అవి ఎక్కడికి వెళ్లాయి? తొలగించారా? ధ్వంసమయ్యాయా? అన్న ప్రశ్నలకు ఇప్పటికీ స్పష్టమైన సమాధానం లేదన్నారు. ఈ అంశంపై 2023లోనే తిరుక్షేత్రాల రక్షణ సమితి వంటి హిందూ సంస్థలు అప్పటి అధికారులకు ఫిర్యాదులు చేశా రు. ఆలయ నిర్మాణంలో ఆగమ శాస్త్ర విరుద్ధంగా వ్యవహరిస్తు న్నారని, విగ్రహాలకు నష్టం జరుగుతోందని అప్పుడే హెచ్చరించా రని ఆరోపణలు వచ్చాయి. అయినా ఆ ఫిర్యాదులను పట్టించు కోలేదనే భావన ప్రజల్లో బలంగా ఉంది. ఇంకో కీలక అంశం ఏమిటంటే బంగారంతో పాటు వేల కిలోల కాపర్ కూడా ట్రెజరీ నుంచి డ్రా చేయబడిందని పత్రికలలో కథనాలు వచ్చాయి. ఆ కాపర్ ఎంత వాడారు? ఎంత మిగిలింది? దాని లెక్కలు ఎక్కడ ఉన్నాయి? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఆలయాల పనుల్లో నిబంధనల ప్రకారం ఫొటోలు, వీడియోలు తీసి భద్రపర చాల్సి ఉంటే అవి అప్పుడు ఎందుకు ప్రజలకు చూపడం లేదన్న ప్రశ్న కూడా తలెత్తుతోంది. ఈ మొత్తం వ్యవహారం చూస్తే ఇది కేవలం ఒక నిర్మాణ పనుల వివాదం కాదు. ఇది దేవాలయాల పరిరక్షణ, భక్తుల విశ్వాసం, పాలకుల బాధ్యతకు సంబంధించిన అంశంగా మారింది. అప్పటి పాలకులు, అధికారులు ఈ ఆరోపణలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందనే అభిప్రాయం ప్రజల్లో వ్యక్తమవుతోంది. ఇప్పుడు పాలన మారింది.. ప్రభుత్వాలు మారితే పాత ఫిర్యాదులు, పాత ఫైళ్లు తెరుచుకోవడం సహజం. ఒకప్పుడు బయటకు రాని విషయాలు ఇప్పుడు ఆధారాలతో బయటకు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో గోవిందరాజ స్వామి దేవాలయం సహా తిరుక్షేత్రాలపై జరిగిన వ్యవహారాలపై సమగ్ర, నిష్పక్షపాత దర్యాప్తు జరగాలని కోట్లాది మంది హిందూ భక్తులు కోరుకుంటున్నారు. నిజంగా తప్పులు జరిగి ఉంటే ఎవరు చేసినా బాధ్యత వహించాల్సిందే. దేవాలయాలు రాజకీయ ప్రయోగాలకు వేదికలు కావని స్పష్టం చేశారు.

# జాతీయ సీనియర్ బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభించిన హోంమంత్రి అనిత

***- పాల్గొన్న 500 మంది క్రీడాకారులు***

విజయవాడ (చైతన్యరథం): బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో నగరంలోని చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియంలో 87వ జాతీయస్థాయి సీనియర్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీలు బుధవారం ప్రారంభమయ్యాయి. ముఖ్య అతిథిగా హోంమంత్రి వంగలపూడి అనిత పాల్గొనగా శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు హాజరయ్యారు. ఈ పోటీలలో 33 రాష్ట్రాలు, 5 డిపార్ట్‌మెంట్ల నుంచి 500 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. విజయవాడలో 10 సంవత్సరాల తర్వాత మరల జాతీయ స్థాయి బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీలు నిర్వహిం



చడం గర్వకారణమని అనిత ప్రశంసించారు. బ్యాడ్మింటన్ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో శాప్ ఎండీ భరణి, ఎమ్మెల్సీ రఘురాజు (ప్రెసిడెంట్ బాడ్మింటన్ అసోసియే షన్), బ్యాడ్మింటన్ అసోసియేషన్ సెక్రటరీ అంకమ్మ చౌదరి, అసోసియేషన్ సభ్యులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# విద్యా ప్రమాణాలకు 'మనబడి-మన బాధ్యత'

- **గుంటూరు జిల్లా యంత్రాంగం వినూత్న కార్యక్రమం**
- **పర్యవేక్షణకు ప్రత్యేక అధికారుల నియామకం**
- **జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ఉత్తర్వులు**



గుంటూరు (చైతన్యరథం): పాఠశాల విద్యా ప్రమాణాలు మెరుగుకు గుంటూరు జిల్లా యంత్రాంగం వినూత్న కార్యక్రమం ప్రారంభించింది. ముఖ్యంగా తొమ్మిది, పదవ తరగతి విద్యార్థుల్లో చదువు పట్ల ఆసక్తి, ఉన్నత విద్యా, ఉద్యోగ అవకాశాలు పట్ల అవ గాహన కల్పించడం తద్వారా పది పరీక్షలలో శత శాతం ఫలితాలు సాధించడం లక్ష్యంగా "మన బడి - మన బాధ్యత" కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు. ఈ మేరకు జిల్లాలో గల 185 ఉన్నత పాఠ శాలలకు జిల్లా అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించి ఆయా పాఠశాలల పర్యవేక్షణ చేయుటకు జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఉత్తర్వులు జారీ చేశారు. తొమ్మిది, పది విద్యార్థుల్లో మానసిక ఆందోళన తగ్గించడం, చదువు పట్ల ఏకాగ్రత కలిగిం చడం, విద్యార్థులు ఏ సబ్జెక్టులలో వెనుకబడి ఉన్నారో గుర్తించి వాటిలో మంచి తర్ఫీదు ఇవ్వడం, అందులో ఉన్న భయం పోగొట్టడం, అదే సబ్జెక్టులో ఉన్నత విద్య అభ్యసించి అందులో నిపుణులుగా తయారు అయ్యే విధంగా మలచడం వంటి అంశాలు పట్ల దృష్టి సారించారు. విద్యార్థులకు ప్రత్యేక అధికారులు మార్గద ర్శిగా, కౌన్సిలింగ్ అందించడం చేస్తారు. వివిధ రంగాల్లో విజయా లు సాధించిన వ్యక్తుల జీవిత చరిత్రలు తెలియజేస్తూ ప్రేరణ కలిగించడం జరుగుతుంది. జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా మాట్లాడుతూ విద్యార్థులు సరైన అవగాహన లేక అనేక అవకాశాలు చేజార్చుకుంటున్నారన్నారు. విద్యార్థులకు మంచి మార్గదర్శ కత్వం, సూచనలు, సలహాలు, ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలు అందించడం వలన భవిష్యత్తుకు గట్టి పునాది పడుతుందన్నారు. అందుకే "మన బడి - మన బాధ్యత" కార్యక్రమాన్ని అమలు చేస్తూ జిల్లా అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించా మని తెలిపారు. అధికారులు స్వీయ అనుభవాలు కూడా విద్యా ర్థులకు ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. విద్యార్థులలో ఆత్మవిశ్వాసం పెంచడం, మానసిక స్థైర్యం తీసుకురావడానికి ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# దయాగుణాన్ని పంచడమే క్రీస్తు సందేశం

**మంత్రి ఫరూక్ క్రిస్మస్ శుభాకాంక్షలు**



అమరావతి(చైతన్యరథం): దయా గుణాన్ని ఇతరులకు పంచ డమే ఏసుక్రీస్తు సందేశమని న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. క్రిస్మస్ పండుగ ప్రతి ఒక్కరి ఇంటిలోనూ సంతోషాలు నింపాలని క్రైస్తవులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతిఒక్కరూ ప్రేమ, దయాగుణాన్ని కలిగి ఉండాలన్నారు. క్రైస్తవ సోదర, సోదరీమణులందరూ క్రిస్మస్ వేడుకలు ఆనందోత్సాహాల మధ్య సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

**యుగకర్త ఏసు: మంత్రి కందుల దుర్గేష్**



క్రైస్తవ సోదరులకు మంత్రి కందుల దుర్గేష్ క్రిస్మస్ శుభా కాంక్షలు తెలిపారు. ప్రేమ, కరుణకు ప్రతీకగా నిలిచిన ఏసు ప్రభువు ఆశించిన శాంతియుత సమాజ స్థాపనకు కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ప్రపంచమానవాళికి శాంతియుతమైన, ప్రేమ పూర్వకమైన జీవనమార్గాన్ని ఉపదేశించి సమాజాన్ని సంస్కరించిన యుగకర్త ఏసు ప్రభువు అన్నారు. దుష్టశిక్షణ, శిష్టరక్షణ అనే పదా లను ఉదహరిస్తూ దుష్టులను శిక్షించాలని, శిష్టులను రక్షించాలని అంటారు. కానీ తనను హింసించి శిలువ వేసిన దుష్టులను సైతం కాపాడమని చెప్పిన మహానుభావుడు ఏసుప్రభువు అని కొనియాడారు.



**కరుణకు చిహ్నం క్రిస్మస్: వాసంశెట్టి సుభాష్**

ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే క్రిస్మస్ వేడుకలు ప్రేమ, దయ కరుణకు చిహ్నంగా నిలుస్తాయని మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు. కిస్మస్ సందర్భంగా ఆయన క్రిస్టియన్లకు శుభాకాంక్షలు తెలిపారు. మానవాళి పాపాలను కడిగి సత్యమార్గంలో నడిపిం చేందుకు దేవుడే యేసుక్రీస్తుగా భూమిపై అవతరించాడని భక్తుల విశ్వాసం. కుల, మతభేదాలు పక్కనబెట్టి అందరూ కలిసిమెలిసి ఉండాలని, ఒకరినొకరు క్షమించుకోవాలని, మన వద్ద ఉన్న దాన్ని అవసరంలో ఉన్నవారితో పంచుకోవాలని క్రిస్మస్ పండుగ మనకు బోధిస్తుందని తెలిపారు. ఈ పండుగ దైవానికి, మనిషికి మధ్య ఉన్న బంధాన్నిమరింత బలపరుస్తుందన్నారు.

**ఏసు జీవితం ఆదర్శప్రాయం: మంత్రి జనార్దన్‌రెడ్డి**



జీసస్ క్రైస్ట్ జీవితం ఆదర్శప్రాయం.. ఆయన మార్గం సదా అనుసరణీయం.. ఏసు క్రీస్తు బోధనలు మంచి మార్గాన్ని, శాంతి యుత సమాజాన్ని అందిస్తాయి. ఆ కరుణామయుడు చూపిన మార్గం నేటి సమాజానికి అవసరం. ప్రేమ, త్యాగం, సహనం, ఓర్పు, క్షమాగుణం, సోదర భావం, స్నేహ గుణం ఆ దయా మయుడు ఈ ప్రపంచానికి అందించిన గొప్ప మార్గాలు. ఏసు క్రీస్తు జన్మదినం పురస్కరించుకుని క్రైస్తవ సోదరులకు శుభాకాం క్షలు తెలిపారు.

**క్రీస్తు సందేశంతో ముందుకు: మంత్రి నిమ్మల**



క్రిస్మస్ పండుగ సందర్భంగా క్రైస్తవ సోదరులకు శుభాకాంక్ష లు. ప్రభు ఏసు క్రీస్తు బోధించిన ప్రేమ, కరుణ, శాంతి, దయ, ఐఖ్యమత్యం విలువలు ప్రతిఒక్కరి జీవితంలో ఆచరణీయం. ఈ పండుగ మనలో మానవత్వాన్ని పెంపొందించి సమాజంలో ఐక్యత ను మరింత బలపరచాలి అని కోరుకుంటున్నాను. క్రిస్మస్ సందే శంతో కొత్త ఆశలు, కొత్త లక్ష్యాలతో ముందుకు సాగుదామని సందేశమిచ్చారు.

# ఇస్రో శాస్త్రవేత్తలకు మంత్రుల అభినందనలు

***బాహుబలి రాకెట్ విజయవంతంపై హర్షం***



అమరావతి(చైతన్యరథం): బాహుబలి రాకెట్ ఎల్‌వీఎం3-ఎం6 విజయవంతం కావడంపై మంత్రులు ఒక ప్రకటనలో ఇస్రో శాస్త్రవేత్తలకు అభినందనలు తెలిపారు. మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ తక్కువ సమ యంలో రూపొందించి విజయ వంతంగా ప్రయోగించిన భారీ రాకెట్ ఇది. అంతరిక్ష రంగంలో భారత్ ఉన్నత స్థాయికి ఎదుగు తూనే ఉంది భవిష్యత్తులో మరిన్ని ప్రయోగాలు చేపట్టాలని ఆకాం క్షించారు. కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ భారత గడ్డపై నుంచి ప్రయో గించిన అత్యంత బరువైన ఉపగ్రహంగా ఎల్‌వీఎం3-ఎం6 రికార్డు సృష్టించింది. ఈ విజయవంతమైన ప్రయోగం భారత వాణిజ్య అంతరిక్ష సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేసిందన్నారు. ఇస్రో శాస్త్రవేత్తల అంకితభావం, సాంకేతిక నైపుణ్యానికి ఈ విజ యం నిదర్శనమని అభినందించారు. రాకెట్ ప్రయోగం విజయవంతంపై మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి శాస్త్రవేత్తలకు అభినందనలు తెలిపారు. ఇస్రో శాస్త్రవేత్తల అంకితభా వానికి, కృషికి, భారత స్వదేశీ పరిజ్ఞాన శక్తికి ఇది గొప్ప నిదర్శనం. భారత గడ్డపై నుంచి ప్రయోగించిన అత్యంత బరువైన ఉపగ్రహంగా ఇది చరిత్ర సృష్టించింది. ఈ విజయంతో భారత్ అంతరిక్ష సాంకేతిక తలో కొత్త శిఖరాలను అధిరోహించిందని సంతోషం వ్యక్తం చేశారు.

# పాస్టర్ల ఖాతాల్లో రూ.50 కోట్ల జమ పూర్తి

**- మాట నిలబెట్టుకున్న సీఎం చంద్రబాబు**

**- హామీ ఇచ్చిన 24 గంటల్లోనే బకాయిల చెల్లింపు**

**- న్యాయ, మైనారిటీ శాఖ మంత్రి ఫరూక్**

అమరావతి(చైతన్యరథం): విజయవాడలోని ఏ-ప్లస్ కన్వెన్షన్ లో రాష్ట్ర ప్రభుత్వం, మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వ హించిన తేనేటి విందు(హై టీ) సెమీ క్రిస్మస్ వేడుకలు సంద ర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు మరుస టి రోజునే పాస్టర్లకు గౌరవ వేతనం చెల్లింపు కోసం రూ.50.04 కోట్లు విడుదల చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఉత్తర్వులు జారీ అయిన వెంటనే బుధవారం సాయం త్రానికి పాస్టర్ల అకౌంట్లకు గౌరవ వేతనం చెల్లింపు ప్రక్రియ కూడా ప్రభుత్వం పూర్తి చేసినట్లు మైనారిటీ మంత్రి ఫరూక్ తెలిపారు. సీఎం చంద్రబాబు ప్రకటించిన మేరకు క్రిస్మస్‌కు ముందు రోజే (24వ తేదీ సాయంత్రానికి) 12 నెలల గౌరవ వేతనం చెల్లించడం జరిగిందని తెలిపారు. 2024 డిసెంబరు నుంచి 2025 నవంబరు నెల వరకు ఒక్కొక్కరికి రూ.5000 చొప్పున 12 నెలల గౌరవ వేతనం 8427 మందికి, ఒక్కొక్క పాస్టర్‌కు రూ.60 వేలు క్రిస్మస్ పర్వదినానికి ముందే వారి అకౌంట్లకు జమ చేసి మైనారిటీల సంక్షే మానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని నిరూపించినట్లు పేర్కొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడపద్దు

**- తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ హెచ్చరిక**

**- మీడియా మిత్రులకు ఉచితంగా హెల్మెట్లు**

తిరుపతి (చైతన్యరథం): రాత్రిపూట, మద్యం తాగి వాహనాలు నడిపి ప్రాణాలు కోల్పోవద్దు అని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్ తెలిపారు. రోడ్డు భద్రతలో భాగంగా బుధవారం మీడియా మిత్రులకు హెల్మెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకటిన్నర కోటికి పైగా జనాభా ఉన్న హైదరాబాద్ బెంగళూరు వంటి మహానగరాలలో ద్విచక్ర వాహనాలపై ప్రయా ణిస్తున్న వారు తప్పకుండా హెల్మెట్లు ధరిస్తున్నారని..డబల్ రైడ్ చేసేవాళ్లు కూడా ఇద్దరు హెల్మెట్ ధరిస్తున్నారని అన్నారు. మహా నగరాలతో పోల్చుకుంటే మన జనాభా ఐదు నుంచి ఆరు లక్షలు ఉంటుందని.. అయినా కూడా మనం హెల్మెట్లు ధరించడం లేదని తెలిపారు. ఓవర్ స్పీడు, డ్రంక్ అండ్ డ్రైవ్, ఓవర్ లోడ్ ద్వారా ఎక్కువ ప్రమాదాలు సంభవిస్తున్నాయని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా తిరుపతి జిల్లాలో నేషనల్ హైవేస్ అధికంగా ఉండడంతో తరచూ యాత్రికులు ఎక్కువగా వస్తుండడంతో ఇక్కడ ప్రమాదాలు అధికం గా జరుగుతున్నాయని తెలిపారు. కార్లలో వచ్చేవారు తప్పకుండా జాగ్రత్తలు పాటించాలని. రాత్రిపూట 11 దాటితే అసలు డ్రైవింగ్ చేయరాదని అన్నారు. మద్యం తాగి అసలు డ్రైవింగ్ చేయరాదని సూచించారు. ఎస్పీ మాట్లాడుతూ అందరికీ కుటుంబాలు ఉంటా యని, డ్రైవింగ్ చేసేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. మీడియా మిత్రులకు పోలీస్ శాఖ వారి తరఫున హెల్మెట్లు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందిస్తున్నామని, మీడియా కూడా రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.

# కూటమి ప్రభుత్వంలోనే క్రైస్తవుల భద్రత, గౌరవం

- ❑ మైనార్టీ వర్గాల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట
- ❑ పాస్టర్లకు గౌరవ వేతనం కింద రూ.51 కోట్లు
- ❑ టీడీపీ హయంలో 977 చర్చిల నిర్మాణానికి అనుమతి
- ❑ త్వరలో అందుబాటులోకి గుంటూరు క్రైస్తవ భవనం

"నీతిమంతులు ప్రబలినప్పుడు ప్రజలు సంతోషింతురు.. దుష్టుడు ఏలునప్పుడు ప్రజలు నిట్టూర్పులు విడుతురు" అని పవిత్ర బైబిల్ గ్రంథం(సామెతలు 29:2) మనకు సెలవిస్తుంది. మంచి నాయకుడి పరిపాలనలో ప్రజలు సంతోషంగా ఉంటారు.. చెడ్డ నాయకుడు పరిపాలించినప్పుడు ప్రజలు బాధల్లో ఉంటారని దీని అర్థం. సంక్షేమ ఫలాలు అన్ని వర్గాల వారికి అందినప్పుడు ప్రజలు ఆనందంగా ఉంటారు.

మరీ ముఖ్యంగా మైనార్టీ వర్గాల వారికి ప్రభుత్వాలు భద్రత కల్పించినప్పుడు సమాజంలో గౌరవం గా ఉంటారు. నేడు కూటమి ప్రభుత్వ పాలనలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారు. కారణం ముఖ్యమంత్రి చంద్రబాబు లౌకిక విధానాలు అనుసరిస్తూ..అన్ని మతాల ఆచారాలను గౌరవి స్తూ వారి సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారు. మైనార్టీ వర్గాల గౌరవం, భద్రతను కాపాడటానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుంది.

**పాస్టర్ల గౌరవ వేతనం**

2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పాస్టర్లకు గౌరవ వేతనం మొత్తం రూ.30 కోట్లు విడుదల చేస్తూ జీఓ 39 జారీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా అర్హత కలిగిన 8,427 మంది పాస్టర్లకు 2024 మే నుంచి నవంబర్ వరకు గౌరవ వేతనాలను ప్రభుత్వం చెల్లించింది. తాజాగా పెండింగ్ రూ.51 కోట్లను విడుదల చేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించడం హర్షణీయం. అంతేకాకుండా 44,812 మంది క్రైస్తవులకు రూ.22 కోట్ల ప్రభుత్వ సాయం అందించింది. 2025-26లో రూ.20 కోట్లు కేటాయించి 2 వేల మందికి ఉపాధి అవకాశాలు కల్పించింది. సీఈడీఎం కింద ఆధునికీకరణకు రూ.5 కోట్లు ప్రభుత్వం కేటాయించింది.

**977 చర్చిల నిర్మాణానికి టీడీపీ నాంది**

రాష్ట్రంలో 2014-19 మధ్య 977 చర్చిల నిర్మాణానికి టీడీపీ ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. సుమారు రూ.77 కోట్లు విడుదల చేసి 377 చర్చి నిర్మాణాలను పూర్తి చేసింది. ఆ తరువాత అధికారం చేపట్టిన జగన్మోహన్‌రెడ్డి కనీసం ఒక్క చర్చి నిర్మాణం కూడా పూర్తి చేయలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గుంటూరు క్రిస్టియన్ భవన్ కోసం రూ.10కోట్లు ఖర్చు చేసింది. సోమవారం సెమీ క్రిస్టమస్ వేడుకల్లో పాల్గొన్న సీఎం చంద్రబాబు.. అర్థాంతరంగా నిలిచిపోయిన చర్చి భవనాలను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అంతే కాదు త్వరలోనే గుంటూరు క్రిస్టియన్ భవన్ నిర్మాణం పూర్తి చేసి అందుబాటులోకి తెస్తామని ప్రకటించారు.

**జెరూసలెం యాత్రికులకు సాయం**

ప్రతీ క్రైస్తవ భక్తుడు జెరూసలెం యాత్రకు వెళ్లాలనేది ఒక కల. చాలా మంది ఆర్థిక స్తోమత లేక వెళ్లలేకపోతున్నారు. వారి కలలను సాకారం చేస్తూ.. జెరూసలెం వెళ్లే క్రైస్తవులకు కూటమి ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తుంది. కుటుంబ ఆదాయం రూ.3 లక్షల లోపు ఉంటే వారికి రూ. 60 వేలు ఇస్తుంది. కుటుంబ ఆదాయం రూ.3 లక్షలు దాటితే వారికి రూ.30 వేలు ఇస్తుంది. క్రిస్మస్ హైటీ కార్యక్రమ నిర్వహణకు కూటమి ప్రభుత్వం జిల్లాకు రూ.2 లక్షల చొప్పున విడుదల చేసింది. గత వైసీపీ ప్రభుత్వం మాత్రం జిల్లాకు రూ.30 వేలు మాత్రమే ఇచ్చేది.

**సూపర్‌సిక్స్‌తో**
**అని మతాల వారికి సంక్షేమం**

సమాజంలో అన్ని వర్గాల్లో ఉన్న పేదలకు ఉపయోగపడేలా కూటమి ప్రభుత్వం సూపర్‌సిక్స్ పేరుతో సంక్షేమ ఫలాలు అంది స్తుంది. తల్లికి వందనం కింద స్కూల్‌కు వెళ్లిన ప్రతీ విద్యార్థికి రూ. 15.000 ఇస్తుంది. అన్నదాత సుఖీభవ కింద ప్రతీ రైతు అకౌంట్ లో పెట్టుబడి సాయం కింద సంవత్సరానికి రూ.20000 ప్రభు త్వం ఇస్తుంది. స్త్రీ శక్తితో మహిళలకు ప్రయాణ భారం తగ్గించా రు. దీపం 2 పథకంతో ఉచిత గ్యాస్ సిలిండర్లను అందజేస్తూ వంట కష్టాలు తగ్గించారు. యువతకు ఉద్యోగాల కల్పన ధ్యేయం గా ఇప్పటికే 16347 డీఎస్సీ, 6100 కానిస్టేబుల్ ఉద్యోగాలు ప్రభుత్వం భర్తీ చేసింది. 20 లక్షల ఉద్యోగాలు కల్పనే ధ్యేయంగా ప్రభుత్వం పెట్టుబడులు కుదుర్చుకుంటుంది.

**సొంత మతస్థులకు జగన్ నమ్మక ద్రోహం**

జగన్మోహన్‌రెడ్డి అధికారంలో సొంత మతస్థులనే నిండా ముంచారు. ఎన్నికల ప్రచారంలో బైబిల్ చేతబట్టి క్రైస్తవ ఓట్లు దండుకున్న జగన్.. అధికారంలోకి రాగానే మడమ తిప్పారు. బైబిల్ వ్యాఖ్యలకు విరుద్ధంగా సొంత చెల్లి, అమ్మతో విరోధం పెట్టుకున్నాడు. టీడీపీ హయాంలో క్రైస్తవులకు ఇచ్చే పథకాలను రద్దు చేశారు. చర్చిల నిర్మాణాలకు నిధులు కేటాయించకుండా భవనాలను అర్థాంతరంగా నిలిపివేశారు. జగన్ ముఠా రాష్ట్రంలో అనేక చోట్ల చర్చి భూములను కబ్జా చేసింది. గత టీడీపీ ప్రభుత్వం ప్రారంభించిన క్రిస్మస్ కానుకను రద్దు చేశాడు. క్రైస్తవ కార్పొరేషన్లు నీరుగార్చి స్వయం ఉపాధి అవకాశాలు లేకుండా చేశాడు.

**క్రిస్మస్ వేడుకలు**
**తొలిసారి నిర్వహించింది టీడీపీనే..**

ఉమ్మడి రాష్ట్రంలో ప్రభుత్వం తరపున క్రిస్మస్ పండుగను మొదటిసారి నిర్వహించింది టీడీపీ ప్రభుత్వమే. మత సామరస్యా న్ని కాపాడటంలో సీఎం చంద్రబాబు ముందుంటారు. ప్రపంచా నికి ప్రేమ, శాంతి, సేవ అనే శాశ్వత విలువల్ని అందిం చిన ఏసు ప్రభు సందేశం ఎప్పటికీ మార్గనిర్దేశం. క్రీస్తు బోధనలు, ఆయన చూపిన బాట మనందరికీ చిరస్థాయిగా రక్షణగా ఉంటుంది. ఈ క్రిస్టమస్ వేడుకలు రాష్ట్ర ప్రజలు ఎంతో సంతోషంగా నిర్వహించు కోవాలని కూటమి ప్రభుత్వం కోరుకుంటుంది.

"భయపడకుడి, చూడుడి, సర్వజనులకు మహానందకరమైన సువార్తను మీకు తెలియజేయుచున్నాను. దావీదు పట్టణమందు నేడు రక్షకుడు మీ కొరకు పుట్టియున్నాడు, ఈయన ప్రభువైన క్రీస్తు" (లూకా 2:10-11).

**- ఎన్.నీలం నాయుడు,**
**అనలిస్ట్**

---

## కూటమి ప్రభుత్వంలో క్రైస్తవులకు సంక్షేమం

**- పాస్టర్లకు రూ.51 కోట్ల వేతన బకాయిల చెల్లింపు**
**- క్రిస్టియన్ భవన్‌ను నాడు జగన్ అడ్డుకున్నారు**
**- ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు**



మంగళగిరి (చైతన్యరథం): క్రైస్తవుల సంక్షేమం అభివృద్ధి కోసం టీడీపీ ప్రభుత్వం పనిచేస్తుందని.. అందులో భాగంగానే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 8427 మంది పాస్టర్లకు రూ.51 కోట్లు విడుదల చేసినట్టు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు తెలిపారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. క్రిస్మస్ పండగ సందర్భంగా క్రైస్తవ సోదరీ సోదరీమణులకు పార్టీ తరపున శుభాకాంక్షలు తెలిపారు. క్రైస్తవు లు ప్రభుత్వ పథకాలతో ఎంతో ఆనందంగా ఉన్నారు. చర్చిల నిర్మాణానికి, మరమ్మతులకు ప్రభుత్వం ఆర్థిక సాయం అంద జేస్తుందని తెలిపారు. క్రైస్తవులకు సంబంధించి తలమానికంగా ఉన్న క్రిస్టియన్ భవన్‌కు 2019లో చంద్రబాబు గుంటూరులో రూ.16 కోట్లతో నిర్మించేందుకు శ్రీకారం చుట్టారు. కానీ జగన్ వచ్చాక ఆ క్రిస్టియన్ భవన్ నిర్మాణాన్ని అడ్డుకున్నాడు. కూటమి ప్రభుత్వంలో క్రిస్టియన్ భవన్ నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు రూ.10 కోట్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.

**పాస్టర్ల గౌరవ వేతనం రూ.81 కోట్లు విడుదల**

మంత్రి నారా లోకేష్ ఇచ్చిన మాట ప్రకారం గౌరవ క్రిస్టియన్ పాస్టర్లకు గతంలో రూ.30 కోట్లు, ప్రస్తుతం రూ.51 కోట్లు విడు దల చేశారు. అంటే ఏడాదిలోనే రూ.81 కోట్లు పాస్టర్ గౌవర వేతనంగా ప్రభుత్వం చెల్లించింది. దాదాపుగా 8427 మంది పాస్టర్లకు రూ.51 కోట్లు రూ.5 వేల చొప్పున ఇవ్వడం జరిగింది. గతంలో 3,563 మంది క్రైస్తవులకు రూ.20 కోట్లు ఖర్చు పెట్టి సబ్సిడీ రుణాలు అందజేశాం. గ్రాంట్ ఇన్ ఎయిడ్ కింద రూ.3 లక్షల ఇచ్చే పథకాన్ని వైసీపీ రద్దు చేసింది. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో రూ.5 లక్షలకు పెంచడం జరిగింది. చంద్రబాబు మొదటి నుంచి క్రైస్తవుల ఆపద్బాంధవుడిలా ఉన్నారు. విదేశీ విద్య ద్వారా 150 మంది క్రైస్తవ సోదరులకు అవకాశం కల్పించాం. వైసీపీ హయాంలో ఈ పథకాన్ని నిర్వీర్యం చేశాడు. నేడు కూటమి ప్రభుత్వంలో క్రిస్మస్ పండుగ జరుపుకుంటున్నారని తెలిపారు.

---

## క్రిస్టియన్లకు కూటమి ప్రభుత్వం భరోసా

### గౌరవ వేతనాన్ని పునఃప్రారంభించారు - పెండింగ్ బకాయిల విడుదలకు చర్యలు నిబద్ధత చాటుకున్న సీఎం చంద్రబాబు

రాష్ట్రంలో 2024 ఎన్నికల్లో విజయం సాధించి అధికారంలోకి వచ్చిన టీడీపీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పాలనలో ఒక విషయం స్పష్టంగా కనిపిస్తోంది. అదే సంక్షేమాన్ని నినాదంగా కాదు..బాధ్యతగా అమలు చేయాలన్న సంకల్పం. మతం, కులం, వర్గం అనే తేడా లేకుండా అన్ని సమాజాలను సమానంగా గౌరవించే పాలన ఇదన్న సందేశాన్ని కూటమి ప్రభు త్వం తన తొలి నిర్ణయాల ద్వారానే ఇచ్చింది. ప్రత్యేకంగా క్రిస్టియన్ సమాజం విషయంలో గతంలో నిలిచిపోయిన హామీలను తిరిగి పట్టాలెక్కించడం ద్వారా ఈ ప్రభుత్వం తన నిబద్ధతను చాటింది. అధికారంలోకి వచ్చిన వెంటనే క్రిస్టియన్ పాస్టర్లకు నెలకు రూ.5,000 గౌరవ వేతనం పునఃప్రారంభించడమే కాదు.. గతం లో పెండింగ్‌లో ఉన్న బకాయిలను కూడా విడతల వారీగా చెల్లిస్తోంది.

రాష్ట్రవ్యాప్తంగా 8,427 మంది పాస్టర్లు ఈ నిర్ణయం తో ప్రత్యక్ష లబ్ధిపొందుతున్నారు. 2024 మే నుంచి నవంబరు వరకు రూ.30 కోట్లు విడుదల చేయగా, 2024 డిసెంబరు నుంచి 2025 నవంబరు వరకు మరో రూ.51 కోట్లు పాస్టర్ల ఖాతాల్లో జమ చేయడానికి ఏర్పాట్లు చేసింది. అంతేకాదు గత ప్రభుత్వ హయాంలో పేరుకుపోయిన రూ.13 కోట్ల అరియర్స్‌ను కూడా చెల్లించడం ద్వారా వారికి న్యాయం చేశారు. ఇవన్నీ మాటలకే పరిమితం కాని పాలనకు నిదర్శనంగా నిలుస్తున్నాయి.

**గౌరవం మాటల్లో కాదు..అమలో ఉండాలి**

కూటమి ప్రభుత్వం పాస్టర్లకే పరిమితం కాలేదు. క్రిస్టియన్ మైనార్టీ సమాజం మొత్తానికి ఆర్థిక భరోసా కల్పించే దిశగా రూ.22 కోట్లు ఖర్చు చేసి 44,812 మందికి వివిధ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చింది. క్రిస్టియన్ ఎకనామిక్ డెవలప్ మెంట్ మిషన్ ఆధునికీకరణ, జీవనోపాధి పథకాల పునరుద్ధరణ, పెండింగ్ డ్యూస్ క్లియరెన్స్ వంటి నిర్ణయాలు సమాజంలో నమ్మ కాన్ని బలపరిచాయి. క్రిస్మస్ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబా బు చేసిన వ్యాఖ్యలు కూడా అదే భావనను ప్రతిబింబించాయి. క్రిస్టియన్ సంస్థలు విద్య, వైద్యరంగాల్లో రాష్ట్రానికి చేసిన సేవలను గుర్తిస్తూ ఆ సమాజం సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంటుం దని స్పష్టం చేశారు. ఈ మాటలకు బడ్జెట్ కేటాయింపులు, అమలు చర్యలు రూపం ఇవ్వడం వల్లే అవి విశ్వసనీయంగా మారాయి.

**నినాదాల పాలన వర్సెస్ నమ్మక పాలన**

ఇదే సందర్భంలో గత ప్రభుత్వ పాలనను గుర్తు చేసుకోవాల్సి వస్తుంది. ఐదేళ్ల పాటు అధికారంలో ఉన్న జగన్ హయాంలో క్రిస్టియన్ పాస్టర్ల గౌరవ వేతనం నిలిచిపోయింది. బకాయిలు పేరు కుపోయాయి. మైనార్టీ సంక్షేమ పథకాలు కాగితాలకే పరిమితమ య్యాయి. సంక్షేమం పేరుతో పెద్దఎత్తున ప్రచారం జరిగినా.. అమలులో మాత్రం నిర్లక్ష్యం కనిపించింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది నెలల్లోనే పెండింగ్ బకాయిలను క్లియర్ చేశారు. మరి ఐదేళ్ల పాలనలో జగన్ ఎందుకు చేయలేక పోయాడన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది. ఇది పరిపాలనా వైఫల్యమా? సంక్షేమంపై ఉన్న నిర్లక్ష్యమా? క్రిస్టియన్లపై చులకనా అన్న సందేహం కూడా అదేస్థాయిలో బలపడుతోంది. హామీలు ఇవ్వడ మే కాదు..అమలే అసలైన పరిపాలన అన్న సత్యాన్ని కూటమి ప్రభుత్వం మరోసారి నిరూపించింది. క్రిస్టియన్ సమాజానికి గౌరవం, భరోసా, భవిష్యత్తుపై నమ్మకం కలిగించిన ఈ నిర్ణయాలు మాటల పాలనకు, చేతల పాలనకు మధ్య ఉన్న తేడాను స్పష్టంగా చూపిస్తున్నాయి. సేవను గౌరవించే పాలన ఏదో, సేవను విస్మరించిన పాలన ఏదో ప్రజలు అర్థం చేసుకుంటున్నారు. కూటమి ప్రభు త్వం తీసుకుంటున్న నిర్ణయాలు మరింత స్పష్టంగా ప్రజల ముందుంచుతున్నాయి.

**- శాంతి జలసూత్రం,**
**అనలిస్ట్**

# ఘనంగా సేనాపతి ఉదయ్ శేఖర్ పాత్రుడు జన్మదిన వేడుకలు

## రక్తదాన, ఉచిత వైద్య శిబిరంను ప్రారంభించిన ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి



పార్వతీపురం, (చైతన్యరథం): మన్యం జిల్లా, కొమరాడ మండల కన్వీనర్, రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ సేనాపతి ఉదయ్ శేఖర్ పాత్రుడు జన్మదినాన్ని పురస్కరించుకుని, ఆయన తల్లి దివంగత అనసూయమ్మ జ్ఞాపకార్థం బుధవారం మిమ్స్ నెలిమర్ల డాక్టర్ల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం, ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, కురుపాం నియోజకవర్గ శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి శిబిరాన్ని ప్రారంభించి, సేనాపతి ఉదయ్ శేఖర్ పాత్రుడుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, సేవా భావంతో నిర్వహించే ఇటువంటి కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. రక్తదానం చేసిన వారికి ఎమ్మెల్యే గారు పండ్లు, బ్రెడ్ మిమ్స్ హాస్పటల్ వారి ప్రశంస పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారి వెంట వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్ పర్సన్ కద్రక కళావతి, నియోజకవర్గ మహిళా కార్యదర్శి వెంపటాపు భారతితో పాటు కురుపాం నియోజకవర్గంలో వివిధ హోదాల్లో ఉన్న కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని సేనాపతి ఉదయ్ శేఖర్ పాత్రుడుకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# కొంచాడలో గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు

## పాల్గొన్న ఎమ్మెల్యే కూన రవికుమార్



ఆమదాలవలస, (చైతన్యరథం): నియోజకవర్గం, పొందూరు మండలం కొంచాడ గ్రామంలో ది కింగ్ జీసస్ పవర్ టెంపుల్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు గురువారం రాత్రి ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఆమదాలవలస శాసనసభ్యుడు, రాష్ట్ర పియుసి చైర్మన్ కూన రవికుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూన రవికుమార్ మాట్లాడుతూ, క్రిస్మస్ పండుగ ప్రేమ, క్షమ, త్యాగం, సేవా భావాలకు ప్రతీక అని అన్నారు. యేసుక్రీస్తు బోధనలు మానవాళికి శాంతి, సౌభ్రాతృత్వం మార్గాన్ని చూపుతాయని పేర్కొన్నారు. అన్ని మతాలు సమానమే అనే భావనతో ప్రతి ఒక్కరూ ఐక్యతతో ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రభుత్వం అన్ని మతాల పండుగలకు సమాన గౌరవం ఇస్తూ ప్రజల మధ్య సహృదయం వాతావరణం పెంపొందించేందుకు కృషి చేస్తోందని తెలిపారు. కొంచాడ గ్రామంలో క్రైస్తవ సోదరులు నిర్వహించిన ఈ వేడుకలు ఆదర్శవంతంగా ఉన్నాయని అభినందించారు. ఈ కార్యక్రమంలో చర్చ్ పాస్టర్లు, సంఘ పెద్దలు, స్థానిక ప్రజాప్రతినిధులు, క్రైస్తవ సోదర సోదరీమణులు పెద్ద సంఖ్యలో పాల్గొని క్రిస్మస్ శుభాకాంక్షలు పరస్పరం పంచుకున్నారు.

# ప్రభుత్వ విప్‌తో విజయనగరం ఎంపీ మర్యాదపూర్వక భేటీ

## పరస్పరం శాలువాలతో సత్కారం

పార్వతీపురం, (చైతన్యరథం): మన్యం జిల్లా గుమ్మలక్ష్మీపురంలో బుధవారం నాడు కురుపాం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విజయనగరం పార్లమెంట్ స కలిసేటి అప్పలనాయుడు ప్రభుత్వ విప్ మరియు కురుపాం శాసనసభ్యులు తోయక జగదీశ్వరి గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇరువురు నియోజకవర్గం, జిల్లా మరియు రాష్ట్ర స్థాయి ప్రస్తుత పరిస్థితులపై విస్తృతంగా చర్చించారు. ప్రజా సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాల అమలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల పురోగతి అంశాలపై పరస్పర అభిప్రాయాలు పంచుకున్నారు. ఈ సమావేశం సానుకూల వాతావరణంలో కొనసాగగా, సమన్వయంతో ప్రజల సంక్షేమానికి కృషి చేయాలని ఇరువురు నేతలు అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్పర్సన్ కద్రక కళావతి, మండల పార్టీ అధ్యక్షులు అడ్డాకుల నరేష్, మాజీ సమితి అధ్యక్షురాలు వెంపటాపు భారతి, తోటపల్లి దేవస్థానం అభివృద్ధి కమిటీ సభ్యులు ఆరిక జానకి, నాయకులు చిన్న, సుబ్బలక్ష్మి తదితరులు ఉన్నారు.






# ఘనంగా ముందస్తు క్రిస్మస్ వేడుకలు

## పాల్గొన్న ఎమ్మెల్యే ఎంజీఆర్ , చర్చిల అభివృద్ధి కోసం 20 వేలు విరాళం

పాతపట్నం, (చైతన్యరథం): పాతపట్నం పంచాయతీలోని అంతరాభ గ్రామంలో క్రిస్టియన్ సోదరుల ఆహ్వానం మేరకు నిర్వహించిన క్రిస్మస్ వేడుకలకు పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యుడు మామిడి గోవిందరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రభువు యేసుక్రీస్తు బోధించిన ప్రేమ, క్షమ, త్యాగం మరియు మానవత్వ విలువలు ప్రతి ఒక్కరి జీవితంలో ఆదర్శంగా నిలవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. అన్ని మతాలు, కులాలు,వర్గాల ప్రజలు ఐక్యతతో కలిసి జీవించడమే సమాజ అభివృద్ధికి పునాదిగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. చర్చిల అభివృద్ధి కోసం (ఇరవై వేల రూపాయలు) విరాళంగా అందజేయడం అభినందనీయమని స్థానికులు ప్రశంసించారు. ప్రతి వర్గం సంక్షేమం కోసం ప్రభుత్వం తాను నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు. అంతరాభ గ్రామ క్రిస్టియన్ సోదరులు ఎమ్మెల్యే సేవాభావాన్ని కొనియాడుతూ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చర్చి పెద్దలు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన కార్యకర్తలు కుటుంబాలకు రూ. 30 వేలు ఆర్థిక సహాయం

పాతపట్నం, (చైతన్యరథం): పాతపట్నం నియోజకవర్గం హిరమండలం మండలం హిరమండలం మేజర్ పంచాయతీకి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త ఇటీవలే క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ మరణించిన పల్లి నారాయణరావు (బుడ్డు), కుటుంబానికి పరామర్శించి 20,000/- వేలు రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తూ అలాగే పోతుమల్ల అప్పారావు గుండెపోటు తో మృతి చెందిన కుటుంబానికి పరామర్శించి 10,000/- వేలు రూపాయలు ఆర్థిక సహాయం అందించిన పాతపట్నం నియోజకవర్గం గౌరవ శాసనసభ్యుడు మామిడి గోవిందరావు గారు. ఆయనతో పాటు మండల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



## కేజీహెచ్‌లో కిడ్నీ బాధితులను పరామర్శించిన దొన్నుదొర

హుకుంపేట, (చైతన్యరథం): హుకుంపేట మండలం గన్నేరపుట్టు మాజీ సర్పంచ్ కొండబాబు కిడ్నీ సమస్యతో బాధపడుతూ విశాఖపట్నం కేజీహెచ్ ఆసుపత్రి లో చికిత్స పొందుతూన్నా కొండబాబు , లోతేరు పంచాయితీ సిరిసగుడ గ్రామానికి చెందిన పాంగి అప్పన్న , హుకుంపేట గడుగుపల్లి గ్రామానికి చెందిన సునీతను బుధవారం కింగ్ జార్జ్ ఆసుపత్రిలో తెలుగుదేశం పార్టీ అరకువేలి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ ఆర్టీసీ విజయనగరం రీజినల్ చైర్మన్ సియ్యారి దొన్నుదొర పరామర్శించారు. అనంతగిరి మండల అధ్యక్షులు సోవేరి సుబ్బారావు ఉపాధ్యక్షుడు మజ్జి భీమరాజు మడగడ గ్రామ కమిటి ఉపాధ్యక్షులు రామచందర్ అరకు వ్యాలీ నియోజకవర్గ అధ్యక్షుడు పెట్టేలి బాలుదొర పరామర్శించారు.



# పెద్దాపురం వైసీపీలో కలవరం

## వైసీపీ కౌన్సిలర్ పప్పల దుర్గా రావు 100 మందితో టీడీపీలో చేరిక

పెద్దాపురం, (చైతన్యరథం): రాజాసూరిబాబు రాజు ఆధ్వర్యంలో రాజు స్వగృహంలో పెద్దాపురం నియోజకవర్గ శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప నిమ్మకాయల రంగనాథం సమక్షంలో పెద్దాపురం పట్టణ 27 వ వార్డు వైసీపీ కౌన్సిలర్ పప్పల దుర్గారావు 100 మందితో కలిసి తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి తెలుగుదేశం పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు రంధి సత్యనారాయణ, యాళ్ల వీరబాబు, ఆరిఫ్ అలీ,పెదకాపు, నూనె రామారావు, కోరుపూరి రాజు, కొల్లి దుర్గాప్రసాద్, భార్గవ్, ఉల్లి సత్తిబాబు తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు.








కాచిగూడ - యశ్వంతపూర్‌ల మధ్య ప్రయాణించే వందే భారత్ రైలు ప్రయాణికులకు సౌకర్యం కల్పించేలా కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి సోమన్న హిందూపురం రైల్వేస్టేషన్ లో ప్రారంభిస్తున్న సందర్భంగా ఏర్పాట్లను పర్యవేక్షించిన హిందూపురం పార్లమెంట్ సభ్యులు బికే పార్థసారథి

# యాదవ కళ్యాణ మండపానికి 90 లక్షలు మంజూరు



పెనుగొండ, (చైతన్యరథ): గోరంట్ల మండల హెడ్ క్వార్టర్ నందు యాదవ కళ్యాణ మండపానికి నిధులు కేటాయించాలని రాష్ట్ర యాదవ సంఘం కార్యదర్శి కొత్తపల్లి నరసింహప్ప, జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు లక్ష్మి నరసప్ప మరియు యాదవ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ కేశవయ్య,ఆధ్వర్యంలో గోరంట్ల మండల యాదవ కులస్తులందరూ పెనుగొండ పట్టణంలోని పార్లమెంటు సభ్యుల కార్యాలయంలో హిందూపురం పార్లమెంట్ సభ్యులు బికే పార్థసారథిని కలిసి యాదవ కళ్యాణమంటపానికి నిధులు కేటాయించాలని కోరగా స్పందించిన పార్లమెంట్ సభ్యులు యాదవ కళ్యాణ మండపానికి. ఎంపీ నిధుల నుండి 90 లక్షల రూపాయలు మంజూరు చేస్తానని ప్రకటించారు అనంతరం యాదవ కులస్తులందరూ కళ్యాణ మండపానికి నిధులు కేటాయించినందుకు పార్లమెంట్ సభ్యులు బి కే పార్థసారథికి మరియు అక్కడికి విచ్చేసినటువంటి జిల్లా అధ్యక్షులు ఎమ్మెస్ రాజుని ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో గోరంట్ల మండల యాదవ సంఘం నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# 30 లక్షలు రూపాయల చెక్కులు అందచేసిన మంత్రి సవిత

పెనుకొండ, (చైతన్యరథం): నియోజకవర్గ పరిధిలోని పలు మండలాలకు చెందిన పేద, నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను పెనుకొండ క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి శ్రీమతి సవిత గారు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, పేదల జీవితాలకు సంజీవనిగా మారిందని, తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న పేద కుటుంబాలకు ఈ నిధి ప్రాణరక్షణగా నిలుస్తోందని అన్నారు. పేదల సంక్షేమానికి ముఖ్యమంత్రి అత్యధిక ప్రాధాన్యం ఇస్తూ, ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేస్తున్నారని తెలిపారు.



# ప్రతి ఇంట్లో విద్య వెలుగులు నింపేందుకు మంత్రి లోకేష్ నిరంతర కృషి

దర్శి, (చైతన్యరథం): తాళ్లూరు కస్తూరిబా బాలికల వసతి గృహం ప్రారంభోత్సవంలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీ డోలా బాల వీరాంజనేయస్వామి, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు ( మాగుంట శ్రీనివాస రెడ్డితో కలిసి దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ పాల్గొన్నారు. మాజీ శాసనసభ్యుడు నారపుశెట్టి పాపారావు, టీడీపీ యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్, పాఠశాల ప్రిన్సిపాల్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ.. విద్యాభివృద్ధి ద్వారా సమాజ అభివృద్ధి, కుటుంబాభివృద్ధి, రాష్ట్ర అభివృద్ధి, దేశ సంపద అభివృద్ధి సాధ్యమని గుర్తించిన ఐటీ విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ విద్యాభివృద్ధికి చేస్తున్న కృషిని గౌరవించాలన్నారు. గత ఐదేళ్లు వైసీపీ ప్రభుత్వంలో టీచర్లను నిర్లక్ష్యంగా చూశారు పోస్టులను భర్తీ చేయలేదు మన తెలుగుదేశం అంటే డీఎస్సీ, డిఎస్సీ అంటే తెలుగుదేశం ఇచ్చిన మాట ప్రకారం



లోకేష్ మెగా డీఎస్సీ ని అందించి టీచర్ల నియామకం ఒక పండుగలాగా చేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్, ఐటీ విద్యాశాఖమాత్యులు నారా లోకేష్ మన కూటమి ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల్లో అభివృద్ధి, సంక్షేమం, సాంకేతిక విప్లవం వైపు చకచక అడుగులు వేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరు మండల తహసీల్దార్, ఎంపీడీఓ, ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, తాళ్లూరు, ముండ్లమూరు మండలాల టిడిపి అధ్యక్షులు మేడగం వెంకటేశ్వర రెడ్డి, కూరపాటి శ్రీను, దర్శి టౌన్ టిడిపి అధ్యక్షులు చిన్నా, రాష్ట్ర నాటక కలపరిషత్ డైరెక్టర్ బొమ్మిరెడ్డి ఓబుల్ రెడ్డి, వైస్ ఎంపీపీ ఇడమకంటి వెంకటేశ్వరడ్డి, సొసైటీ బ్యాంక్ అధ్యక్షులు, రమేష్, వేణుబాబు, సాగర్, పిన్నక రమేష్, క్లస్టర్లు, యూనిట్ బూత్ ఇంచార్జిలు, టిడిపి సీనియర్ నాయకులు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.




# మంగళగిరి ప్రీమియర్ లీగ్-4లో నాలుగోరోజు పరుగుల వరద

## నాలుగవ రోజు నారా లోకేష్ క్రీడాప్రాంగణంలో అదేజోరు, అదే హుషారు

మంగళగిరి, (చైతన్యరథం): మంగళగిరి ప్రీమియర్ లీగ్ సీజన్4, మంగళగిరి బోగి ఎస్టేట్ లోని నారా లోకేష్ క్రీడా ప్రాంగణంలో పరుగుల వరద పారించిన క్రికెట్ జట్టులు, మంత్రి మంగళగిరి శాసనసభ్యులు నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళగిరి ప్రీమియర్ లీగ్ సీజన్ 4 క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్న విషయం విధితమే నాలుగవ రోజు బరిలో దిగిన మొదటి మ్యాచ్ బాప్టిస్ట్ పేట క్రికెట్ యూత్, నూతక్కి ఫ్రెండ్స్ యూత్ ల మధ్య జరుగగా విజయం సాధించిన బాప్టిస్ట్ పేట క్రికెట్ యూత్,రెండో మ్యాచ్ భీమ్స్ ఆర్మీ, జీఎస్ఆర్ లెవెన్ టీం ల మధ్య జరుగగా భీమ్స్ ఆర్మీ జట్టు విజయం సాధించింది,మూడవ మ్యాచ్ అండర్ లెవెన్








టీమ్, చీతాస్ లెవెన్ ల మధ్య జరుగగా ఫోర్లు, సిక్సర్ లతో చీతాస్ లెవెన్ జట్టు గెలుపొందింది,నాలుగో మ్యాచ్ నవులూరు నైట్ రైడర్స్ టీం, నారా పవర్ యూత్ ల మధ్య జరుగగా నారా పవర్ యూత్ జట్టు విజయం సాధించింది,ఐదవ మ్యాచ్ కొలనుకొండ కుర్రోళ్ళు బ్లాక్ కాప్స్ జట్టుల మధ్య జరగగా విజయం సాధించిన బ్లాక్ కాప్స్ జట్టు,ప్రతి మ్యాచ్ లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా నిలిచిన క్రీడాకారుడుకి మాన్ అఫ్ ది మ్యాచ్ ట్రోఫీ, మంగళగిరి మార్కెట్ యార్డ్ చైర్మన్జవ్వాది కిరణ్ చంద్ సహకారంతో 3 వేల రూపాయల నగదు బహుమతి అందజేసిన కూటమి నాయకులు, రేపు క్రిస్మస్ సందర్భంగా రెండు మ్యాచ్ లను మాత్రమే నిర్వహించనున్నట్ల ఆర్గనైజెర్స్ తెలిపారు. ఈవెంట్ స్పాన్సర్లుగా సాయి పావని కన్ స్ట్రక్షన్స్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్, బిజ్ 51, సోనోవిజన్, హెూటల్ డి దేవ్, తాడేపల్లి మెడ్ స్టార్ హాస్పటల్స్, సిగ్నేచర్ డైన్, హైపర్ ప్యాక్ ప్రైవేట్ లిమిటెడ్, కోకోకోలా, వీ వైబ్ ఈవెంట్స్ వ్యవహరించనున్నాయి. ప్రతి మ్యాచ్‌ను గోపీ టీవీ యూట్యూబ్ ఛానల్, వి డిజిటల్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం అందించడం జరుగుతుంది ప్రీమియర్ లీగ్ సీజన్-4 పోటీలలో ప్రథమ బహుమతి కింద రూ.3 లక్షలు మంగళాద్రి డెవెలపర్స్, ద్వితీయ బహుమతి కింద రూ 2 లక్షలు మంచికలపూడి వైష్ణవి, తృతీయ బహుమతి కింద రూ.లక్ష నగదును వెలగపూడి కిషోర్ సహకారంతో అందించనున్నారు. అలాగే ప్రతి మ్యాచ్‌కి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ రూ.3 వేలు జవ్వాది కిరణ్ చందు, ప్రతి మ్యాచ్ టాస్ విన్నర్‌కు సిల్వర్ కాయిన్, అలాగే ఫైనల్ మ్యాచ్ టాస్ విన్నర్‌కు గోల్డ్ కాయిన్ రేవతి జ్యూయలరీ, మ్యాన్ ఆఫ్ ది సిరీస్ కింద ఎలక్ట్రానిక్ బైక్ వల్లభనేని భార్గవ్, బ్యాట్స్ మెన్ ఆఫ్ ది సిరీస్ రూ.25 వేలుతో పాటు ఎలక్ట్రికల్ బై సైకిల్ కాసరనేని జస్వంత్, బౌలర్ ఆఫ్ ది సిరీస్ రూ.25 వేలుతో పాటు బై సైకిల్ గుత్తా కిషోర్, ఫీల్డర్ ఆఫ్ ది సిరీస్ రూ.25 వేలతో పాటు బైసైకిల్ తాడిబోయిన మహేష్, వికెట్ కీఫర్ ఆఫ్ ది సిరీస్ రూ. 25 వేలుతో పాటు బై సైకిల్ షేక్ ఇంతియాజ్‌లు అందించనున్నారు. మ్యాచ్‌లో పాల్గొన్న క్రీడాకారులకు టీ షర్ట్స్, ట్రాక్స్ అందజేస్తున్నారు.



## జనం ముందుకు పెదకూరపాడు ఎమ్మెల్యే

పెదకూరపాడు, (చైతన్యరథం): “ ప్రజల వద్దకు ప్రవీణ్ : 100 రోజులు - 100 గ్రామాలు “ కార్యక్రమాన్ని క్రోసూరు మండలం నాగవరం గ్రామంలో పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ నిర్వహించారు. ప్రజల సమస్యలు స్వయంగా అడిగి తెలుసుకుని సమస్య పరిష్కారమయ్యేలా అధికారులతో చర్చించారు. ప్రతి సమస్య పరిష్కరించే దిశగా అధికారులు పనిచేయాలని ఆదేశించారు. గ్రామంలో ఉన్న రెవెన్యూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు. గ్రామానికి మండలాధికారులను పిలిచి అక్కడే సమస్య పరిష్కారం అయ్యేలా చూస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్వో, ఎండిఓ, మండల పార్టీ అధ్యక్షులు,ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# పాస్టర్లకు నారా లోకేష్ అభయ హస్తం

మంగళగిరి, (చైతన్యరథం): క్రిస్మస్‌ను పండుగను పురస్కరించుకొని పాస్టర్లకు మంత్రి నారా లోకేష్ అన్ని విధాలా అండగా నిలుస్తున్నారు. గత అరేళ్ళుగా పాస్టర్లకు నూతన వస్త్రాలు పంపిణీ చేస్తున్నారు. ఈ ఏడాది మంగళగిరి నియోజకవర్గం వ్యాప్తంగా మంత్రి నారా లోకేష్ సొంత ఖర్చులతో 750 మంది పాస్టర్ల దంపతులకు నూతన వస్త్రాలు పంపించారు. వాటిని మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో స్థానిక నాయకులు పాస్టర్లకు అందజేశారు. ఈ సందర్భంగా పాస్టర్లు మంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి నారా లోకేష్ మొదటి నుంచి అన్ని మతాలను గౌరవిస్తున్నారు. క్రైస్తవ సోదరులకు అన్ని విధాల అండగా ఉంటామని హామీ ఇచ్చారు.





# స్మార్టు సీటీగా నెల్లూరు నగరాభివృద్ధి

## పురపాలక మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ

నెల్లూరు, (చైతన్యరథం): నెల్లూరును సుందరంగా తీర్చిదిద్ది.. అభివృద్ధి దిశలో ముందడుగు వేసేలా రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ అడుగులు వేస్తున్నారు. అందులో భాగంగా సిటీ నియోజవర్గ పరిధిలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారు.. బుధవారం ఒక్కరోజే అనేక కార్యక్రమాలకు శంకుస్థాపన చేసి చేశారు. 39 వ డివిజన్ లో రామిరెడ్డి ,ఇల్లి ,రేవల పాటి కాలువల ఆధునీకరణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. నారాయణ ఆశయాలు నెరవేరాలని ముస్లిం పెద్దలు దువా చేసి శీర్వదించారు .

మూలాపేట బాలికోన్నత పాఠశాలలో ఆధునీకరణ పనులు పరిశీలించి, మూలాపేట చమ్మండి వారి తోట పార్కులో 15 లక్షలతో సిద్దమౌతున్న వాలీబాల్ కోర్టును పరిశీలించారు.. అదేవిధంగా 39వ డివిజన్ లో వాకర్స్ రోడ్ వద్ద ఉన్న వెంగన్న కాలువ పునరుద్ధరణ పనులకు శ్రీకారం చుట్టారు.. .42వ డివిజన్ మన్సూర్ నగర్ లో గచ్చుకాలువ ఆధునీకరణ పనులు పరిశీలించి భూమి పూజ చేశారు.. అనంతరం డివిజన్ లో జరుగుతున్న అభివృద్ధి పనులకు స్థానిక హర్షం వ్యక్తం చేస్తూ అభివృద్ధి ప్రదాత నారాయణ అంటూ గుమ్మడి కాయతో దిష్టి తీశారు..48వ డివిజన్ లో ఘోషాసుపత్రి ఆధునీకరణ పనులు పరిశీలించి..49వ డివిజన్ లోని మోడల్ హైస్కూల్ లో బాస్కెట్ బాల్ ,బ్యాట్మెంటన్ ,త్రోబాల్ కోర్టుల పనులను పరిశీలించారు.. పలు సలహాలు ఇచ్చి గ్రౌండ్ కి నాలుగు వైపులా సోలార్ ఫ్లడ్ లైట్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. 52వ డివిజన్ పీ ఎం అర్ హైస్కూల్ లో వాలీబాల్ , బ్యాట్మింటన్ కోర్టుల పనులను పరిశీలించారు...వెళ్లిన ప్రతీ చోటా మంత్రికి అడుగడుగు స్థానిక ప్రజలు నీరాజనాలు పలికారు.. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు నెల్లూరుకు ముంపు ముప్పు తప్పించాలని సంకల్పించానని..2017 లో వర్షాలకు నెల్లూరు మునిగిపోయిందన్నారు..పడవల్లో తిరగాల్సిన పరిస్థితి వచ్చిందని..అప్పటి సీఎం చంద్రబాబు నాయుడు గారు కూడా నాలుగు రోజులు ఉండి పరిస్థితిని సమీక్షించారని గుర్తు చేశారు..ఆ పరిస్థితి రాకూడదనే నివారణ చర్యలు చేపట్టామన్నారు..12 కాలువల ఆధునీకరణ పనులకు సీఎం 50 కోట్లు కేటాయించారని. ఐదు కాలువల పనులకు శంకుస్థాపన చేసామన్నారు. అవసరమైతేతప్ప కాలువలపై ఆక్రమణలు తొలగించమన్నారు..అభివృద్ధిని అడ్డుకొనేందుకు కొందరు ప్రజలను రెచ్చగొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ..వారి మాటలు విని ఆందోళన చెందవొద్దన్నారు..ఎవరికీ అన్యాయం చేయమన్నారు..నెల్లూరు ను దోమలు లేని నగరంగా చేసేందుకు సహకరించాలని ప్రజలకు మంత్రి నారాయణ విజ్ఞప్తి చేశారు .. ఇంచార్జి మేయర్ రూప్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ అభివృద్ధి అంటే ఎలా ఉంటుందో మంత్రి నారాయణ సార్ చూపిస్తున్నారని..ప్రభుత్వ నిధులతో పాటు సొంత నిధులను కూడా వెచ్చిస్తున్నారన్నారు..

ప్రజాశ్రేయస్సే పరమావధిగా ముందుకు సాగుతున్నారని రూప్ కుమార్ యాదవ్ తెలిపారు..

ఈ కార్యక్రమాల్లో కమీషనర్ నందన్ ,ఇంచార్జి మేయర్ రూప్ కుమార్ యాదవ్ ,డిప్యూటీ మేయర్ తహసీన్ ఇంతియాజ్, రాష్ట్ర వేర్ హౌస్ కార్పొరేషన్ డైరెక్టర్ కపిర శ్రీనివాస్ ,మాజీ మున్సిపల్ చైర్పెర్సన్ తాళ్ళపాక అనూరాధ ,మాజీ జెడ్పిటీసీ విజేతా రెడ్డి ,నగర పార్టీ అధ్యక్షులు మామిడాల మధు, కార్పొరేటర్లు, డివిజన్ ముఖ్య నేతలు తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్‌బోర్డు స్థలంలో ఇంటర్నేషనల్ స్కూలు

## వక్ఫ్ బోర్డ్ స్థలాన్ని పరిశీలించిన మంత్రి నారాయణ



నెల్లూరు, (చైతన్యరథం0: నెల్లూరులోని పరమేశ్వరి నగర్లో ఉన్న ప్రభుత్వ వక్ఫ్ బోర్డ్ స్థలాన్ని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ ఆకస్మికంగా పరిశీలించారు... ముందుగా ముస్లిం నాయకులు మంత్రి నారాయణకు శాలువాలతో ఘనంగా స్వాగతం పలికారు ...పేదలకు హై క్వాలిటీ విద్యను అందించాలన్నదే లక్ష్యంతో విఆర్ హై స్కూల్ ను ఏర్పాటు చేశామని.. ఆ పాఠశాల ఎంతోమందికి నచ్చి దాతలు ముందుకు వచ్చారన్నారు...అబ్దుల్ అజీజ్ తనవద్దకు వచ్చి వక్ఫ్ బోర్డ్ స్థలంలో పాఠశాల కావాలని ఆడిగారన్నారు.. అందులో భాగంగానే ఈ వక్ఫ్ బోర్డ్ పరిశీలించడం జరిగిందన్నారు..ఈ వక్ఫ్ బోర్డు స్థలంలో దాతల సాయంతో ఇంటర్నేషనల్ స్కూల్లో ఏర్పాటు చేస్తామని మంత్రి నారాయణ తెలిపారు.. మంత్రి నారాయణ చేస్తున్న కృషి వెలకట్టలేని స్థానిక ప్రజల హర్షం వ్యక్తం చేశారు...రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ ఛైర్మెన్ అబ్దుల్ అజీజ్ మాట్లాడరు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో ఒక వక్స్ బోర్డ్ స్థలంలో ఇంటర్నేషనల్ స్కూల్ ను కట్టబోతున్నామని అబ్దుల్ అజీజ్ హర్షం వ్యక్తం చేశారు..మంత్రి నారాయణను ప్రభుత్వ వర్క్ స్థలంలో పాఠశాల కావాలని అడిగామని... అడిగిన వెంటనే దాతల సాయంతో కృషి చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు...మంత్రి నారాయణ గారు స్థలాన్ని పరిశీలించి దాతను ఏర్పాటు చేస్తున్నందుకు నాకు చాలా సంతోషంగా ఉందని అబ్దుల్ అజీజ్ అన్నారు.. ఈ వక్ఫ బోర్డ్ స్థలంలో 13 ఎకరాల్లో 5ఎకరాలు పాఠశాలకు ,3ఎకరాలు మసీదుకు ఏర్పాటు చేస్తామన్నారు.. కొంతమంది ..వక్ఫ్ బోర్డ్ స్థలాన్ని రాజకీయాలు చేయడం సరికాదన్నారు... అడిగిన వెంటనే మంత్రి నారాయణ చేసిన చొరవకు స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి మేయర్ రూప్ కుమార్ యాదవ్, మాజీ జెడ్పిటిసి విజేత రెడ్డి, నగర అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ ..స్థానిక టిడిపి ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యం

## పెనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్

పెనమలూరు, (చైతన్యరథం): నియోజకవర్గం తాడిగడప మున్సిపాలిటీ పోరంకి పరిధిలో ప్రియ నుండి ద్వారకా వరకు 98 లక్షల రూపాయలతో డ్రైనేజీ నిర్మాణా అభివృద్ధి పనులకు శంకుస్థాపన ఎమ్మెల్యే బోడే ప్రసాద్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బోడే ప్రసాద్ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని అనుక్షణం కష్టపడుతున్నామని అన్నారు,గడిచిన వైకాపా ప్రభుత్వం అభివృద్ధి వైపు ఆలోచించకుండా నిధులన్నీ దుర్వినియోగపరచిందని, ప్రజలు ఉపయోంచిన నీరు డ్రెయిన్లు లేకపోవడం వలన రోడ్లు మీదకు వచ్చి ప్రజల నడకకు, వాహనాల రవాణాకు అడ్డంకిగా, ఉంటూ, అపరిశుభ్రత వాతావరణానికి మానసికంగా ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిసి, ప్రజల కోసం 98 లక్షల రూపాయల నిధులతో డ్రైనేజీ ఏర్పాటు కోసం శంకుస్థాపన చేశామని, అలాగే మిగిలి ఉన్న రోడ్లు డ్రెయిన్లు కూడా కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో పూర్తి చేస్తామని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



నియోజకవర్గ కార్యాలయంలో పెనమలూరు నియోజకవర్గ శాసనసభ్యులు బోడే ప్రసాద్ ఆధ్వర్యంలో, తాడిగడప మున్సిపాలిటీ తాడిగడప గ్రామానికి చెందిన మంచం సత్యనారాయణకి 2 లక్షల రూపాయలు ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు చేయబడిన ఎల్వోసీ చెక్కు పంపిణీ చేసిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు

# గోవు ఎంపిక హర్షణీయం: ఎమ్మెల్యే బోడే ప్రసాద్

పెనమలూరు, (చైతన్యరథం): తెదేపా నూతన జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎంపికైన గోపు సత్యనారాయణ, ఎమ్మెల్యే బోడే ప్రసాద్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ( బోడే ప్రసాద్ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నాయకత్వంలో ప్రజలందరికీ సంక్షేమం అభివృద్ధి అందిస్తున్నామని, మనం ప్రజలకు చేసే మంచిని విరివిగా గ్రామ స్థాయిలో ప్రజలకు వివరించేలా కృషి చేయాలని, తద్వారా కూటమి పార్టీల పటిష్టతకు కృషి చేయాలని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





కాచిగూడ - యశ్వంతపూర్ ల మధ్య ప్రయాణించే వందే భారత్ ట్రైన్ హిందూపురం రైల్వేస్టేషన్ స్టేషన్ లో కూడా ప్రయాణికులకు సౌకర్యం కల్పించేలా ఈ నెల 27 వ తేది శనివారం కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి గారు గౌరవనీయులు శ్రీ సోమన్నగారు వందే భారత్ ట్రైన్ హిందూపురం రైల్వేస్టేషన్ లో ప్రారంభిస్తున్న సందర్బంగా ఏర్పాట్లను పర్యవేక్షించిన హిందూపురం పార్లమెంట్ సభ్యులు బికె పార్థసారధి



పెనుకొండ లోని క్యాంప్ కార్యాలయానికి వివిధ సమస్యలు, కారణాలపై విచ్చేసిన ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులతో సమావేశమై వారి సమస్యలను విని పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చిన రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రి సవిత

# జిల్లా కొత్త సారథి రాజుకు అఖండ స్వాగతం




మడకశిర, (చైతన్యరథం): శ్రీసత్యసాయిజిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడిగా నియమితుడైన మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజుకు జిల్లా వ్యాప్తంగా ఉన్న కార్యకర్తలు, నాయకులు ఘన స్వాగతం పలికారు. జిల్లా నూతన రథసారథిగా బాధ్యతలు చేపట్టిన రాజుపై జిల్లా టీడీపీ నాయకులు, కార్యకర్తలు పూలవర్షం కురిపించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. మడకశిరలోని రాజు క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన అభినందన సభకు బయలుదేరిన ఎం.ఎస్.రాజుకు అనంతపురంలోని తన నివాసం నుండి నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలకడంతో పాటు భారీగా కార్లతో ర్యాలీ నిర్వహించారు. అనంతపురంలోని రాజు నివాసం నుండి అనంతపురం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం, ఎన్టీఆర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. రెండు విగ్రహాలకు ఎం.ఎస్.రాజు పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. తదనంతరం మడకశిర నియోజకవర్గంలోకి అడుగుపెట్టేముందు మడకశిర కార్యకర్తలు, నాయకులు ఎం.ఎస్.రాజుకు ఘన స్వాగతం పలికారు. రోడ్డుకు ఇరువైపుల జేసీబీలను పెట్టి, వాటిలో ఉన్న పూలతో తమ నాయకుడు రాజుపై పూలవర్షం కురిపించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. భారీగా టపాసులు కాలుస్తూ, భారీ గజమాలతో నియోజకవర్గంలోకి స్వాగతం పలికారు. మడకశిర పట్టణంలోని వాల్మీకి సర్కిల్ వద్ద ఉన్న వాల్మీకి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం అంబేద్కర్, ఎన్టీఆర్ సర్కిల్ కు భారీ ర్యాలీతో చేరుకున్నారు. అంబేద్కర్, ఎన్టీఆర్ విగ్రహాలకు ఎం.ఎస్.రాజు నివాళులు అర్పించారు.మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఇంటికి భారీ ర్యాలీతో వెళ్లిన రాజుకు తిప్పేస్వామి భారీ గజమాలతో స్వాగతం పలికారు. పెద్దఎత్తున టపాసులు కాలుస్తూ...తమ నాయకుడు ఎం.ఎస్.రాజుకు భారీ స్వాగతం పలికారు. ఎం.ఎస్.రాజును ఆత్మీయంగా ఆలింగనం చేసుకుని అభినందించారు. తిప్పేస్వామి నివాసం వద్ద ఉన్న పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎం.ఎస్.రాజుకి అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. తదనంతరం తిప్పేస్వామితో కలిసి మడకశిరలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి ఎం.ఎస్.రాజు భారీ ఊరేగింపుతో వెళ్లారు. అక్కడ ఏర్పాటు చేసిన అభినందన సభలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి, పార్టీ రాష్ట్రకార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తితో పాటు పార్టీ నాయకులు పెద్దఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా సభను ఉద్దేశించి ఎం.ఎస్.రాజు మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టేందుకు విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారకరామారావు గారు స్థాపించిన ఈ పార్టీకి నేటికీ తిరుగులేదు. ఎన్ని డొక్కు ఫ్యానులు వచ్చినా, ఈ రాష్ట్రాన్ని గాలి బ్యాచ్ తో సర్వనాశనం చేయాలని చూసినా, మన పార్టీని విధ్వంసం చేయాలని చూసినా మన పార్టీ అర అంగుళం కూడా చెక్కు చెదరలేదన్నారు. తెలుగుదేశంపార్టీ కార్యకర్త అంటే రోషంతో...సగర్వంగా మీసం మెలితిప్పేవాడే తప్ప....వంగి వంగి దండాలు పెట్టి వణికే గులాంగిరీ బ్యాచ్ కాదు. భారతదేశంలో కార్యకర్తలే అధినేతలుగా పార్టీని ముందుకు నడుపుతున్న ఏకైక పార్టీ....ఒకే ఒక్క తెలుగుదేశంపార్టీ.రాజకీయ రంగంలో అత్యంత సాధారణ వ్యక్తిని, ఏ బలం లేని వాడిని, ఈ నియోజకవర్గంపై అసలు అవగాహనే లేని నన్ను 18రోజుల ముందు పంపించి ఎమ్మెల్యేగా గెలిపించారంటే మన నాయకుడికి కార్యకర్తలపై ఎంత నమ్మకం, ఎంత విశ్వాసమో మనమంతా ఆలోచించాలి. నాయకుడి మాట అంటే అది మడకశిర కార్యకర్తలకు ఒక శిలాశాసనం అని మీరు నిరూపించారు. నాయకుడి మాటకు కట్టుబడి నన్ను అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లో విజయతీరాలకు చేర్చిన మీ రుణం నేను తీర్చలేనిది...మాటల్లో చెప్పలేనిది. నన్ను ఎమ్మెల్యేగా, మీ నాయకుడిగా ఆశీర్వదించిన మీకు నేను నాయకుడిగా కాదు......మీ సేవకుడిగా పనిచేస్తాను.....మీ ఇంటి బిడ్డగా అడుగడుగునా మీకు అండగా నిలబడతానని మరోసారి హామీ ఇస్తున్నాను. మీ అందరి ఆశీర్వాదంతో నేను చేస్తున్న పనితీరు....మన నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడం కోసం నేను పడుతున్న తాపత్రయాన్ని చూసిన మన అధినాయకులు. ఏకంగా నన్ను మన జిల్లాకు అధ్యక్షుడిని చేశారు. శ్రీ సత్యసాయిజిల్లా అధ్యక్ష పదవికి నేను నియమితుడిని అయ్యాను అంటే అది నా గొప్పతనం కానే కాదు......అది మీ గొప్పతనం....మన పార్టీ కార్యకర్తల గొప్పతనం....నాకు మీరంతా ఉన్నారని మన నాయకుడికి ఉన్న బలమైన నమ్మకం, విశ్వాసం. మడకశిర అంటే ఏదో మారుమూల ప్రాంతం కాదు....అది తెలుగుదేశంపార్టీకి కంచుకోట అనేటువంటి ఒక నమ్మకాన్ని మన నాయకుడిలో మీరు కల్పించిన ఆ విధానంతోనే నన్ను ఈ జిల్లాకు అధ్యక్షుడిని చేసింది. పార్టీ అధిష్టానం నాపై చాలా బరువైన బాధ్యతలు పెట్టింది.....అయినా మన కూటమి పాలనలో మనం చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేక....ఒకవైపు మంచి జరుగుతున్నా సరే ఏ అభివృద్ధి లేదు అని తప్పుడు కూతలు కూస్తున్నారు....తప్పుడు రాతలు రాస్తున్నారు. మేం ఎవరికీ అడ్డు వచ్చే ప్రసక్తే లేదు....మేం ఎవర్నీ అనవసరంగా కించపరచం...అది మా నైజం కాదు...మా పార్టీ నైజం అంతకన్నా కాదు. మాకు నాయకుడు చంద్రబాబుగారు ఒక క్రమశిక్షణ వ్యవస్థను ఏర్పాటు చేసి మాకు టీచర్ చెప్పినట్లుగా మంచి పాఠాలు బోధిస్తారు. మీ నాయకుడిలా బూతులు, రౌడీయిజం, గూండాయిజం, హత్యలు చేయడం మా నాయకులు మాకు నేర్పలేదు అని పేర్కొన్నారు.

# ప్రభుత్వ మెడికల్ కాలేజీలపై ప్రజలను మభ్యపెట్టే అబద్ధ ప్రచారాన్ని తిప్పికొట్టాలి

## రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు కొండారెడ్డి నరహరి ప్రసాద్

అమరావతి, (చైతన్యరథం): వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి ఇటీవల ఎన్డీఏ ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరిస్తోందని చెబుతూ "కోటి సంతకాల సేకరణ" పేరుతో ఒక మోసపూరిత కార్యక్రమాన్ని చేపట్టి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు కొండారెడ్డి నరహరి ప్రసాద్ తీవ్రంగా విమర్శించారు.పీపీపీ విధానం అంటే ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటీకరించడం కాదని, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు, నాణ్యమైన సేవలు తక్కువ ఖర్చుతో అందించడానికి తద్వారా ప్రజా సేవల్లో నాణ్యత పెంచడానికి ప్రపంచవ్యాప్తంగా అమలులో ఉన్న సక్సెస్‌ఫుల్ మోడల్ అని ఆయన స్పష్టం చేశారు.దేశంలో పీపీపీ విధానంలోనే జాతీయ రహదారులు, ఫ్లైఓవర్లు, విమానాశ్రయాలు, పోర్టులు, మెట్రో రైళ్లు, విద్యుత్ ప్రాజెక్టులు, ఆసుపత్రులు నిర్మాణం జరిగాయని, వీటివల్ల కోట్లాది ప్రజలకు ఉద్యోగాలు, రవాణా సౌకర్యాలు, వైద్య సేవలు మెరుగయ్యాయని గుర్తుచేశారు.విమానయాన రంగం లో ఢిల్లీ, హైదరాబాద్, బెంగళూరు, ముంబై వంటి పెద్ద నగరాలలో విమానాశ్రయాలుపీపీపీ పద్ధతిలో నిర్మాణం జరిగాయని దీంతో సామాన్య మధ్యతరగతి కుటుంబానికి కూడా చెందిన వారికి విమాన ప్రయాణ సౌకర్యాలు మరింత అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. దేశంలో అనేక మెట్రో ట్రైన్ ప్రాజెక్టులు పీపీపీ పద్ధతిలోనే నిర్మాణం జరిగిందని ఉదాహరణకు హైదరాబాద్ మెట్రో స్టేషన్ ఆ రాష్ట్ర ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. రెన్యువల్ ఎనర్జీ ప్రాజెక్టులు ఎన్నో దేశంలో ఆ పద్ధతిలోనే జరిగాయి. ఆరోగ్య సేవలు పీపీపీ పద్ధతిలో నిర్మాణాలు జరిగి దేశ ప్రజలకు సేవలలో మరింత నాణ్యత పెంచి ఆ సేవలను ప్రజలకు మరింత దగ్గర చేశాయని అన్నారు .దేశ రాజధాని ఢిల్లీలో 11 ప్రభుత్వ హాస్పిటల్స్ ను పి పి పి విధానంతో నిర్మించి పదివేలకు పైగా బెడ్ సౌకర్యం కల్పించడం వంటి విధానాలు జరిగాయని అన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలోనే కాదు పర్యాటకం మరియు వారసత్వ ప్రాజెక్టులు కాపాడడానికి చేపట్టే నిర్మాణంలో కూడా పి పిపి మోడల్ ఉపయోగపడుతుందని అన్నారు. ఉదాహరణకి ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో 11 పురాతన కోటలు, భవనాల విషయంలో కూడా పిపి పి పద్ధతిని ఉపయోగించారు. ఇలా ఎన్నో అనేక ప్రాజెక్టులను పిపిపి పద్ధతిలో చేపట్టి దేశ మరియు రాష్ట్రాలకు అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళుతున్నాయని తెలిపారు.ఇందులో ఏ ఒక్కటి కూడా ప్రజల నుంచి లాక్కున్న ఆస్తులు కావని, ప్రభుత్వం నియంత్రణలోనే ప్రజలకు సేవలందిస్తున్నాయని తెలిపారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజన్ మరియు లోకేష్ బాబు సమయస్ఫూర్తి తో కూడిన పాలన రాష్ట్ర అభివృద్ధి, పారదర్శకత, భవిష్యత్ తరాలకు ఉపయోగపడే మౌలిక సదుపాయాలు ఎన్నో తీసుకొచ్చారని కొనియాడారు. పీపీపీ విధానాన్ని ప్రజల సంక్షేమానికి ఎలా ఉపయోగించాలో దేశానికి చూపించిన నాయకుడు చంద్రబాబు నాయుడని కొనియాడారు.అదే విధంగా యువ నాయకుడు నారా లోకేష్ రాష్ట్ర భవిష్యత్తుపై స్పష్టమైన అవగాహనతో, విద్య, నైపుణ్యాభివృద్ధి, పరిశ్రమలపై దృష్టి పెట్టి ముందుకు తీసుకెళ్తున్నారని ప్రశంసించారు. జగన్ పాలనలో అభివృద్ధి లేకపోవడం, ప్రజల ప్రశ్నలకు సమాధానం చెప్పలేని పరిస్థితిలో భయంతో అబద్ధ ప్రచారాలు, భ్రమలు సృష్టించే ఉద్యమాలు చేస్తున్నారని విమర్శించారు. కోటి సంతకాల పేరుతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నాలను ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.ఆయన ముఖ్య మంత్రి గా ఉన్నప్పుడు రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లినా కూడా పరదాల మాటునే వెళ్ళారని అంత ధైర్యం లేని ఆ పులివెందుల పులి నేడు శాసన సభ కు రాలేకపోతున్నాడని ఎద్దేవా చేశారు.పీపీపీ విధానాలపై అవగాహన లేకుండా కావాలనే వక్రీకరించి మాట్లాడటం రాష్ట్ర అభివృద్ధికి తీరని నష్టం చేస్తుందని, ప్రజలు నిజాలను గుర్తించి అభివృద్ధి దిశగా ఆలోచించాలని కొండారెడ్డి విజ్ఞప్తి చేశారు.





## 2 రోజుల్లోనే అలర్జీ వచ్చింది..

**ఢిల్లీ వాయుకాలుష్యంపై నితిన్ గడ్కరీ కీలక వ్యాఖ్యలు**

న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం తీవ్రతపై కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ఆందోళన వ్యక్తం చేశారు. ఇందుకు తన శాఖ కూడా ఒక కారణమనే విషయాన్ని అంగీకరిస్తు న్నానని అన్నారు. బుధవారం ఢిల్లీలో మాజీ కేంద్ర సమాచార కమిషనర్ ఉదయ్ మాహూర్‌కర్ రాసిన పుస్తకావిష్కరణ కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ, భారతదేశం ఏటా రూ.22 లక్షల కోట్ల విలువైన శిలాజ ఇంధానాలను దిగుమతి చేసుకుంటోందని, ఇది కాలుష్యానికి ఒక కీలక కారణమవుతోందని అన్నారు. 'నేను ఇక్కడ రెండ్రోజులుగా ఉంటున్నాను. దీంతో ఇన్‌ఫెక్షన్ బారినపడ్డాను. ఢిల్లీ తీవ్ర కాలుష్యం గుప్పిట్లో ఉంది. నేను రవాణా శాఖ మంత్రిగా ఉన్నాను. రవాణా వల్లే 40 శాతం కాలుష్యం వస్తోంది. పెద్దఎత్తున శిలాజ ఇంధనం వాడకమే ఇందుకు కారణమవుతోంది. మనం ప్రత్యామ్నాయ పరిష్కరాలను అభివృద్ధి చేస్తున్నప్పటికీ వాటిని అందిపుచ్చుకునేందుకు ప్రజలు వెనకాడుతున్నారు' అని గడ్కరి అన్నారు. బయో ఇంధనాల వాడకం ద్వారా స్వయం సమృద్ధి భారత్ దిశగా మనం ముందుకు వెళ్లలేమా అని గడ్కరి ప్రశ్నించారు. తాను 100 శాతం ఇథనాల్‌తో కారును వాడుతున్నానని, ఇది 60 శాతం ఎలక్ట్రిసిటీని జనరేట్ చేస్తోందని, పొల్యూషన్ అనేదే లేదని చెప్పారు. గతంలోనూ నితిన్ గడ్కరి ఢిల్లీలో గాలి నాణ్యత రోజురోజుకూ పడిపోతుండటంపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ ఎప్పుడు వచ్చినా రెండు మూడురోజులే ఉంటానని, ఎప్పుడెప్పుడు వెళ్లిపోదామా అని అనుకుంటానని చెప్పారు.

## జ్ఞాన్‌పీఠ్ అవార్డు గ్రహీత కన్నుమూత

ప్రసిద్ధ హిందీ రచయిత, జ్ఞాన్‌పీఠ్ అవార్డు గ్రహీత వినోద్ కుమార్ శుక్లా కన్నుమూశారు. 88 ఏళ్ల శుక్లా వయో సంబంధిత అనారోగ్యం కారణంగా మంగళవారం తుది శ్వాస విడిచారు. హిందీ సాహిత్యంలో ప్రసిద్ధి గాంచిన శుక్లాను భారతదేశ అత్యున్నత సాహిత్య పురస్కారమైన జ్ఞాన్‌పీఠ్ వరించింది. వినోద్‌కుమార్ శుక్లా 1937 జనవరి 01న ఛత్తీస్‌గఢ్‌లోని రాజ్‌నంద్‌గావ్‌లో జన్మించారు. చిన్ననాటి నుంచి హిందీ సాహిత్యంపై మక్కువ పెంచుకున్న ఆయన.. అందులో తనకంటూ ప్రత్యేక స్థానం కల్పించుకున్నారు. ఖిలేగాతో దేఖేంగే, ఏక్ చుప్పీ జగాహ్, దీవార్ మే ఏక్ ఖిర్కీ రహతీ థీ, నౌకర్ కీ కమీజ్ మొదలగు నవలలను రచించారు శుక్లా. సాధారణ వ్యక్తుల భావోద్వేగాలను తన రచనల ద్వారా కళ్లకు కట్టినట్లు వివరిస్తారని ఆయనకు పేరుంది. 'దీవార్ మే ఏక్ ఖిర్కీ రహతీ థీ' రచనకు గానూ 1999లో సాహిత్య అకాడమీ అవార్డు పొందారు శుక్లా. ఆయన ప్రతిభను మెచ్చి.. ఈ ఏడాది 59వ జ్ఞాన్‌పీఠ్ అవార్డుకు ఎంపికయ్యారు. శుక్లా మరణంపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ సంతాపం వ్యక్తం చేశారు.

# ఇస్రో ప్రస్థానంలో మరో విజయకేతనం



**◆ నింగిలోకి దూసుకెళ్లిన ఎల్వీఎం3-ఎం6**

తిరుపతి: భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ ప్రస్థానంలో మరో మైలురాయి చేరింది. బుధవారం ఉదయం 8:54 గంటలకు ఎల్వీఎం-3 ఎం-6 రాకెట్ ప్రయోగాన్ని నిర్వహించింది ఇస్రో. శ్రీహరి కోటలోని సతీశ్ ధవన్ స్పేస్ సెంటర్-షార్ నుంచి అమెరి కాకు చెందిన కొత్త తరం కమ్యూనికేషన్ ఉపగ్రహం బ్లూ బర్డ్ బ్లాక్-2ను కక్ష్యలోకి పంపారు. 6,400 కిలోల బరువు గల ఈ భారీ ఉపగ్రహాన్ని మోసుకెళ్లే క్రమంలో నిప్పులు చిమ్ముకుంటూ నింగిలోకి ఎగిసింది రాకెట్. నిర్దేశిత కక్ష్యలో15.07 నిమిషాల్లో రాకెట్ మూడు దశలు పూర్తవగానేలో ఎర్త్ ఆర్బిట్(లియో)లోకి ఉపగ్రహాన్ని ప్రవేశపెట్టనుంది. అమెరికాకు చెందిన ఏఎస్‌టీ స్పేస్ మొబైల్ సంస్థతో సంయుక్తంగా ఈ ప్రయోగాన్ని నిర్వహించింది ఇస్రో వాణిజ్య విభాగం న్యూ స్పేస్ ఇండియా లిమిటెడ్. తన బాహుబలి రాకెట్ ద్వారా ఇస్రో సరికొత్త రికార్డు నెలకొల్పనుంది.

# రూ.12,015 కోట్లతో ఢిల్లీ మెట్రో విస్తరణ

న్యూఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన బుధవారం నాడు జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో కీలక నిర్ణయం తీసుకున్నారు. ఢిల్లీ మెట్రో ఫేజ్ 5(ఏ) విస్తరణకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇందుకోసం రూ.12,015 కోట్లు కేటాయించారు. 13 కొత్త స్టేషన్లను కలుపుతూ 16 కిలోమీటర్ల మేరకు ఈ విస్తరణ పనులు చేపడతారు. దీంతో రాబోయే మూడేళ్లలో ఈ ర్యాపిడ్ ట్రాన్స్‌పోర్ట్ నెట్‌వర్క్ 400 కిలోమీటర్ల మార్క్‌ను చేరనుంది. ఫేజ్ 5 (ఏ)లో భాగంగా 16 కిలోమీటర్ల మేర 3 నూతన కారిడార్లను ఢిల్లీ మెట్రో



కార్పొరేషన్ (డీఎంఆర్‌సీ) నిర్మించనున్నట్టు కేబినెట్ సమావేశానంతరం కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ మీడియాకు తెలిపారు. ఢిల్లీ మెట్రో చరిత్రలో ఇదొక మైలురాయని చెప్పారు. ఈ ప్రాజెక్టుతో 33,000 టన్నుల కర్బన ఉద్గారాలను తగ్గించవచ్చని, రాబోయే మూడేళ్లలో ఈ ప్రాజెక్టు పూర్తవుతుందని అంచనా వేస్తున్నామని తెలిపారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే ఢిల్లీ మెట్రో ఆపరేషనల్ లెంగ్త్ 400 కిలోమీటర్లను అధిగమిస్తుందని, ప్రపంచంలోనే అతి పెద్ద అర్బన్ రైల్ నెట్‌వర్క్‌గా నిలుస్తుందని వివరించారు.

# నీట్, జేఈఈ పరీక్షలకు ముఖ గుర్తింపు

నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ కీలక నిర్ణయం తీసుకుంది. వచ్చే ఏడాది నుంచి నిర్వహించే నీట్, జేఈఈ లాంటి ముఖ్యమైన ప్రవేశ పరీక్షలకు ముఖ గుర్తింపు ధృవీకరణ విధానాన్ని అవలంబించేందుకు ప్లాన్ చేస్తోందని సంబంధిత అధికారులు వెల్లడించారు. ఈ మేరకు అభ్యర్థులు దరఖాస్తు చేసుకునే సమయంలోనే లైవ్ ఫొటోగ్రాఫ్ ఆప్షన్‌ను ప్రవేశపెట్టేందుకు ఏజెన్సీ చర్యలు చేపట్టిందని తెలిపారు. జేఈఈ మెయిన్స్, నీట్ యూజీ సహా ఎన్టీఏ నిర్వహించే అన్ని ప్రధాన పరీక్షలలో ఈ కొత్త వ్యవస్థ అమలుకాను న్నట్టు తెలుస్తోంది. నీట్ యూజీ-2025 సందర్భంగా ఢిల్లీలోని ఎంపిక చేసిన పరీక్షా కేం ద్రాలలో ఆధార్ సంబంధిత ముఖ ప్రామాణీకరణను పరీక్షించడం విజయవంతం కావడంతో ఈ నిర్ణయం తీసుకున్న ట్టు అధికారులు తెలిపారు. యూనిక్



ఐడెంటిఫికేషన్ ఆథారిటీ ఆఫ్ ఇండియా సహకారంతో ఎన్టీఏ ప్రస్తుత పరీక్షా ప్రొటోకాల్‌తో పాటు నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ అభివృద్ధి చేసిన డిజిటల్ సిస్టమ్‌లతో వీటిని అనుసంధానించి నట్టు పేర్కొన్నారు. 2026 నుంచి అన్ని ప్రధాన పరీక్షల్లో ఈ పద్ధతిని ప్రవేశపెట్టేందుకు నిర్ణయం తీసుకున్నారు.

# ఈ ఏడాది దేశ రాజకీయాల్లో కీలక పరిణామాలివే

ప్రపంచ రాజకీయాలు ఒక ఎత్తయితే.. భారత దేశ రాజకీయాలు మరో ఎత్తు. దేశ రాజకీయాల్లో ఎప్పుడు ఏం జరుగుతుందో ఎవ్వరమూ చెప్పలేం. ప్రతీ సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా దేశ రాజకీయాల్లో ఆసక్తికరమైన సంఘటనలు చాలా జరిగాయి. అవి ఏంటో ఓ లుక్కేద్దాం.

**ఢిల్లీ ఎన్నికలు..బీజేపీ విజయం**

దాదాపు రెండు దశాబ్దాల తర్వాత బీజేపీ మళ్లీ దేశ రాజధాని ఢిల్లీలో అధికారంలోకి వచ్చింది. బీజేపీ విజయం ఢిల్లీ రాజకీయాలనే పూర్తిగా మార్చేసింది. మొత్తానికి దేశ రాజధానిలో రాజకీయ సమీకరణాలు మారిపోయాయి. అధికారంలోకి వచ్చిన తర్వాత ఢిల్లీకి సీఎంగా ఓ మహిళను నియమించటం బీజేపీకి ప్లస్ అయిందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

**వివాదాల 'సర్'**

ది ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా (ఈసీఐ) తీసుకొచ్చిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సార్) వివాదాలకు దారి తీసింది. ప్రతిపక్ష పార్టీలు నిరసనలకు దిగాయి. మరీ ముఖ్యంగా పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సార్‌పై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్లమెంట్‌లో కూడా సార్ ప్రధాన చర్చనీయాంశంగా మారిపోయింది.

**కీలక బిల్లుల ఆమోదం**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో 'వీబీ జీ రామ్ జీ' పేరుతో తీసుకువచ్చిన బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. ఈ బిల్లుతో పాటు అణు ఇంధన రంగంలో ప్రైవేట్ భాగస్వా మ్యాన్ని ఆహ్వానించేందుకు ఉద్దేశించిన శాంతి బిల్లు, బీమా రంగంలో విదేశీ పెట్టుబడుల పరిమితిని 100 శాతానికి పెంచే బీమా సవరణ బిల్లు (సబ్ కా బీమా సబ్ కా రక్ష)ను, మణిపూర్ గూడ్స్ అండ్ సర్వీసెస్ ట్యాక్స్(రెండవ సవరణ) బిల్లు 2025లకు లోక్‌సభ ఆమోదం తెలిపింది.

**బీహార్ ఎన్నికలు**

బీహార్ రాజకీయాలకు దేశ రాజకీయాల్లో ఓ ప్రత్యేక స్థానం ఉంది. 2025 నవంబర్ నెలలో జరిగిన బీహార్ అసెంబ్లీ ఎన్నికలు రసవత్త రంగా సాగాయి. ఎన్డీఏ కూటమి, మహాగఠ్‌బంధన్‌ల మధ్య పోరు భీకరంగా సాగింది. అయినా కూడా వార్ వన్ సైడ్ అయింది. ఎన్డీఏ కూటమి భారీ విజయం సాధించింది. బీహార్ శాసనసభలో 243 స్థానాలు ఉండగా.. మెజారిటీకి 122 సీట్లు అవసరం. 243 స్థానాలకు గానూ ఎన్‌డీఏ కూటమి 202 సీట్లు గెలిచింది. తేజస్వి సారథ్యంలోని మహాగఠ్ బంధన్ కేవలం 35 సీట్లకే పరిమితం అయింది.




**థాక్రే సోదరుల అపూర్వ కలయిక..**

థాక్రే సోదరులు రాజ్ థాక్రే, ఉద్ధవ్ థాక్రేలు 20 ఏళ్ల తర్వాత ఒకే వేదికపై కనిపించారు. తమ గొడవల్ని పక్కన పెట్టి కలిసిపోయారు. ఈ అపూర్వ కలయికకు గత జులై నెలలో జరిగిన 'మెగా విక్టరీ' ర్యాలీ వేదికైంది. ఇద్దరూ కలిసి ఒకే వేదికను పంచుకున్నారు. మూడు భాషల విధానం విషయంలో మహారాష్ట్ర ప్రభుత్వం వెనక్కు తగ్గిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో శివసేన (యూబీటీ), మహారాష్ట్ర నవ్ నిర్మాణ సేన (ఎమ్ఎన్ఎస్)లు కలిసి 'మెగా విక్టరీ' ర్యాలీ నిర్వహించాయి. ఈ విజయోత్సవ ర్యాలీలో థాక్రే సోదరులు పాల్గొన్నారు.

**ఓట్ చోరీ ఆరోపణలు**

ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ 'ఓట్ చోరీ' ప్రచారాన్ని ముమ్మరంగా చేపట్టింది. ప్రచారంలో భాగంగా కేంద్ర ఎన్నికల సంఘంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేస్తూ ఉన్నారు. ఓటర్ల పేర్లను నకిలీ లాగిన్‌ల సాయంతో తొలగించారని రాహుల్ గాంధీ అన్నారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్‌కుమార్ 'ఓట్ల దొంగలను' రక్షిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ఓటర్లను లక్ష్యంగా చేసుకుని పేర్లను డిలీట్ చేశారని అన్నారు. మహిళలు, దళితులు, ఆదివాసీల ఓట్లను దొంగిలించారని చెప్పారు.

**ఆపరేషన్ సిందూర్‌పై మోదీ ప్రసంగాలు**

ఏప్రిల్ 22వ తేదీన జమ్మూకాశ్మీర్‌లోని పహల్గామ్ లోయలో ముగ్గురు ఉగ్రవాదులు ఘాతుకానికి ఒడిగట్టారు. 26 మంది అమాయక పర్యాటకుల్ని కాల్చి చంపేశారు. ఉగ్రవాదులకు, వారిని సపోర్టు చేస్తున్న పాకిస్థాన్‌కు గుణపాఠం చెప్పడానికి భారత ప్రభుత్వం ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. భారత వైమానిక దళం మే 7వ తేదీన పాకిస్థాన్, పాకిస్థాన్ ఆక్రమిత కాశ్మీర్‌లోని 9 ఉగ్రవాద స్థావరాలపై దాడులు చేసింది. 100 మంది దాకా ఉగ్రవాదులు చనిపోయారు. ఆపరేషన్ సిందూర్‌పై పార్లమెంట్, లోక్‌సభ వర్షాకాల సమావేశాల్లో ప్రధాని నరేంద్రమోదీ భావోద్వేగ పూరిత ప్రసంగాలు చేశారు. ఎక్కువగా ఈ అంశంపైనా చర్చ జరిగింది.

# వ్యూహాత్మక ప్రణాళికతో డ్రాగన్!

**- జాతీయ పునరుజ్జీవం లక్ష్యంతో చైనా అడుగులు**
**- రాజీపడని ప్రయోజనాల జాబితాలో అరుణాచల్‌ప్రదేశ్**
**- ఆసక్తికరంగా పెంటగాన్ నివేదిక**

తాము రాజీపడని ప్రయోజనాల్లో అరుణాచల్‌ప్రదేశ్ ఒకటిగా చైనా భావిస్తున్నట్టు అమెరికా కాంగ్రెస్‌కు ఇచ్చిన నివేదికలో పెంటగాన్ పేర్కొంది. 2049 నాటికి తాను అనుకొంటున్న పూర్వవైభవాన్ని అందుకోవాలన్న లక్ష్యంతో చైనా ఉన్నట్టు పేర్కొంది. చైనా తన నాయకత్వ పరిధిని మరింత విస్తరించాలని భావిస్తున్నట్టు పేర్కొంది. తైవాన్, సెంకాకు ద్వీపాలతోపాటు భారత్‌లోని అరుణాచల్‌ప్రదేశ్‌లు బీజింగ్ విస్తృత జాతీయ భద్రతా ప్రణాళికల్లో భాగమైందని వెల్లడించింది. జాతీయ పునరుజ్జీవంలో భాగంగా తైవాన్‌వంటి ముఖ్య భూభాగాలను చేర్చుకోవడం కీలకమని బీజింగ్ భావిస్తున్నట్టు పెంటగాన్ నివేదిక తెలిపింది. జాతీయ పునరుజ్జీవానికి బీజింగ్ మూడు ప్రధాన ప్రయోజనాలను లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలిపింది. అందులో చైనా కమ్యూనిస్ట్ పార్టీపై నియంత్రణ,



దేశ ఆర్థికాభివృద్ధితోపాటు.. సార్వభౌమాధికారం, ప్రాదేశిక వాదనలు కొనసాగించడం వంటివి అందులో ఉన్నట్టు పేర్కొంది. సీసీపీ తన పాలనకు దేశం బయట, లోపలనుంచి వచ్చే విమర్శలతో ఎదురయ్యే ముప్పు విషయంలో చాలా అప్రమత్తంగా ఉంటుందని తెలిపింది. తనకు వ్యతిరేకంగా హాంకాంగ్, షింజియాంగ్, టిబెట్, తైవాన్లలో ఉండే రాజకీయ నాయకులు, పార్టీలపై బాహ్యాశక్తులకు ప్రభావితమైన వేర్పాటువాదులుగా ముద్ర వేసిందని వెల్లడించింది.

వాస్తవాధీన రేఖ (ఎల్‌ఏసీ) వెంబడి కొనసాగుతున్న ఉద్రిక్తతలకు ముగింపు పలుకుతూ.. భారత్–చైనా మధ్య కుదిరిన గస్తీ ఒప్పందం గురించీ పెంటగాన్ తన నివేదికలో ప్రస్తావించింది. గతేడాది బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశం సందర్భంగా చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్, భారత ప్రధాని మోదీ మధ్య ద్వైపాక్షిక భేటీ ఇరుదేశాల మధ్య సంబంధాల పునరుద్ధరణకు నాంది పలికిందని తెలిపింది. భారత్‌తో ద్వైపాక్షిక సంబంధాలను కొనసాగించడానికి వాస్తవాధీన రేఖ (ఎల్ఏసీ) వెంబడి తగ్గిన ఉద్రిక్తతలను ఉపయోగించుకోవాలని చైనా భావిస్తోందని తెలిపింది. అమెరికా–భారత్ సంబంధాలు మరింత బలపడకుండా ఉండేలా జాగ్రత్త పడుతోందని అభిప్రాయపడింది. ఇక, చైనా చర్యలు, వాదనలను భారత్ ఎప్పటికప్పుడూ ఖండిస్తూ వస్తోన్న విషయాన్ని గుర్తుచేసింది.

## వలసదారుల పిల్లలపై విషం!

**అమెరికాకు వాళ్ల పిల్లలు చేసిందేమీ లేదు - ట్రంప్ సలహాదారు స్టీఫెన్ అనుచిత వ్యాఖ్యలు**

వలసదారుల పిల్లలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సలహాదారు స్టీఫెన్ మిల్లర్ విషంగక్కారు. 70 ఏళ్లుగా వలసదారులకు పుట్టిన మిలియన్ల మంది పిల్లలు అమెరికాకు చేసింది తక్కువేనని వ్యాఖ్యలు చేశారు. సోమాలియా వలసదారులను ఉదాహరణగా చూపుతూ ఫాక్స్ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో అందరిపైనా వ్యాఖ్యలు చేశారు. "ఇన్ని వలస సమూహాల్లో ఏ ఒక్కతరం విజయవంతం కాలేదు. వీరంతా అమెరికాకు చేసింది ఏమీ లేదు. అందుకు సోమాలియా స్పష్టమైన ఉదాహరణ. సంక్షేమ పథకాలను భారీస్థాయిలో వినియోగించుకుంటున్నారు.



నేర కార్యకలాపాల్లో వీరి సంఖ్య పెరుగుతూనే ఉంది" అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. జన్మతః పౌరసత్వం కల్పించే పద్ధతిని రద్దు చేస్తూ జారీ చేసిన కార్యనిర్వాహక ఆదేశాన్ని సమర్థించాలని ట్రంప్ యంత్రాంగం అమెరికా సుప్రీంకోర్టుకు విజ్ఞప్తి చేస్తోన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో మిల్లర్ నుంచి స్పందన వచ్చింది. తాత్కాలిక ప్రాతిపదికన లేదా అక్రమంగా అమెరికాలోకి ప్రవేశించిన తల్లిదండ్రులు ఇక్కడే పిల్లల్ని కన్నప్పుడు.. ఆ పిల్లలకు జన్మతః లభించే పౌరసత్వాన్ని రద్దు చేస్తూ ట్రంప్ ఆదేశాలు జారీ చేసిన విషయం విదితమే. ట్రంప్ యంత్రాంగ అప్పీలుపై కోర్టు విచారణ జరిపి ప్రభుత్వం జన్మతః పౌరసత్వంపై విధించిన ఆంక్షలు రాజ్యాంగబద్ధమైనవా, కావా అన్నది తేలుస్తుంది.

## కెనడాలో భారతీయ మహిళ హత్య

**-హంతకుడిగా అనుమానిస్తూ గపూరీ కోసం వేట**

కెనడాలో భారతీయ మహిళ హిమాన్షీ ఖురాన హత్యకు గురైంది. ఈ కేసులో అనుమానితుడిగా భావిస్తున్న అబ్దుల్ గపూరీ కోసం టొరెంటో పోలీసులు గాలిస్తున్నారు. ఈనెల 19న ఖురాన అదృశ్యమైనట్టు తొలుత పోలీసులకు సమాచారం వచ్చింది. దీంతో ఆమె కోసం గాలింపు చర్యలు చేపట్టారు. మరుసటి రోజు ఓ ఇంటిలో ఆమె మృతదేహాన్ని కనుగొన్నారు. ప్రాథమిక దర్యాప్తు ఆధారంగా పోలీసులు దీన్ని హత్యగా పేర్కొన్నారు. ఆమెపై లైంగిక దాడి కూడా జరిగినట్టు అనుమానిస్తున్నారు. ఈ కేసుకు సంబంధించి అబ్దుల్ గపూరీ (32)ని నిందితుడిగా భావిస్తున్నారు. అతడిని పట్టుకునేందుకు దేశవ్యాప్తంగా గాలింపు చర్యలు చేపట్టారు. వీరిద్దరికీ ముందునుంచే పరిచయమున్నట్టు పోలీసుల దర్యాప్తులో తేలింది. ఈ ఘటనపై కెనడాలోని భారత రాయబార కార్యాలయం స్పందించింది. ఖురాన హత్య తమను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని



పేర్కొంది. బాధితురాలి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసింది. స్థానిక కెనడా అధికారుల సమన్వయంతో బాధిత కుటుంబానికి సాధ్యమైన సహాయం అందించేందుకు కృషి చేస్తున్నట్టు వెల్లడించింది. హత్య దర్యాప్తునకు సంబంధించి నిందితుడిని కనుగొనేందుకు స్థానిక పోలీసులతో కలిసి పని చేస్తున్నట్టు తెలిపింది.

**కాలిఫోర్నియాలో..**

## 30మంది భారతీయ డ్రైవర్ల అరెస్ట్

అమెరికాలోని కాలిఫోర్నియాలో ఇమిగ్రేషన్ చెక్ పోస్టులవద్ద బోర్డర్ పెట్రోల్ ఏజెంట్లు 49మంది అక్రమ వలసదారులను అరెస్టు చేసినట్టు యూఎస్ కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ పేర్కొంది. వారిలో 30మంది భారతీయులున్నట్టు తెలిపింది. వీరిలో కొందరు కమర్షియల్ ట్రక్ డ్రైవర్ లైసెన్స్‌లతో సెమీ ట్రక్కులు నడుపుతున్నట్టు, మరికొందరు అక్రమంగా నివసిస్తున్నట్టు



గుర్తించి వారిని అదుపులోకి తీసుకున్నట్టు అధికారులు వెల్లడించారు. అమెరికాలో ఇటీవల జరిగిన ట్రక్కు ప్రమాదాల్లో పలువురు ప్రాణాలు కోల్పోవడంతో ట్రంప్ సర్కారు విదేశీ ట్రక్కు డ్రైవర్లకు వర్క్ వీసాలు, కమర్షియల్ డ్రైవింగ్ లైసెన్స్‌ల జారీని ఇప్పటికే నిలిపివేసింది. ప్రస్తుతం వాణిజ్య డ్రైవింగ్ లైసెన్స్‌లతో సెమీ ట్రక్కులను నడుపుతున్న వారిపై దృష్టి సారించింది. ఇందులో భాగంగా నవంబర్ 23నుంచి డిసెంబర్ 12 మధ్య బోర్డర్ ప్రొటెక్షన్ ఏజెంట్లు నిర్వహించిన ఆపరేషన్‌లో వాణిజ్య డ్రైవింగ్ లైసెన్స్‌లతో సెమీట్రక్కులు నడుపుతున్న 42మంది అక్రమ వలసదారులను అదుపులోకి తీసుకున్నారు. వారిలో 30మంది భారత్‌కు చెందినవారు కాగా మిగిలినవారు చైనా, మెక్సికో, రష్యా, తుర్కియే మొదలైన దేశాలకు చెందినవారని అధికారులు వెల్లడించారు. అనంతరం కాలిఫోర్నియాలోని వాణిజ్య ట్రక్కింగ్ కంపెనీలను లక్ష్యంగా చేసుకొని చేపట్టిన ఆపరేషన్ 'హైవే సెంటినెల్'లో మరో ఏడుగురు అక్రమ వలసదారులను అరెస్టు చేసినట్టు తెలిపారు. దీంతో ఇప్పటివరకు అరెస్టయిన వారి సంఖ్య 49కు చేరింది. వలస చట్టాల ఉల్లంఘనలను నివారించడం, దేశంలోని హైవేలను రక్షించడం కోసం ఈ చర్యలు తీసుకుంటున్నామన్నారు.

## మీకూ అదే గతి.. జాగ్రత్త!

**- హాదీ హత్యోదంతంపై యూనస్‌కు హెచ్చరిక**
**- అది ప్రభుత్వ హత్యేనంటూ హాదీ సోదరుడి ఆగ్రహం**



రాజకీయ అస్థిరత నెలకొన్న బంగ్లాదేశ్‌లో నానాటికీ పరిస్థితులు మరింత దిగజారుతున్నాయి.. యువనేత ఉస్మాన్ హాదీ హత్యలో ప్రభుత్వ ప్రమేయం ఉందన్న ఆరోపణలు తాత్కాలిక ప్రభుత్వాధినేత మహమ్మద్ యూనస్‌ను చిక్కుల్లో పడేస్తున్నాయి. అదే సమయంలో అవామీ లీగ్ పార్టీపై నిషేధం విధించడంపై అమెరికా ఆందోళన వ్యక్తం చేయడం కూడా యూనస్ సర్కారును ఇబ్బంది పెడుతోంది.

**పారిపోవాల్సి వస్తుంది జాగ్రత్త..!**

యువ నాయకుడు, ఇంకిలాబ్ మోంచో నేత షరీఫ్ ఉస్మాన్ హాదీ హత్యతో ఇటీవల తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న సంగతి తెలిసిందే. దీనిపై హాదీ సోదరుడు తాజాగా సంచలన ఆరోపణలు చేశారు. హాదీ హత్యలో యూనస్ ప్రభుత్వంలోని కీలక వ్యక్తుల హస్తమున్నట్లు ఆరోపించారు. "ఉస్మాన్ హాదీని మీరే (యూనస్ ప్రభుత్వాన్ని ఉద్దేశిస్తూ) చంపేశారు. ఈ ఘటనను ఉపయోగించుకొని వచ్చే ఏడాది జరగాల్సిన ఎన్నికలు రద్దు చేయాలని చూస్తున్నారు. నా సోదరుడి హత్యపై వేగంగా దర్యాప్తు జరిపి హంతకులను పట్టుకోవాలి. హాదీకి న్యాయం జరగకపోతే.. మీరు కూడా ఏదోకరోజు బంగ్లాదేశ్‌ను వీడి పారిపోవాల్సిన పరిస్థితి వస్తుంది జాగ్రత్త..!" అని ఉస్మాన్ హాదీ సోదరుడు ఒమర్ హెచ్చరించాడు. విద్యార్థి ఉద్యమంతో గతేడాది షేక్ హసీనా ప్రభుత్వాన్ని గద్దె దించడంలో హాదీ కీలక పాత్ర పోషించిన సంగతి తెలిసిందే. ఆ ఉద్యమంతో హసీనా దేశం వీడాల్సి వచ్చింది. ఆ పరిణామాలను ఉద్దేశిస్తూనే హాదీ సోదరుడు పరోక్షంగా యూనస్‌ను హెచ్చరించారు.

**అమెరికా ఆందోళన..**

మాజీ ప్రధాని షేక్ హసీనాకు చెందిన అవామీ లీగ్ పార్టీపై బంగ్లాదేశ్ ప్రభుత్వం నిషేధం విధించింది. దీంతో వచ్చే ఏడాది ఎన్నికల్లో ఆ పార్టీ పోటీ చేసే అవకాశం లేకుండాపోయింది. దీనిపై అమెరికా చట్టసభ్యులు కొందరు ఆందోళన వ్యక్తం చేశారు. పారదర్శక, స్వేచ్ఛాయుత విధానంలో ప్రభుత్వాన్ని ఎన్నుకొనే హక్కు బంగ్లాదేశ్ పౌరులకు ఉందని పేర్కొన్నారు. అన్ని రాజకీయ పార్టీలతో కలిసి ఎన్నికలు నిర్వహించేందుకు తాత్కాలిక ప్రభుత్వం కృషి చేయాలన్నారు. అవామీ లీగ్‌పై నిషేధాన్ని పునఃసమీక్షించాలని వారు సూచించారు.

**ఆమెను తొలగిస్తారా, లేదా?**

మరోవైపు బంగ్లాదేశ్‌లో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతూనే ఉన్నాయి. ఇటీవల పలు మీడియా సంస్థలపై ఆందోళనకారులు దాడి చేసిన సంగతి తెలిసిందే. తాజాగా మరో మీడియా సంస్థకు బెదిరింపులు వచ్చాయి. గ్లోబల్ టీవీ హెడ్ నాజ్నిన్ మున్నీని తొలగించాలని, లేదంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని కొందరు బెదిరింపులకు పాల్పడ్డారు.

# విజయ్ హజారే ట్రోఫీలో రికార్డులు

- 50 ఓవర్లలో 574 పరుగులు చేసిన బీహార్ జట్టు
- వైభవ్ సూర్యవంశీ వీరబాదుడు

విజయ్ హజారే ట్రోఫీలో భాగంగా బీహార్–అరుణాచల్ ప్రదేశ్ రాంచీ వేదికా తలపడుతున్నాయి. టాస్ గెలిచిన బీహార్ తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. నిర్ణీత 50 ఓవర్లలో రికార్డు స్థాయిలో 6 వికెట్ల నష్టానికి 574 పరుగులు చేసింది. ఇది విజయ్ హజారే ట్రోఫీ చరిత్రలోనే అత్యధిక స్కోరు. ఇంతకు ముందు ఈ రికార్డు తమిళనాడు పేరిట ఉంది. ఆ జట్టు 2022లో అరుణాచల్ ప్రదేశ్ మీద 2 వికెట్లు కోల్పోయి 506 పరుగులు చేసింది. ప్రస్తుతం ఆ రికార్డును బీహార్ బ్రేక్ చేసింది. రెండు సందర్భాల్లోనూ ప్రత్యర్థి జట్టు అరుణాచల్ ప్రదేశ్ కావడం గమనార్హం. బీహార్ బ్యాటర్లలో వైభవ్ సూర్యవంశీ (190), ఆయుశ్ లోహరుక(116), సకిబుల్ గని (128) భారీ సెంచరీలతో విరుచప డ్డారు. పీయూశ్ సింగ్(77) హాఫ్ సెంచరీ నమోదు చేశాడు. మూడు సెంచరీలు, ఓ హాఫ్ సెంచరీతో ఆ జట్టు భారీ స్కోరు చేయగలిగింది. బీహార్ బ్యాటర్లో వైభవ్ సూర్యవంశీ 36 బంతుల్లో సెంచరీ చేస్తే.. సకిబుల్ గని 32 బంతుల్లోనే శతకం బాదేశాడు.



**రెండు ప్రపంచ రికార్డులు బద్దలు**

టీమిండియా యువ సంచలనం 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ.. ఫార్మాట్ ఏదైనా తన బ్యాటుతో ప్రత్యర్థులకు చుక్కలు చూపిస్తున్నాడు. క్రీజులోకి దిగాడంటే సెంచరీ మోత మోగాల్సిందే అన్నట్లు విరుచుకుపడుతున్నాడు. తాజాగా విజయ్ హజారే ట్రోఫీలో బీహార్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న వైభవ్ 84 బంతుల్లో 190 పరుగులు చేసి ఔరా అనిపించాడు. ఈ క్రమంలో రెండు ప్రపంచ రికార్డులను తన పేరిట లిఖించుకున్నాడు. లిస్ట్–ఏ క్రికెట్‌లో శతకం సాధించిన అత్యంత పిన్న వయస్కుడిగా వైభవ్ చరిత్ర సృష్టించాడు. కేవలం 36 బంతుల్లోనే తొలి లిస్ట్–ఏ సెంచరీ పూర్తి చేశాడు. ప్రొఫెషనల్ వన్డే టోర్నీలోనూ 14 ఏళ్ల వయసులో శతకం సాధించిన తొలి ఆటగాడిగా రికార్డు నెలకొల్పాడు. భారతీయులలో వేగవంతమైన లిస్ట్–ఏ శతకాల జాబితాలో అతడు రెండో స్థానంలో నిలిచాడు. గత ఏడాది అన్మోల్‌ప్రీత్ సింగ్(35 బంతుల్లో) అగ్రస్థానంలో ఉన్నాడు. శతకం తర్వాత మరింత ఉగ్రరూపం దాల్చిన వైభవ్ కేవలం 54 బంతుల్లోనే 150 పరుగుల మార్క్‌ను దాటాడు. దీంతో లిస్ట్–ఏ క్రికెట్‌లో అత్యంత వేగంగా 150 పరుగులు చేసిన ఆటగాడిగా ప్రపంచ రికార్డు సృష్టించాడు. ఇంతకు ముందు ఈ రికార్డు ఏబీ డివిలియర్స్ (64 బంతులు) పేరిట ఉండేది. డబుల్ సెంచరీ రికార్డును కూడా బద్దలు కొట్టే దిశగా సాగిన వైభవ్.. 190 వ్యక్తిగత స్కోరు వద్ద ఔటయ్యాడు. అయినా అతడి ఇన్నింగ్స్ క్రికెట్ అభిమానులను మంత్రముగ్ధులను చేసింది. 16 ఫోర్లు, 15 భారీ సిక్సర్లతో 226.19 స్ట్రైక్‌రేట్‌తో ఆడి అరుణాచల్ బౌలర్లను వణికించాడు.

**సూర్యవంశీని వెనక్కి నెట్టిన ఇషాన్ కిషన్**

విజయ్ హజారే ట్రోఫీలో రికార్డుల రికార్డులు నమోదవుతున్నాయి. బీహార్ తరపున వైభవ్ సూర్యవంశీ 36 బంతుల్లో సెంచరీ చేసిన విషయం తెలిసిందే. అత్యంత వేగంగా సెంచరీ చేసిన భారత రెండో ఆటగాడిగా వైభవ్ నిలిచాడు. అయితే తాజాగా స్టార్ ప్లేయర్ ఇషాన్ కిషన్ ఆ రికార్డును బద్దలు కొట్టాడు. జార్ఖండ్‌కు నాయకత్వం వహిస్తున్న ఇషాన్.. కర్నాటకతో మ్యాచులో కేవలం 33 బంతుల్లోనే శతకం బాదేశాడు. వైభవ్ సూర్యవంశీ రికార్డును బద్దలు కొట్టి ఇషాన్ ముందుకు దూసుకెళ్లాడు. ఈ జాబితాలో అన్మోల్ ప్రీత్ సింగ్ అగ్రస్థానంలో ఉండగా.. రెండో స్థానంలో ఇషాన్ కిషన్.. మూడో స్థానంలో వైభవ్ సూర్యవంశీ కొనసాగుస్తున్నారు. ఇషాన్ కిషన్ జార్ఖండ్ తరపున ఆరో స్థానంలో బ్యాటింగ్ దిగి అద్భుతమైన ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు. 39 బంతుల్లో ఏడు ఫోర్లు, 14 సిక్సర్లతో 125 పరుగులు చేశాడు. ఇటీవలే జరిగిన సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలోనూ అద్భుతమైన ఫామ్‌లో ఉండి అజేయ సెంచరీ బాదిన విషయం తెలిసిందే. ఆ ప్రదర్శన తర్వాత ఇషాన్ కిషన్‌కు టీ20 ప్రపంచ కప్ 2026లో చోటు దక్కిన విషయం తెలిసిందే.




## అత్యాచార ఆరోపణలు..
# యశ్ దయాళ్‌కు షాక్

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు స్టార్ బౌలర్ యశ్ దయాళ్ మరింతగా చిక్కుల్లో పడ్డాడు. రాజస్థాన్‌కు చెందిన ఓ మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడ్డాడంటూ అతడిపై కేసు నమోదైన సంగతి తెలిసిందే. ఈ కేసులో అతడికి ఎదురుదెబ్బ తగిలింది. ఆరోపణలు తీవ్రమైనవి కావడంతో ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు జైపూర్ పోక్సో కోర్టు నిరాకరించింది. క్రికెట్ కెరీర్ చూపిస్తానని నమ్మించి రెండేళ్లుగా యశ్ తనపై అత్యాచారానికి పాల్పడ్డాడని కొన్ని నెలల క్రితం రాజస్థాన్కు చెందిన ఓ అమ్మాయి సంచలన ఆరోపణలు చేసింది. జైపూర్‌లో ఐపీఎల్ మ్యాచ్ సందర్భంగా తొలిసారి యశ దయాళ్‌ను కలిసినట్లు బాధితు రాలు ఫిర్యాదులో పేర్కొంది. క్రికెట్ కెరీర్లో సలహాలు ఇస్తానంటూ ఓ హోటల్‌కు పిలిచి.. లైంగిక దాడికి పాల్పడినట్లు ఆరోపించింది. లైంగిక వేధింపులు మొదలైనప్పుడు ఆ అమ్మాయి వయసు 17 ఏళ్లు కావడంతో పోక్సో చట్టం కింద యశ్ దయాళ్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో నేరం రుజువైతే కనీసం 10 ఏళ్లు లేకపోతే జీవిత ఖైదు పడే అవకాశం ఉంది. గతంలో ఉత్తరప్రదేశ్‌లోని గాజియాబాద్‌కు చెందిన ఓ యువతి కూడా యశ్ దయాళ్‌పై లైంగిక వేధింపుల ఆరోపణలు చేసింది. ఈ వ్యవహారంలోనూ అతడిపై కేసు నమోదైంది. అనంతరం దీనిపై అలహాబాద్ హైకోర్టును ఆశ్రయించగా.. అరెస్టుపై అతనికి స్టే లభించింది. ఐపీఎల్ 2022లో గుజరాత్ టైటాన్స్ తరపున ఎంట్రీ ఇచ్చిన దయా ళ్.. 2025లో ఆర్సీబీ జట్టులోకి వచ్చి కీలక బౌలర్ మారాడు. మొత్తం 13 వికెట్లు తీసి ఆర్సీబీ కప్పు గెలవడంలో కీలక పాత్ర పోషించాడు.



# సునాయసంగా సెంచరీలు బాదిన రో-కో






రో–కో.. ఇప్పటికే టెస్టు, టీ20 ఫార్మాట్లకు వీడ్కోలు పలికిన వీరిద్దరూ కేవలం వన్డేల్లోనే కొనసాగుతున్నారు. వీరిద్దరూ ఆడితే చూడాలని అభిమానులు తపిస్తున్న నేపథ్యంలో వచ్చింది.. విజయ్ హజారే ట్రోఫీ. సఫారీలతో రెండు సెంచరీలతో అదరగొట్టిన విరాట్ కోహ్లీ ఢిల్లీ తరపున ప్రాతినిధ్యం వహిస్తుండగా.. హిట్‌మ్యాన్ రోహిత్ శర్మ ముంబై తరపున ఆడుతున్నారు. ఈ టోర్నీలోనూ రో–కో సూపర్ నాక్ ఆడుతున్నారు.

**ముంబై కా చా రాజా...**

జైపూర్ వేదికగా సిక్కింతో జరిగిన మ్యాచులో ముంబై దూకుడు ప్రదర్శించింది. తొలుత బ్యాటింగ్ చేసిన సిక్కిం నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్లు నష్టపోయి 237 పరుగులు చేసింది. అనంతరం లక్ష్య ఛేదనకు దిగిన ముంబై 30.3 ఓవర్లకు రెండు వికెట్లు కోల్పోయి 237 పరుగులు చేసి ఆటను ముగించింది. హిట్‌మ్యాన్ రోహిత్ శర్మ 94 బంతులు ఎదుర్కొని 18 ఫోర్లు, 9 సిక్సులతో 155 పరుగులు చేశాడు. దీంతో రోహిత్ ఫ్యాన్స్ అంతా ముంబై ఛా రాజా అంటూ నినాదాలు చేస్తున్నారు. కాగా హిట్‌మ్యాన్ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచాడు.

**కింగ్ ఆన్ ఫైర్..**

ఆంధ్రతో జరుగతున్న మ్యాచులోనూ ఢిల్లీ సూపర్ నాక్ ఆడుతోంది. వన్ డౌన్‌లో బరిలోకి దిగిన స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లీ 85 బంతులు ఎదుర్కొని 11 ఫోర్లు, 3 సిక్సులతో 107 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. తొలుత బ్యాటింగ్‌కి ఆంధ్ర జట్టు 8 వికెట్ల నష్టానికి 298 పరుగులు చేసింది. ఢిల్లీ కడపటి వార్తలందేసరికి 27.4 ఓవర్లకు 2 వికెట్లకు 220 పరుగులు చేసింది.

## కప్పు గెలవాలంటే.. ఫీల్డింగ్‌లో మెరుగుపడాల్సిందే!

వన్డే ప్రపంచ కప్ నుంచి తాజాగా శ్రీలంకతో జరుగుతున్న టీ20 సిరీస్ వరకు భారత మహిళల జట్టు అద్భుత ప్రదర్శనలు చేస్తూ వరుసగా విజయాలు సాధిస్తుంది. అయినప్పటికీ ఒకటే వెలితి.. అదే ఫీల్డింగ్ లోపాలు. శ్రీలంకతో జరుగుతున్న స్వదేశీ టీ20 సిరీస్‌లో తొలి రెండు మ్యాచ్‌లే దీనికి నిదర్శనం. తొలి మ్యాచ్‌లో నాలుగు క్యాచ్‌లు జారిపోగా, రెండో మ్యాచ్‌లో మరో రెండు అవకాశాలు చేజారాయి. జూన్‌లో జరిగే టీ20 ప్రపంచకప్‌ను లక్ష్యంగా పెట్టుకున్న భారత్‌కు ఇది హెచ్చరికగానే మారింది. ఫీల్డింగ్‌లో మెరుగు పడితే ప్రపంచ కప్ కల నిజమయ్యే అవకాశాలు మెండుగా ఉంటాయి.



# భారత్‌తో వన్డేలు, టీ20లకు న్యూజిలాండ్ జట్ల ప్రకటన

వచ్చే ఏడాది జనవరిలో భారత్‌తో న్యూజిలాండ్ పరిమిత ఓవర్ల సిరీస్‌లు ఆడనుంది. ఈ క్రమంలో కివీస్ తమ జట్లను ప్రకటించింది. అయితే గాయాల కారణంగా కొందరు స్టార్ ప్లేయర్లు ఈ సిరీసులకు దూరంగా కాగా.. మరి కొందరు గాయాల నుంచి కోలుకుని పునరాగమనం చేయనున్నారు. రెగ్యులర్ కెప్టెన్ మిచెల్ సాంట్నర్ భారత పర్యటనలో భాగంగా పునరాగమనం చేయనున్నాడు. టీ20 సిరీస్‌కు సాంటర్న్‌ను ఎంపిక చేశారు. అయితే, ఫిట్‌నెస్ దృష్ట్యా వన్డే సిరీస్‌కు సెలక్టర్లు అతడికి విశ్రాంతినిచ్చారు. వన్డే సిరీస్‌కు, టీ20 సిరీస్‌కు ఇద్దరు కెప్టెన్లను న్యూజిలాండ్ ప్రకటించింది. టీ20 సిరీస్ సాంట్నర్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. వన్డేల్లో సాంట్నర్‌కు బదులు మైకేల్ బ్రేస్‌వెల్ సారథ్యం వహించనున్నాడు. మరోవైపు.. పేసర్ కైలీ జెమీషన్ గాయం నుంచి పూర్తిగా కోలుకుని భారత్‌తో పరిమిత ఓవర్ల సిరీస్‌లలో భాగం కానున్నాడు. ఇక ముందుగా ఊహించినట్లుగానే మాజీ కెప్టెన్ కేన్ విలియమ్సన్.. దక్షిణాఫ్రికా టీ20లో భాగమైన నేపథ్యంలో.. భారత్ వన్డే సిరీస్‌కు దూరంగా ఉండనున్నాడు. మిగిలిన వారిలో నాథన్ స్మిత్, బ్లెయిర్ టిక్నర్, మార్క్ చాప్‌మన్, మ్యాట్ హెన్రీ గాయాల వల్ల ఆటకు దూరమయ్యారు. ఇదిలా ఉంటే.. టామ్ లాథమ్ తన మొదటి సంతానానికి ఆహ్వానం పలికే క్రమంలో ఈ పర్యటనకు మిస్సయ్యాడు. జేకబ్ డఫీ, రచిన్ రవీంద్రలకు కూడా వన్డేల నుంచి విశ్రాంతినిచ్చారు. మరో వైపు.. లెఫ్టార్మ్ స్పిన్నర్ జేడెన్ లెనాక్స్‌ను తొలిసారి నేషనల్ జట్టుకు ఎంపికయ్యాడు. క్రిటిసాన్ క్లార్క్, ఆది అశోక్, జోష్ క్లార్క్‌సన్, నిక్ కెల్లీ, మేకేల్ రేలకు కూడా మేనేజ్‌మెంట్ ఈ జట్లలో చోటు కల్పించింది.




**భారత్, న్యూజిలాండ్ వన్డే, టీ20ల షెడ్యూల్**

మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా జనవరి 11న వడోదర, జనవరి14న రాజ్‌కోట్, జనవరి 18న ఇండోర్‌లలో మ్యాచ్‌లు జరుగుతాయి. ఐదు టీ20 మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా జనవరి 21న నాగ్‌పూర్, జనవరి 23న రాయ్‌పూర్, జనవరి 25న గువహటి, జనవరి 28న విశాఖపట్నం, జనవరి 31న తిరువనంతపురం లలో మ్యాచ్‌లు జరుగుతాయి.

**వన్డేలకు న్యూజిలాండ్ జట్టు**

మైకేల్ బ్రేస్‌వెల్ (కెప్టెన్), ఆది అశోక్, క్రిస్టియన్ క్లార్క్, జోష్ క్లార్క్‌సన్, డెవాన్ కాన్వే, జాక్ ఫౌల్క్స్, మిచ్ హే, కైలీ జెమీషన్, నిక్ కెల్లీ, జేడెన్ లెనాక్స్, డారిల్ మిచెల్, హెన్రీ నికోల్స్, గ్లెన్ ఫిలిప్స్, మైకేల్ రే, విల్ యంగ్.

**టీ20లకు న్యూజిలాండ్ జట్టు**

మిచెల్ సాంట్నర్ (కెప్టెన్), మైకేల్ బ్రేస్‌వెల్, మార్క్ చాప్‌మన్, డెవాన్ కాన్వే, జేకబ్ డఫీ, జాక్ ఫౌల్క్స్, మాట్ హెన్రీ, కైలీ జెమీషన్, బెవాన్ జాకబ్స్, డారిల్ మిచెల్, జేమ్స్ నీషమ్, గ్లెన్ ఫిలిప్స్, రచిన్ రవీంద్ర, టిమ్ రాబిన్సన్, ఇష్ సోధీ.

# కొత్త గెటప్‌లో రాధిక



తెలుగు, తమిళ చిత్రాల్లో కథానాయికగా, క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా ఎన్నో వైవిధ్యమైన పాత్రల్లో నటించి మెప్పించారు రాధికా శరత్‌కుమార్. ఆమె కీలక పాత్రలో శివకుమార్ మురుగేశన్ దర్శకత్వంలో నటిస్తున్న తాజా చిత్రం 'థాయ్ కిజావి'. సింగమ్ పులి, అరుళ్ దాస్, బాల శరవణన్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.

ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న మూవీ ఫిబ్రవరి 20న ప్రేక్షకుల ముందుకు రానుంది.
ఈ సందర్భంగా చిత్ర బృందం టీజర్‌ను విడుదల చేసింది. ఇందులో రాధిక వృద్ధురాలి పాత్రలో కనిపించారు. ఇప్పటివరకూ ఆమె ఇలాంటి పాత్ర పోషించలేదు. మరి ఈ చిత్రాన్ని తెలుగులో విడుదల చేస్తారా? లేదా? అన్నది ఆసక్తికరం.

# ఆడియో లాంచ్‌కు పోలీస్ ఆంక్షలు



తమిళ కథానాయకుడు విజయ్ నటించిన చిత్రం 'జన నాయగన్' ఆడియో లాంచ్‌ను మలేసియాలోని కౌలాలంపూర్‌లో నిర్వహిస్తున్నారు. డిసెంబర్ 27న జరగనున్న ఈ ఈవెంట్‌పై అక్కడి పోలీసులు పలు ఆంక్షలు విధించారు. ఆడియో లాంచ్‌లో రాజకీయ కార్యకలాపాలకు పాల్పడవద్దని ముందస్తుగా హెచ్చరించారు.

కౌలాలంపూర్‌లోని బుకిట్ జలీల్ స్టేడియంలో ఆడియో విడుదల వేడుకను నిర్వహించేందుకు చిత్ర బృందం ఏర్పాట్లు చేస్తోంది. ఇందుకోసం 90వేలమంది విజయ్ అభిమానులు హాజరు కానున్నట్టు అంచనా. ఇప్పటికే రాజకీయాల్లో క్రియాశీలకంగా ఉన్న విజయ్.. అభిమానులను ఉద్దేశించి ఏమైనా వ్యాఖ్యలు చేయొచ్చనే వార్తలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో అప్రమత్తమైన రాయల్ మలేసియా పోలీసులు రాజకీయ ప్రసంగాలు, నినాదాలు చేయడం, బ్యానర్ల వినియోగంపై నిషేధం విధించినట్టు స్థానిక మీడియా పేర్కొంది.

విజయ్ రాజకీయాల్లోకి అడుగు పెట్టిన నేపథ్యంలో ఆయన నటిస్తున్న చివరి సినిమా ఇదేనట. హెచ్ వినోద్ తెరకెక్కిస్తున్న ఈ మూవీని కేవీఎన్ ప్రొడక్షన్స్ సంస్థ నిర్మిస్తోంది. పూజాహెగ్డే కథానాయిక. మమిత బైజు, ప్రియమణి, బాబీ దేవోల్, ప్రకాశ్రాజ్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. సంక్రాంతి కానుకగా జనవరి 9న చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇది తెలుగులో బాలకృష్ణ నటించిన 'భగవంత్ కేసరి'కి రీమేక్‌గా రూపొందుతున్నట్టు కోలీవుడ్ టాక్. విజయ్ అభిమానులను అలరించేలా కథలో మార్పులు చేసినట్టు సమాచారం. అయితే, దీనిపై ఎలాంటి అధికారిక ప్రకటనా వెలువడలేదు.

# రోషన్.. ఛాంపియనే..!

టాలీవుడ్‌లో తెరకెక్కిన లేటెస్ట్ చిత్రం 'ఛాంపియన్' అందరి దృష్టినీ ఆకర్షిస్తోంది. యంగ్ హీరో రోషన్ మేకా లీడ్‌రోల్‌లో నటిస్తున్న సినిమాను ప్రదీప్ అద్వైతం తెరకెక్కించారు. పీరియాడిక్ నేపథ్యంలో సాగే చిత్రాన్ని భారీస్థాయిలో విడుదల చేస్తున్నారు. ఈ చిత్రాన్ని పలువురు టాలీవుడ్‌కు స్టార్స్ ప్రమోట్ చేస్తుండటంతో.. మూవీపై మంచి బజ్ క్రియేటైంది. ప్రభాస్‌లాంటి స్టార్ హీరో సైతం సినిమాను సపోర్ట్ చేస్తున్నారు. తాజాగా మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ సైతం సినిమాకు తన సపోర్ట్ అందించారు. తాజాగా చిత్ర రిలీజ్ ట్రైలర్‌ను విడుదల చేశారు. 'స్టూడెంట్ నెంబర్ 1' నుంచి 'ఛాంపియన్' వరకు నిర్మాతలు స్వప్న, ప్రియాంక దత్.. స్వప్న సినిమా బ్యానర్‌పై కొత్త వారికి తమ సత్తా చాటేందుకు అవకాశం ఇచ్చారని.. వారు చేసే ప్రతి చిత్రం తెలుగు సినిమాపట్ల వారి ప్రేమను, ఏదైనా కొత్తది ప్రయత్నించాలని తపనను చూపిస్తు వస్తున్నాయని.. తన పక్కన అన్ని వేళలా స్వప్న ఏవిధంగా అయితే నిలబడిందో, తాను కూడా ఆమె కోసం ఎప్పటికీ నిలబడతానని ఎన్టీఆర్ ఈ సందర్భంగా తెలిపారు. ఛాంపియన్ చిత్రంతో రోషన్, అనస్వర రాజన్‌లు టాలీవుడ్‌లో తమ ముద్ర వేయాలని ఆకాంక్షించారు. ఇక ఈ సినిమాను తెరకెక్కించిన ప్రదీప్ అద్వైతం ఈ మూవీతో భారీ సక్సెస్ అందుకోవాలని కోరారు. ఛాంపియన్ రిలీజ్ టీజర్ చాలా ఫన్‌గా కట్ చేయడంతో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి.



# యానిమల్.. ఛలో జపాన్

దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా, బాలీవుడ్ హీరో రణ్‌బీర్‌కపూర్ కాంబోలో వచ్చిన 'యానిమల్' బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి సెన్సేషన్ క్రియేట్ చేసిందో తెలిసిందే. సినిమాలోని కంటెంట్ ప్రేక్షకులను మెప్పించడంలో సక్సెస్ కావడంతో ఏకంగా రూ.900 కోట్లకుపైగా వసూళ్లు సాధించి రికార్డు క్రియేట్ చేసింది. ఈ సినిమాను పాన్ ఇండియా భాషల్లో రిలీజ్ చేయగా అన్ని భాషల్లో మూవీకి సాలిడ్ రెస్పాన్స్ దక్కింది. ఇక ఈ సినిమా రిలీజైన రెండేళ్ల తర్వాత.. ఇప్పుడు జపాన్‌లో రిలీజ్‌కు రెడీ అవుతోంది. యానిమల్ చిత్రాన్ని జపాన్ దేశంలో ఫిబ్రవరి 13, 2026న రిలీజ్ చేస్తున్నట్టు మేకర్స్ తాజాగా వెల్లడించారు. దీంతో యానిమల్ జపాన్‌లోనూ విధ్వంసం సృష్టించడం ఖాయమని అభిమానులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇక ఈ సినిమాలో నేషనల్ క్రష్ రష్మిక మందన్న, త్రిప్తి డిమ్రీ, బాబీ డియోల్, అనిల్ కపూర్ తదితరులు ఇతర ముఖ్య పాత్రల్లో నటించారు.





# భయపెడుతున్న రష్మిక

'ది గర్ల్ ఫ్రెండ్'తో అమాయక యువతిగా అలరించిన నేషనల్ క్రష్ రష్మిక మందన్న, ఇప్పుడు తన తరువాతి చిత్రం 'మైసా' కోసం ఊహించని అవతారంలో కనిపించింది. నూతన దర్శకుడు రవీంద్ర పుల్లె తెరకెక్కిస్తున్న మైసా చిత్ర యాక్షన్ గ్లింప్స్ తాజాగా రిలీజైంది. రష్మిక కెరీర్‌లోనే మునుపెన్నడూ చూడని అత్యంత పవర్‌ఫుల్ మరియు ఇంటెన్సిటీ ఉన్న పాత్రలో ఆమె కనిపిస్తుండటంతో, గ్లింప్స్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. వీడియోలో రష్మిక లుక్ ప్రేక్షకులను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఒళ్లంతా రక్తం, తెగిపోయిన చేతి బేడీలు, చేతిలో గన్ పట్టుకుని ఒక గిరిజన యువతిగా ఆమె కనిపిస్తున్న తీరు తిరుగుబాటుకు నిదర్శనంగా ఉంది. గ్లింప్స్‌లో వినిపించే వాయిస్ ఓవర్ పాత్రలోని గాంభీర్యాన్ని పెంచగా, జేక్స్ బిజోయ్ అందించిన నేపథ్య సంగీతం యాక్షన్ సీక్వెన్స్‌లకు ప్రాణం పోసింది. ఈ గ్లింప్స్ చూస్తుంటే రష్మిక ఒక సరికొత్త యాక్షన్ ప్యాక్డ్ రోల్‌తో బాక్సాఫీస్ వద్ద విధ్వంసం సృష్టించబోతున్నట్టు అర్థమవుతోంది. అన్ ఫార్ములా ఫిల్మ్స్ పతాకంపై అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న చిత్రంలో తారక్ పొన్నప్ప కీలక పాత్రలో కనిపించనున్నారు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న సినిమాను పాన్ ఇండియా స్థాయిలో పలు భాషల్లో విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. మరి రెబల్ అవతారంలో రష్మిక బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి విధ్వంసం చేస్తుందో చూడాలి.

# ఏడ్చినవాళ్లంతా మాట్లాడరేం?

ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చి సూపర్ హిట్‌ను సొంతం చేసుకుంది –ధురంధర్. ఎంతోమంది ప్రశంసలు అందుకుంటోన్న సినిమాపై మొదటివారంలో కొందరు విమర్శలు చేశారు. తాజాగా దర్శకుడు ఆదిత్యధర్ వాటిపై స్పందించారు. ఈ సినిమాకు వస్తున్నవన్నీ కార్పొరేట్ బుకింగ్స్ మాత్రమేనంటూ కొందరు పెట్టిన పోస్టుపై ఆదిత్య తన ఇన్‌స్టా వేదికగా ఇప్పుడు సమాధానమిచ్చారు. విడుదలైన మొదటి రోజునుంచే భారీ కలెక్షన్లను సొంతం చేసుకున్న 'దురంధర్ ఇప్పటికీ ఆ జోరు కొనసాగుతోంది. బాలీవుడ్‌లో ఈ ఏడాది అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రాల జాబితాలో ముందు వరుసలో నిలిచింది. దీనికి సంబంధించిన పోస్టును షేర్ చేసిన దర్శకుడు విమర్శకులకు కౌంటర్ ఇచ్చారు. "ధురంధర్ సాధించిన అత్యుత్తమ విజయం ఏంటంటే.. ఈ సినిమాకు వచ్చిన ప్రతి టికెట్ ఆర్గానిక్ కొన్నదే. విడుదలైన సమయంలో కార్పొరేట్ బుకింగ్స్ (బాక్సాఫీసు నంబర్ల కోసం ఉద్దేశపూర్వకంగా పెద్ద ఎత్తున టికెట్ల బుకింగ్స్ చేయడం) అని ఏడ్చిన వారంతా ఇప్పుడు అకస్మాత్తుగా మౌనం వహిస్తున్నారు. భారతీయ సినీరంగంలో ఈ సినిమా చిరస్థాయిగా నిలిచిపోతుంది. దేశంపై ఉన్న ప్రేమకు "ధురంధర్' నిదర్శనం" అని పేర్కొన్నారు.

మరోవైపు 'ధురంధర్ 2' కోసం ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. వచ్చే ఏడాది మార్చి 19న సీక్వెల్ ప్రేక్షకుల ముందుకు రానుంది. అంతేకాదు, హిందీతోపాటు, దక్షిణాది భాషల్లోనూ సినిమాను విడుదల చేస్తున్నారు. సినీ విశ్లేషకుడు తరుణ్ ఆదర్శ్ ఈమేరకు ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. ప్రస్తుతం పార్ట్2 పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో ఉందని తెలిపారు. రణ్వీర్‌సింగ్, మాధవన్, సంజయ్ దత్, అక్షయ్ ఖన్నా ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా మూడోవారం కూడా హౌస్‌ఫుల్ కలెక్షన్లు సొంతం చేసుకుంటోంది. ఇప్పటి వరకూ ప్రపంచవ్యాప్తంగా రూ.900 కోట్లకు (గ్రాస్)పైగా వసూళ్లు చేసినట్టు సినీవర్గాల సమాచారం. ఈ వారంలోనే రూ.1000కోట్ల క్లబ్‌లో చేరడం ఖాయమని అభిమానులు భావిస్తున్నారు.

